20-6Pg1exHMNWJQE.qxdo/p:20-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

20-6-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 140 పేజీలు: 16 వెల: 6.50

అమెరికా, ఇరాన్ చర్చలకు బ్రేక్

చీలిక దిశగా శరద్‌పవార్ ఎన్సీపి

5లో

డిజిటల్ ఆర్థిక నేరాల కట్టడికి చర్యలు

శుక్రవారం రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో బ్యాంకర్లు, అధికారులు

ప్రత్యేక ఎస్వోపీ రూపొందించాలని బ్యాంకులను కోరిన సిఎం చంద్రబాబు

రుణాల మంజూరులో ఎంఎస్ఎంఇ రంగానికి ప్రాధాన్యత

విద్యారుణాలకు అదనంగా 4% రాయితీ

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సిఎం

2026-27 వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన సిఎం

విజయవాడ,జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరా లకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్వోపీని రూపొందించాలని సూచించారు. సచివాలయంలో 235 రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లను ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణప్రణాళికలో పేర్కొన్నాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70వేలకోట్లు, గృహ నిర్మాణానికి రూ.11,500కోట్లు, విద్యారుణాలకు రూ.2,500కోట్లు కేటాయిస్తున్నట్టు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం అధిక

>>2

రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్

విజయవాడ, జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాల యాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో

>>2

నీట్ రీ ఎగ్జామ్‌కు 'సుప్రీం' పచ్చజెండా

- పరీక్ష నిలిపివేయాలని దాఖలైన పిటిషన్లు కొట్టివేత
- ఎన్‌టిఎ అధికారిక వాట్సప్ ఏర్పాటు
- టెలిగ్రాం పిటిషన్‌కు తిరస్కృతి

హైదరాబాద్, ప్రభాతవార్త, జూన్ 19: వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. నీట్ రీ ఎగ్జామ్‌ను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ నెల 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నీట్ రీ ఎగ్జామ్ నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవ సరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తెల్చిప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది. విద్యార్థులు, నీట్ యుజి అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి,

>>2

సిఐ నాగరాజుపై హత్యకేసు నమోదు

సాయికృష్ణ మిస్సింగ్ కేసు

విజయవాడ క్రైం,జూన్ 19,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ మిస్సింగ్‌కేసులో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నాగరాజుపై హత్య కేసు నమోదు చేశారు. వాటితో పాటు అక్రమ నిర్బంధం,నిర్బంధించిన వ్యక్తి ఆచూకీని కుటుంబ సభ్యులకు తెలియకుండా దాచిపెట్టడం తదితర సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. కేసు విచారణాధికారిగా నియమితులైన దిశ పోలీస్‌స్టేషన్ ఎసిపి దైవప్రసాద్ నేతృత్వంలో దర్యాప్తు బృందం శుక్రవారం సాయికృష్ణ నివాసానికి చేరుకొని విజయలక్ష్మి తదితరుల వాంగ్మూలాలను నమోదు చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సిఐలు,ఇద్దరు ఎస్ఐలు కూడ సాయికృష్ణ బంధువుల విచారణలో పాల్గొన్నారు. విజయలక్ష్మి నుండి సాయికృష్ణఅదృశ్యమైన పరిస్థితులు,చివరిసారిగా ఎప్పుడు కనిపించాడు, గతంలో జరిగిన పరిణామాల

>>2

కోల్‌కతాలో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్

3'ఎస్'ల మంత్రంతో రాష్ట్రం ముందుకు

సంస్కరణల అమలులో దేశంలోనే ముందంజ

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పెట్టుబడిదారులకు మంత్రి లోకేష్ ఆహ్వానం

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి: బలమైన రాష్ట్రాలే శక్తివంతమై దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి

>>2

భూమి పూజ చేస్తున్న డి.సిఎం పవన్

విజయవాడ, జూన్ 19, ప్రభాత వార ప్రతినిధి: మానవ, వన్యప్రాణి సంఘర్షణ నియంత్రణ దిశలో ఏపీ

>>2

అరణ్యారామం ఆరంభం

20-6pg2exHMNWJQE.qxd:20-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:03 AM Page 1

డిజిటల్ ఆర్థిక నేరాల కట్టడికి చర్యలు

>> ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రంగానికి బ్యాం కులు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రోత్స హించాలన్నారు. కేంద్రం కూడా ఆటోపైలట్ మోడ్‌లో రుణాలు ఇవ్వాలని చెబుతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లు, ఆవిష్కరణలు వస్తున్నాయి. అర్హులైన వారికి రుణాలు ఇవ్వటంలో బ్యాంకులు ముందుకు రావాలి. దేశానికి ప్రత్యేక యూనికార్న్ సంస్థలు అవసరం అవుతాయి. వయబిలిటీ సస్టెయినబిలిటీ అనేది వ్యాపార సంస్థలకు అత్యంత కీలకం. బ్యాంకులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణ వితరణ, ఎన్పీఏలపై బ్యాం కర్లు అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున వ్యాపార వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్వా రంగానికి కూడా బ్యాంకులు ప్రోత్సాహకం ఇవ్వాలి. వీటి ద్వారా సంపద సృష్టించేందుకు ఆస్కారం ఉంటుంది. సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు సంబంధించి కూడా బ్యాంకులకు ప్రతిపాదనలు ఇచ్చాం. డిజిటల్ ఆర్థిక నేరాల్లో బాధితులు సొమ్ము కోల్పోకుండా బ్యాంకులు తక్షణం స్పందించాలి. నేరస్తులను పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. బ్యాంకులు సెంట్రల్ ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌ను నియంత్రించాలి. డిజిటల్ అరెస్టు పేరిట చదువుకున్నవారు కూడా పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారు. ఏపీలో గడచిన మూడు నెలల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఈ డిజిటల్ ఫ్రాడ్ లో నగదు కోల్పోయారు. ఈ నేరాలను విశ్లేషించి తగిన ఎస్వోపీని చేపట్టాలి. ఈ నేరాలపై ప్రజలను చైతన్య పరిచేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలి. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

విద్యా రుణాల వడ్డీపై 4 శాతం అదనంగా రాయితీ..

విద్య రుణాలపై వడ్డీలో 4 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పీఎం విద్యానిధి స్కీమ్ కు అనుబంధంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా ఈ నిర్ణయం తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధనానికి కూడా రుణ మంజూరీ బాగా పెంచాల్సిన అవసరం ఉంది. పీఎం సూర్యఘర్ కింద 10 లక్షల కుటుంబాలకు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎం విశ్వకర్మ లాంటి కేంద్ర పథకాలకు బ్యాంకులు పూర్తిగా సహకారాన్ని అందించాలి. బ్యాంకర్లు ప్రభుత్వ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. ప్రైవేటు బ్యాంకులు కూడా స్టాండప్ ఇండియా లాంటి పథకాలను అమలు చేసేలా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకులు సామాజిక బాధ్యతగా లబ్దిదారులను ఆదుకోవాల్సిందే. డైరీ, ఆక్వా కల్చర్, కోల్డ్ చైన్ లాంటి వివిధ రంగాలు వృద్ధి చెందేలా రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధనలో బ్యాంకర్ల సహకారం అందించాలి. జిల్లా కలెక్టర్లు కూడా స్థానిక అవకాశాలను లబ్దిదారులు అందిపుచ్చుకునేలా బ్యాంకర్లతో మాట్లాడాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ లాంటి వెనుకబడిన వర్గాల లబ్దిదారులకు పూర్తి ఆర్థిక చేయూత ఇవ్వాలి. బ్యాంకులకు లాభాపేక్ష మాత్రమే కాదు సామాజిక బాధ్యత, సమాజం పట్ల కమిట్‌మెంట్ ఉండాలి. హౌసింగ్ లబ్దిదారులకు కూడా రుణాలు మంజూరులో జాప్యం చేయవద్దు." అని సీఎం స్పష్టం చేశారు.

బ్యాంక్ స్ట్రీట్ లో ఐకానిక్ బ్యాంకు భవనాలు..

అమరావతి రాజధానిలో భూములు తీసుకున్న బ్యాంకులు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఉన్న బ్యాంక్స్ స్ట్రీట్ లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రతీ బ్యాంకూ తమకు ఓ ఐకానిక్ భవనం ఉండేలా చూసుకోవాలి. రిజర్వు బ్యాంక్ కూడా ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలి. ఎంఎస్ఎంఈలకు రుణ సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు బాగా పెరుగుతాయి. మహిళలు, యువతకు డైరీ, అక్వా రంగాల్లో సంపదకు ఆస్కారం ఉంటుంది. ఈ ఏడాది 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి అనుగుణంగా ఆయా రంగాలకు బ్యాంకులు ఆర్థిక ఊతం ఇవ్వాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు సీఎండీ, సీఈఓ ఆశీష్ పాండేతో కలిసి 202627 ఆర్థిక సంవత్సరానికి ఏపీ వార్షిక రుణ ప్రణాళికలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమావేశానికి సీఎస్‌సాయి ప్రసాద్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏఒ బషీర్, నాబార్డు జీఎం కేవీఎస్‌ప్రసాద్, నేషనల్ ఎస్టీ కమిషన్ సునీల్ కుమార్ బాబు తో పాటు వివిధశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

శుక్రవారం సిఎం చంద్రబాబునాయుడుని కలిసి గాదె విజయలక్ష్మి, ఇతర కుటుంబసభ్యులు

నిష్పక్షపాతంగా దర్యాప్తు: సిఎం చంద్రబాబు

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి: సాయికృష్ణ అదృశ్యం ఘటనలో దోషులెవ్వరైనా విడిచిపెట్టమని, అతని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇప్పటికే సాయికృష్ణను తీసుకుని వెళ్ళిన పోలీసులపై క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నామని స్పష్టం చేసారు. విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడి అదృశ్యం ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు ధైర్యం చెప్పారు. ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. విజయలక్ష్మితో మాట్లాడి మొత్తం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. తన కుటుంబానికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత తమకు న్యాయంజరుగుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గాదె విజయలక్ష్మి తెలిపారు.

పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

విజయవాడ,జూన్ 19, ప్రభాతవార్తప్రతినిధి: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను విడుదల చేశారు. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో 82.39శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో 78,261 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మే 25 నుంచి జూన్ 4 మధ్య జరిగిన ఈ పరీక్షలకు దాదాపు 90వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను వాట్సప్ నెంబర్ 955230009 ద్వారా తెలుసుకోవచ్చు. విజయానికి కారణమైన తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

భారత్ రోజ్‌గార్ యోజన నిధులు విడుదల

విజయవాడ,జూన్ 10,ప్రభాతవార్తప్రతినిధి: పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద కేంద్రం నిధులు విడుదల చేసింది. ప్రధాని మోదీ లబ్ధిదారులకు రూ.2,400 కోట్ల ఇన్సెంటివ్‌లను డీబీటీ ద్వారా పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా 15 లక్షలమందికి పైగా లబ్ధిదారుల ఉపాధికి మద్దతు కల్పిస్తూ, తొలిసారి ఉద్యోగాల్లో చేరేవారికి గరిష్ఠంగా రూ.15 వేల వరకు ప్రోత్సాహకం అందించారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చేవారికి ఉద్యోగిపై నెలకు రూ.3 వేల చొప్పున మద్దతు అందించారు. ఉపాధిరంగంలో విప్లవాత్మక మార్పులకు రూ.99,446 కోట్ల బడ్జెట్ కేటాయించారు. రెండేళ్లలో దేశంలో 3.5 కోట్లకు పైగా కొత్త ఉద్యోగాలు తేవాలనేది లక్ష్యమని, కొత్తగా ఉద్యోగాల్లోకి వచ్చే 1.92 కోట్ల మంది యువతకు నేరుగా లబ్ధి పొందుతారని కేంద్రం పేర్కొంది. ఆగస్టు 2025 నుంచి జులై 2027 మధ్య సృష్టించే కొత్త ఉద్యోగాలకు పథకం వర్తిస్తుంది. తయారీరంగంలో ఉద్యోగాలు కల్పించే యజమానులకు 4 ఏళ్ల పాటు, ఇతర రంగాల్లో ఉద్యోగాలు కల్పించే వారికి రెండేళ్లపాటు ఇన్సెంటివ్ ఇవ్వనున్నారు. దేశవ్యా ప్తంగా 200 ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రాంతీయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భూసమీకరణ రైతులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి: భూసమీకరణ రైతులకు సీఆర్‌డీఏ ప్రత్యేక క్యూఆర్ కోడ్ విడుదల చేసింది. దీని ద్వారా రైతులు సులభంగా వివరాలు తెలుసుకునే అవకాశం కల్పించింది. క్యూఆర్ కోడ్‌ను ఫోన్ ద్వారా స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇంటి నుంచే సమాచారం తెలుసుకునే సదుపాయం కల్పించారు. రైతుల కౌలు చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని సీఆర్‌డీఏ తెలిపింది.

రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్

>> కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్ తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవ స్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు. రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్ద ఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యుడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంలస్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నీట్ రీ ఎగ్జామ్‌కు 'సుప్రీం' పచ్చజెండా

>> తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 21న నీట్ రీ ఎగ్జామ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షకు హాజరయ్యే విద్యా ర్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో నీట్ పరీక్షను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రత్యేకంగా వాట్సాప్ సేవలను ప్రారంభించింది. అధికారిక వాట్సాప్ సేవలను ప్రారంభించిన ఎన్‌టిఏ తప్పుడు ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్స్‌ను నమ్మొద్దని స్పష్టం చేసింది. 7827980287 నంబరుతో ఎన్‌టిఏ అధికారి వాట్సాప్‌ను ప్రారంభించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేరుతో ఉండే ఈ ఖాతాకు బ్లూ టిక్ ఉంటుందని, అభ్యర్థుల పరీక్షా కేంద్రాలకు సంబంధించిన వివరాలతోపాటు పరీక్షకు సంబంధించిన అన్ని అప్‌డేట్స్ ఈ నంబర్ నుంచే వస్తాయని ఎన్‌టిఏ స్పష్టం చేసింది. బ్లూటిక్ లేకుండా ఇదే పేరుతో వచ్చే సమాచారాన్ని నమ్మవద్దని అభ్యర్థులకు ఎన్‌టిఏ సూచించింది. వాట్సాప్ నోటిఫికేషన్లతో పాటు అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని రిమైండర్ ఎస్ఎంఎస్, ఈ-మెయిల్‌లను కూడా పంపుతున్నట్టు తెలిపింది. అధికారిక ఎస్ఎంఎస్‌లు ఎన్ఐసిపిఇపిఅనే సెండర్ ఐడీ నుంచి, ఈ మెయిల్‌లు నోరిప్లయ్.నీట్.ఎన్‌టిఏ-ఎన్ఐసి.ఇన్ నుంచి మాత్రమే వస్తాయని తెలిపింది.

డ్రెస్ కోడ్ నిబంధనలు.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నీట్ విద్యార్థులకు పలు సూచనలు చేసింది. డ్రెస్‌కోడ్‌లో భాగంగా .. అభ్యర్థులు సాధారణ, లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాల్సి ఉంటుందని ఎన్‌టిఏ తెలిపింది. పెద్ద పెద్ద బటన్లు, ఎంబ్రాయిడరీ, పాకెట్స్ ఎక్కువగా ఉన్న దుస్తులకు అనుమతి లేదు. ఫుల్ హ్యాండ్స్ చొక్కాలు కాకుండా హాఫ్ స్లీవ్స్ దుస్తులు మాత్రమేధరించాల్సి ఉంటుంది. పరీక్షా కేంద్రానికి షూస్ వేసుకుని రాకూ డదు. కేవలం తక్కువ హీల్స్ ఉన్న శాండల్స్, స్లిప్పర్స్ మాత్రమే అనుమతిస్తారు. పరీక్షా హాలులోకి అడ్మిట్ కార్డ్, ప్రభుత్వం ఇష్యూ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్‌లతో పాటు ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిళ్లను మాత్రమే లోపలికి అనుమతిస్తారు. ఇక ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ డివైజ్‌లు, స్మార్ట్ వాచీలు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, బెల్టులు, ఎలాంటి బంగారు, వెండి ఆభరణాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించరు. మే 3న నిర్వహించిన నీట్ పరీక్ష అడ్మిట్ కార్డులు కాకుండా, రీఎగ్జామ్ కోసం విడుదల చేసిన కొత్త హాల్‌టికెట్లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎన్‌టిఏ ప్రకటించింది.

టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై కేంద్రం ఆంక్షలు విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్రం ఆంక్షలను సవాలు చేస్తూ టెలిగ్రామ్ వేసిన పిటిషన్‌ను విచారణకు తిరస్కరించింది. నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని ఢిల్లీ న్యాయస్థానం సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ యాప్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తేజస్ కారియా ఈ మేరకు తీర్పు వెలువరించారు. నిషేధం విధించటం తీవ్రమైన చర్యేమీ కాదని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అసమానతలు కన్పించలేదని, కేంద్రం తీసుకున్న చర్య చాలా చిన్నదన్నారు. టెలిగ్రామ్ సేవలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించే అధికారం కేంద్రానికి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారం ఇవ్వాలి: ప్రధానికి కాక్రోచ్ పార్టీ అధ్యక్షుడి లేఖ

నీట్ పరీక్షల్లో గందరగోళం కారణంగా విద్యార్థుల బలవన్మరణంపై కాక్రోచ్ జనతా పార్టీ(సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయిన ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు.

3'ఎస్'ల మంత్రంతో రాష్ట్రం మున్ముందుకు

>> నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు ఎస్‌లే (ఎస్ఎస్ఎస్) కారణమని వివరించారు. మొదటిది స్పీడ్ (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు. రెండోది స్టెబిలిటీ (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది సర్వీస్ (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. "కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు" అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ట్రాక్ రికార్డు, ఆయన దార్శనికతతో ఇది సాధ్యమవుతుందన్నారు. మనమంతా కలిసి పనిచేసి, బలమైన రాష్ట్రాల ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటుచేయండి..

.విక్రమ్ సోలార్ సిఈఓ అరుణ్ మిట్టల్, ఎండి జ్ఞానేష్ చౌదరిని కోరిన మంత్రి లోకేష్.

కోల్ కత్తా: విక్రమ్ సోలార్ చైర్మన్ ఎండి జ్ఞానేష్ చౌదరి, సిఇఒ అరుణ్ మిట్టల్ తో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించాం. రాబోయే ఐదేళ్లలో పునరుత్పాదక ఇంధన (రెన్యువబుల్ ఎనర్జీ) రంగంలో దాదాపు 78.5 గిగావాట్ల భారీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రణాళికలు రూపొందించాం. పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ ధ్యేయమని చెప్పారు. రిలయన్స్ ఏర్పాటుచేయబోయే 5వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్, శీతినిలి యొక్క 600 మెగావాట్ల ప్లాంట్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో సౌర విద్యుత్ సామర్థ్యానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని విక్రమ్ సోలార్ లిమిటెడ్ పవర్‌హైవ్ స్టోరేజ్ విస్తరణతో పాటుగా ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



శుక్రవారం చెక్కులను విడుదల చేస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తదితరులు

'సూపర్ సిక్స్' అమలుతో ప్రజల్లో పెరిగిన నమ్మకం

శ్రీకాకుళంలో ఘనంగా 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' జిల్లా స్థాయి సభలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామని, మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లాకు మణికిరీటమైన మూలపేట అంతర్జాతీయ పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పలాస ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రగతి నివేదికను సమర్పిస్తూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అధికారిక గణాంకాలను వివరించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వంశధార ప్రాజెక్టును త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జాతికి అంకితం చేయనున్నట్లు ప్రకటించారు.

ప్రభు త్వ విప్ బెందాళం అశోక్, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు, నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూటమి ప్రభుత్వ విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్య నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు పీసిని చంద్రమోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలువురు లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

శుక్రవారం కోల్‌కతాలో కాళీమాతకు నమస్కరిస్తున్న మంత్రి లోకేశ్

కాళీమాతను దర్శించిన మంత్రి లోకేష్

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలోని కాళీమాత ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లోకేష్‌కు స్వాగతం పలికారు. కాళీమాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. శక్తి స్వరూపిణి కోల్‌కతా కాళీ మాతను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందమయ జీవితం ప్రసాదించాలని కాళీమాతను వేడుకున్నానన్నారు.

కోల్‌కతాలో పెట్టుబడుల వేట: ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) ప్లీనరీ సెషన్ లో పాల్గొ నేందుకు మంత్రి లోకేష్ శుక్రవారం కోల్ కతా వెళ్లారు. ఆ కార్యక్రమంలో తమ ప్రసంగం పూర్తయిన వెంటనే పెట్టుబడుల వేట ప్రారంభించారు. 17 మంది పారిశ్రామికవేత్తలను కలిసి తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకా శాలు, అనుకూలతలను గురించి చెబుతూ లోకేష్ చేస్తున్న అభ్యర్థన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.

జ్ఞానేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన సూర్యనారాయణ రాజు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్19,ప్రభాతవార్త: కాకినాడ జిల్లా తుని మండలం సిహెచ్ అగ్రహారం గ్రామంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కుటుంబాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి

సిఐ నాగరాజుపై హత్యకేసు నమోదు

>> గురించి ఆమె నుండి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు సమాచారం.దర్యాప్తు అధికారులు సాయికృష్ణ కుటుంబ సభ్యుల వాంగ్మూలాలతో పాటు పోలీస్ రికార్డులు,సిసి టివి ఫుటేజిలు, కాల్‌డేటా,సంబంధిత అధికారుల వాంగ్మూలాలు, ఇతర సాంకేతిక అధికారాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే సిఐ నాగరాజును ప్రభుత్వం సస్పెండ్ చేయడంతోపాటు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే.

అరణ్యారామం ఆరంభం

>> ప్రభుత్వం కీలక సంస్కరణలను తీసుకుని వస్తుందని అటవీశాఖను నియంత్రిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం అటవీ శాఖ ప్రాంతంలో "అరణ్యరామం" అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వీటితో పాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నారు.భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు,వాటిని పెంచడం కీలకమన్నారు.

వారం - వర్జ్యం

20-06-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
షష్ఠి మ.3.53
మఖ ఉ.9.29
వర్జ్యం : సా.5.30-రా.7.07
దు.తె.5.33-ఉ.7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం: కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. వస్త్రలాభం.

వృషభం: ఆర్థిక విషయంలో ఒడిదుడుకులు తొలగుతాయి. ఋణాలు తీరి మనసుకు ప్రశాంతత ఏర్పడుతుంది.

మిథునం: సంతాన విద్యావిషయంలో బాధ్యతాయుతంగా మసలుతారు. ఊహించని పరిణామాలు కలతలు సృష్టిస్తాయి.

కర్కాటకం: ఉద్యోగంలో మార్పులు వెనువెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా భవిష్యత్తులో కలిసి వస్తుంది.

సింహం: మీ పని మీరే చేసుకోండి. కారణం లేని చికాకులు ఉంటాయి. అయినా చెప్పుకోదగిన ఇబ్బందులు పడరు.

కన్య : ఒకరికి అప్పు ఇవ్వడం, మీరు మరొకరి వద్ద అప్పు చేయడం రెండూ వద్దు. వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

తుల : వస్తుభద్రత పట్ల విశేషమైన జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగినది. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.బంధువుల కలయిక.

వృశ్చికం: నాణ్యత లేని వస్తువులు మీకు అంటగట్టే ప్రయత్నాలు జరుగుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.కొత్త పరిచయాలు.

ధనుస్సు: ఒకరికి మీరు సహాయం చేయడమే తప్ప మీకు ఇతరులు సహకరించకపోవడం కొంత ఇబ్బంది కలిగిస్తుంది.

మకరం : ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

కుంభం: ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి. సంగీతరంగాల వారికి విదేశీయానం.

మీనం: భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు

• వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి • స్వచ్ఛాంధ్ర పనుల్లో జాప్యం వద్దు

• స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి



విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: కాలుష్యం తగ్గించడం, స్వచ్ఛతను పెంచడం, వ్యర్థాలను సద్వినియోగం చేసుకుని సర్కులర్ ఎకానమీ దిశగా అడుగులు వేయడం అనే అంశాలు నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలు, పనులపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలుష్యాన్ని తగ్గించేందుకు.. స్వచ్ఛత పాటించేందుకు పెద్ద పీట వేసిందన్నారు. ప్రతీ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారుప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచుతున్నామన్నారు. నెట్ జీరో, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై దృష్టి సారించామని, దీంట్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లు, స్కూళ్లు, అంగన్ వాడీ వంటి కేంద్రాల్లో ఈ అంశాలకు పెద్ద పీట వేస్తున్నామని సీఎం చెప్పారు. కాలుష్యం తగ్గించడంతోపాటు ఖర్చులను కూడా తగ్గించుకునేలా అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్ లు ఇస్తున్నామని... ఇప్పటికే మొదటి దశలో పట్టణ ప్రాంతాల్లో 11,400 ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశామని సీఎం చెప్పారు.ఈ నెలాఖరులోగా మిగిలిన 44,346 అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్స్ వల్ల నెలకు రూ. 247 మేర ఆదా అవుతోందని సీఎం చెప్పారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణం విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న విశాఖ, గుంటూరు ప్లాంట్ల పనితీరుపై సీఎం ఆరా తీశారు. కడప, కర్నూలు జిల్లాల్లో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు శనివారం శంకుస్థాపనకు ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు, కాకినాడ విజయవాడలలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్రారంభ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఈఆటోలు, కాంపాక్టర్స్, స్వీపింగ్ మిషన్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. వచ్చే నెలాఖరులోగా ఇఆటోలను, అక్టోబర్ నెలాఖరులోగా కాంపాక్టర్లను, స్వీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మిద్దె తోటల విధానాన్ని ప్రోత్సహించాలని సీఎం అధికారులకు సూచించారు. గోబర్ధన్ ప్లాంట్లు.. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల వంటి వాటి నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టాలని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ తొలగింపులో లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే 33 సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని.. మరో 148 ఎస్టీపీల పనులు ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు, అక్టోబరు మాసాల్లో ఎస్టీపీ ప్లాంట్లను అందుబాటులోకి తేవాలని సీఎం నిర్దేశించారు. మేజిక్ డ్రెయిన్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం, కాకినాడ, విజయనగరం, అనంతపురం, పిడుగురాళ్ల, వినుకొండ, మచిలీపట్నంలలో పనులు ముమ్మరంగా జరిగాయని అధికారులు సీఎంకు తెలియచేశారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. పురపాలక శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

రైతులకు శుభవార్త

నేడు ఖాతాల్లోకి అన్నదాత, సుఖీభవ నిధులు

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద 2026-27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. వీరిలో 46,69,817 మంది భూ యజమాని రైతులు కాగా 1,16,021 మంది టవీ మక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న రోఎఫ్ఆర్ రైతు కుటుంబాలు ఉన్నాయి రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2,342.92 కోట్లు కాగా కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6560.18 కోట్లు కాగా , కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు ,పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమ చేయనున్నాయి.

నేడు పల్నాడుకు సీఎం: అన్నదాత సుఖీభ పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. రేపు ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలు పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

ఏసిబికి పట్టుబడ్డ జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్

విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త: మృతి చెందిన వ్యక్తి లీగల్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పశ్చిమ జోన్ కార్యాలయంలో ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను అనే ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఫిర్యాదుదారుడి అత్తకు సంబంధించిన లీగల్ సర్టిఫికెట్లతో పాటు పెన్షన్ ఇతర బిల్లుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి రూ.30 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, పెందుర్తి మండలం శారదానగర్‌కు చెందిన కారకాన ప్రసన్న కుమార్ తన అత్త వెన్ను చిన్నతల్లి పెన్షన్, ఇతర ప్రయోజనాల బిల్లుల మంజూరు కోసం జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయాన్ని సంప్రదించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.30 వేల ఇవ్వాలని ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను డిమాండ్ చేసాడు. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్‌గా మురుగుటు శ్రీనును పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన నగదును స్వాధీనం చేసుకున్నారు. మురుగుటు శ్రీను 2006లో కారుణ్య నియామకంతో పీహెచ్ వర్కర్‌గా ఉద్యోగంలో చేరి, అనంతరం పదోన్నతి పొంది 2024 ఫిబ్రవరి 1న ట్యాక్స్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం 2026 జనవరి నుంచి జీవీఎంసీ పశ్చిమ జోన్‌లో ట్యాక్స్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అవినీతి సొమ్ముతో దొరికిన నిందితుడిని అరెస్టు చేసి విశాఖ ప్రత్యేక ఎస్పీఈ అండ్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

రెండేళ్ల కూటమి పాలనలో 'రెవెన్యూ'లో విప్లవాత్మక సంస్కరణలు

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్

సచివాలయం, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమగ్ర వివరాలు వెల్లడించారు. ప్రజలకు భూ హక్కుల భరోసా కల్పించడం, రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, సాంకేతికతను వినియోగించి సేవలను సులభతరం చేయడం వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. భూమి అనేది ప్రతి కుటుంబానికి అత్యంత విలువైన ఆస్తి అని, అందుకే రెవెన్యూ శాఖను అత్యంత ప్రాధాన్యత ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి చెప్పారు. ప్రతి నెల 9వ తేదిన గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహిస్తూ శాఖ పనితీరును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోనికి వచ్చిన వెంటనే రద్దు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రజల భూ హక్కులకు ముప్పు కలిగించే అవకాశాలు ఉన్నందున ఆ చట్టాన్ని తొలగించామని చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో రీ-సర్వే ప్రక్రియలో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు రీ-సర్వే 2.0కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 4,331గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను తిరిగి నిర్వహించామని, భూ యజమానుల నుంచి కేవైసీ తీసుకొని వారి అంగీకారంతోనే కొత్త పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు 28లక్షల కొత్త పాస్‌బుక్స్ పంపిణీ చేశామని చెప్పారు. కొత్తపాస్‌బుక్స్‌లో ఫోటో, ఖాతానంబర్ క్యూఆర్ కోడ్ సహా 12 భద్రతా లక్షణాలు పొందుపరిచామని వివరించారు. గ్రామ సేవక భూముల సమస్యను పరిష్కరిస్తూ 1.33లక్షల ఎకరాలను విడుదల చేశామని, 33వేల శరతుగల పట్టాల సమస్యను కూడా పరిష్కరించామని తెలిపారు. మరో 1.90లక్షల ఎకరాల చుక్కల భూముల విడుదల ప్రక్రియ తుది దశకు చేరుకుందని చెప్పారు.

పర్యాటక రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.100కోట్లతో పనులు చేపడుతున్నామని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధి కోసం 476ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి కోసం 12,042 ఎకరాల భూమిన అందుబాటులోనికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక పరిపాలన, సాంకేతిక ఆధారిత సేవలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన వంటి అంశాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ళలో గణనీయమైన ఫలితాలు సాధించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని ఆయన స్పష్టంచేశారు.

రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

• రెండు రోజుల్లో సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ • జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని విషయాల్లో రైతులకు అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరులో శుక్రవారం జరిగిన 'రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం అనంతరం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో పంపిణీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి వాటిని అధిగమించేలా పని చేస్తోందన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు రైతు సంక్షేమానికి అనునిత్యం ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో జిల్లాలో వేరుసెనగ విత్తనాల పంపిణీ అంశంను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని వారికి అవసరమైన వేరుసెనగ విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుసెగన పంట సాగు చేసే రైతులందరికి ప్రణాళికాబద్దంగా విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుని విత్తనాల సరఫరా ప్రక్రియను జిల్లాలో వేగవతం చేయడానికి చర్యలు తీసుకుంటారన్నారు.

మలేసియాలో మంత్రి నారాయణ పర్యటన

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: మలేషియాలో మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను మంత్రి నారాయణ సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి అధ్యయనం చేశారు. భూమి, నీరు కలుషితం కాకుండా వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో మంత్రికి అధికారులు వివరించారు.

ఐపిఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ పొడిగింపు

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఐపిఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ సెప్టెంబర్ 4 వరకు పొడిగించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఓ కేసులో విశాల్ గున్నిపై ఆరోపణలున్నాయి. అభియోగాలు ఎదుర్కొంటూ సస్పెండైన సంగతి తెలిసిందే. ఈకేసులో 2024 సెప్టెంబర్ నుంచి విశాల్ గున్ని సస్పెన్షన్‌లో ఉన్నారు.

రాష్ట్రంలో తొలి క్వాంటం ఇంక్యుబేటర్ ఏర్పాటు

గన్నవరం(కృష్ణా), జూన్ 19 ప్రభాతవార్త: స్టార్టప్‌సంస్థలు అంతర్జాతీయస్థాయి పరిశోధనలకు వీలుకల్పించే క్వాంటం ఇంక్యుబేటర్‌ను మన రాష్ట్రంలో తొలిసారి గన్నవరం మేధా టవర్స్‌లో ఏర్పాటు చేసారు. చండీఘడ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన క్వాంటం ఇంక్యుబేటర్‌ను ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈసందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ అమరావతిని క్వాంటం వ్యాలీగా హబ్‌గా అభివృద్ది చేస్తున్నామని ఇందులో భాగంగా క్వాంటం ఇంక్యుబేటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాల మేరకు క్వాంటం వ్యాలీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఇంక్యుబేటర్ ద్వారా డీప్క్ స్టార్టప్‌లకు సహకారం అందుతుందన్నారు. క్వాంటం టెక్నాలజీ, కృత్రిమమేధ, అడ్వాన్స్‌డ్ సెమికండక్టర్‌లు, రోబోటిక్స్, స్పేస్‌టెక్నాలజీ, వంటి కీలకమైన సాంకేతికతలపై పనిచేసే స్టార్టప్‌లకు ఈఇంక్యుబేటర్ ఉపయోగపడుతుందన్నారు. డీపెక్ స్టార్టప్‌లకు అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు, ఆవిష్కరణలకు వీలుగా ఏకోసిస్టమ్ పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సివి. శ్రీధర్, ఆర్టీఐహెచ్ సీఈఓ ధాత్రిరెడ్డి, చండీఘడ్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఈఓ విస్తృత తనిఖీలు

ఇంద్రకీలాద్రి, జూన్ 19 ప్రభాతవార్త: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆలయ ఈఓ వికె సీనా నాయక్ శుక్రవారం ఇంజనీరింగ్, అడ్మినిస్ట్రేటివ్, భద్రతా సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, శానిటేషన్, భద్రతా ప్రమాణాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. దుర్గా ఘాట్ నుండి తనిఖీలు ప్రారంభించిన ఈఓ, అక్కడ భక్తుల కోసం పరిశుభ్రత (శానిటేషన్)కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

మహిళలకు బట్టలు మార్చుకునే గదులు: భక్తుల సౌకర్యార్థం ఘాట్ వద్ద తక్షణమే డ్రెస్ చేంజింగ్ రూములను (బట్టలు మార్చుకునే గదులు) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దుర్గా ఘాట్ వద్దే ఏర్పాటు చేసిన మన మిత్ర వాట్సాప్ టికెట్ బుకింగ్‌ను పరిశీలించారు. కేశఖండన శాలలో సిబ్బంది హాజరు పట్టికను, భక్తుల ఫిర్యాదుల రిజిస్టర్‌ను ఈఓ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బాత్‌రూమ్‌ల పరిశుభ్రతను కూడా పరిశీలించారు. ఈఓ భక్తులతో ముచ్చటించగా భక్తులు పూర్తి సంతృప్తిని తెలిపారు. కనకదుర్గ నగర్ ప్రాంతం, ప్రసాదం కౌంటర్లను ఇఓ తనిఖీ చేశారు. హాకర్ల (అమ్మకందారుల) రద్దీని, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల నడకకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. పాత మెట్ల మార్గం గుండా పైకి నడిచిన ఈఓ, అక్కడ భక్తులు మెట్లకు చేసే పూజా కార్యక్రమాలను, మెట్ల మార్గంలో ఉన్న ఏర్పాట్లను వీక్షించారు. ఘాట్ రోడ్డు మార్గంలో నడిచే భక్తులు విశ్రాంతి తీసుకోవడం కోసం కొత్తగా ఏర్పాటు చేసిన సుమారు 800 ఇనుప కుర్చీలను ఆయన తనిఖీ చేశారు. ప్రధాన ఆలయంలో క్యూ లైన్లలో భక్తులకు నిరంతరాయంగా అందుతున్న త్రాగునీటి సౌకర్యాన్ని స్వయంగా పర్యవేక్షించి, ఎక్కడా ఎండ దెబ్బకు భక్తులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో ఇఇ రమాదేవి, డీఈఈలు రవీంద్ర, అశోక్, ఏఈ మస్తాన్, ఏఈఓ తిరుమలేశ్వర రావు మరియు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

విస్తరణకు క్షేత్రస్థాయి పరిశీలన: దుర్గమ్మ ఆలయ విస్తరణకోసం నిర్ధేశించిన ప్రాంతాల్లో పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో పాటు ఇఓ, చైర్మన్‌లు పరిశీలించారు. చట్ట ప్రకారంగానే నిర్వాసితులకు తగిన నష్ట పరిహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు, రెవెన్యూ అదికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కల్యాణం: దుర్గమ్మవారి ఆలయంలో జ్యేష్ఠమాస శుద్ధ షష్ఠి సందర్భంగా శనివారం కళావేదిక నందు ఉదయం గం.9లకు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

అన్నదాన విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి గుంటూరు జిల్లా ఉప్పలపాడుకు చెందిన పరుచూరి సాయి, స్నేహ వారి కుటుంబీకులతో కలిసి రు.1,00,001విరాళాన్ని చైర్మన్ బొర్రా రాధాకృష్ణకి సమర్పించారు.



శ్రీకాకుళం జిల్లాలో విషాదం

• తల్లీ ఇద్దరు చిన్నారుల ఆత్మహత్య • పలాస రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన

పలాస, కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూన్ 19 ప్రభాతవార్త: ఇద్దరు చిన్నారులతో కలిసి ఓ తల్లి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడిన హృదయ విదారక ఘటన పలాస రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మృతులను శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామానికి చెందిన గేదెల పూజిత (35), ఆమె కుమారుడు కుశాంత్ (8), కుమార్తె దీక్షిత (6)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న కోటబొమ్మాళి ఎస్సై వంగపండు సత్యనారాయణ వారి నివాసానికి వెళ్లి ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గేదెల పాపమ్మ కుమారుడు వెంకటి, కోడలు పూజిత, వారి పిల్లలు కుశాంత్, దీక్షితతో కలిసి గత కొంతకాలంగా కుటుంబ పోషణ నిమిత్తం విజయవాడలో నివసిస్తున్నారు. ఇటీవల పిల్లలకు వేసవి సెలవులు రావడంతో స్వగ్రామమైన చలమయ్యపేటకు వచ్చారు. ఈ క్రమంలో వెంకటి తల్లి పాపమ్మ అనారోగ్యంతో మంచానికే పరిమితమై ఉండటంతో, తాను పనుల నిమిత్తం విజయవాడకు వెళ్లి వస్తానని, ఇంటి వద్ద ఉండి తన తల్లిని చూసుకోవాలని భార్య పూజితకు చెప్పాడు. అయితే తాను గ్రామంలో ఉండలేనని, విజయవాడకు వచ్చేస్తానని పూజిత భర్తకు ఫోన్‌లో తెలిపింది. ఈ విషయంలో దంపతుల మధ్య మాటామాట పెరిగింది. దీంతో పూజిత తన పుట్టింటి గ్రామమైన భావనపాడుకు వెళ్తానని చెప్పి గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు పిల్లలను వెంట తీసుకుని చలమయ్యపేట నుంచి బయలుదేరింది. ఈ విషయాన్ని వెంకటి తన అత్త అన్నపూర్ణకు తెలియజేయగా, తమ కుమార్తె, మనవళ్లు ఇంటికి రాలేదని ఆమె తెలిపింది. అనంతరం గురువారం సాయంత్రం అన్నపూర్ణ కుటుంబ సభ్యులతో కలిసి చలమయ్యపేటకు వచ్చి, పూజిత, పిల్లల ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. అయితే భావనపాడుకు వెళ్తానని చెప్పి బయలుదేరిన పూజిత, ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని పలాస రైల్వే స్టేషన్‌కు చేరుకున్నట్లు తెలుస్తోంది.

గురువారం రాత్రంతా పిల్లలతో అక్కడే గడిపిన ఆమె, శుక్రవారం ఉదయం ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడింది. ఇద్దరు పిల్లలతో కలిసి పూజిత మృతి చెందిన వార్త శుక్రవారం ఉదయం గ్రామంలో దావానంలా వ్యాపించింది. ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే ఆ తల్లి, పిల్లలు ఒక్కసారిగా మృతి చెందారన్న వార్తను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముద్దుముద్దుగా ఉండే చిన్నారులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తిరుపతిలో వైభవంగా మహాలక్ష్మీ దీప పూజ

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి శుక్రవారం సాయంత్రం గోవింద నామస్మరణతో మారుమోగింది. సకల సంపదలకు అధిష్ఠాన దేవత అయిన మహాలక్ష్మీ మ్మదేవిని ఆరాధించే పవిత్రమైన మహాలక్ష్మీ మ్మ దీప పూజ కార్యక్రమం శుక్రవారం తిరుపతిలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా టిటిడి జెఇఓ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవించాలని సంకల్పించి టిటిడి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఎస్వీబిసి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని చెప్పారు. ఇకపై ప్రతి నెల రెండో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దీపం వెలిగే చోట శుభం, ఐశ్వర్యం నెలకొంటాయని అన్నారు. భక్తుల భాగస్వామ్యంతో టిటిడి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విశేష ఆదరణ పొందుతోందన్నారు. బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీ మ్మ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ దీపం జ్ఞానానికి, శుభానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని చెప్పారు. మహాలక్ష్మీ మ్మ దీప పూజ ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీపలక్ష్మీ మ్మ ఆరాధన, అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, లక్ష్మీ మ్మ స్తోత్ర పారాయణాలు, వేలాది దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన భక్తి సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరగా నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించారు.

కాపుల సమస్యల పరిష్కారానికి కృషి: సుబ్బారాయుడు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో టీడీపీ సీనియర్ నాయకుడు, కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణను శుక్రవారం సుబ్బారాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాపు కార్పొరేషన్ ద్వారా కాపు, తెలగ, బలిజ వర్గాలకు అందాల్సిన రుణాలు, కాపు రిజర్వేషన్లు, రాష్ట్రవ్యాప్తంగా కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఎపి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 5/SE(R&B)/VSP/2026-27, తేది: 17.06.2026
విశాఖపట్నము జిల్లాలో ఆరిలోవ పోలీసు స్టేషను పరిధిలో NDPS శాశ్విత గోదాము భవనము నిర్మించుటకు గాను సుమారు రూ.41.00 లక్షల అంచనాతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరించుటకు ఆఖరు తేది: 26.06.2026, మ.3.00 గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, (ర.భ) శాఖ, విశాఖపట్నం
DIPR.No.20695/CL/Advt/1/1/2022-23, తేది: 19.06.2026

కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఉద్యోగ ప్రకటన
కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్, KRCLలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా నియామకానికి ప్రకటన ప్రచురించింది. వివరాలు ఈ క్రింది విధంగా:
ప్రకటన సం. CO/PR/11C/2026, తేది: 01.06.2026

క్ర. సం.	ఉద్యోగం యొక్క పేరు	UR	EWS	OBC	SC	ST	మొత్తం ఉద్యోగాల సంఖ్య	వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేది
1	ప్రాజెక్ట్ ఇంజనీర్/M&P	1	0	0	0	0	1	22/06/2026
2	ప్రాజెక్ట్ ఇంజనీర్/విద్యుత్ నిర్వహణ	1	0	0	0	0	1	
3	యార్డ్ ఆపరేషన్స్ సూపర్‌వైజర్	1	0	0	0	0	1	23/06/2026
4	టెక్నీషియన్/ మెకానికల్	4	0	1	0	0	5	24/06/2026
5	టెక్నీషియన్/ఎలక్ట్రికల్	8	1	4	2	1	16	26/06/2026
6	షంటింగ్ ఆపరేటర్	ఎంపిక రద్దు చేయబడింది						

గమనిక:- విశాఖపట్నం వద్ద ఖాళీల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ విశాఖపట్నం వద్ద స్థానిక ప్రాజెక్ట్ కొరకు మాత్రమే నిర్వహించబడును.
అభ్యర్థులు ప్రకటన యొక్క వివరాలు, అర్హతా ప్రమాణాల వగైరాలు 17.06.2026 తేదీ జారీ సవరణ KRCL యొక్క వెబ్‌సైట్ www.konkanrailway.com పై లింక్ వద్ద → రిక్రూట్‌మెంట్ → కరెంట్ నోటిఫికేషన్ వీక్షించి మరియు ఆ ప్రకారం దరఖాస్తు చేయవలెను.
చీఫ్ పర్సనల్ ఆఫీసర్

20-6Pg7exHMNWJQE.qxd:20-6Pg7exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1

అంతర్‌రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

● రూ.24 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

బంగారుపాళ్యం, జూన్ 19 ప్రభాతవార్త: బంగారుపాళ్యం పరిసర ప్రాంతాల్లో వరుస ఇంటి దొంగతనాలకు పాల్పడి భారీగా నగలుతో పాటు నగదును దోచుకున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను బంగారుపాళ్యం పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల బంగారుపాళ్యం, పలమనేరు పరిసరాల్లో పెద్దఎత్తున ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. ఈ మేరకు బంగారుపాళ్యం పోలీసుస్టేషన్‌లో ఇళ్ళ దొంగతనాలపై పలు కేసులు నమోదయ్యారు. ఈ మేరకు కేసులు నమోదు చేసిన బంగారుపాళ్యం పోలీసులు ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు దర్యాప్తు రంగంలోకి దిగారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోలీసులు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో బంగారుపాళ్యం పాలేరు వంతెన సమీపంలో ఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో కలసి శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా సంచరిస్తూ పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మేరకు ఈ విచారణలో పట్టుబడిన ముగ్గురు నిందితులు తమిళనాడు రాష్ట్రంకు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగలని, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో పగటిపూట తాళం వేసి వున్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని తాము వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడైన తమిళనాడు వానియంబాడికి చెందిన డ్రైవర్ ఆర్.గాడ్విన్‌మోసెస్(33), డ్రైవర్ ఎస్.మురుగన్(37), వి.విగ్నేష్(26)లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 24 లక్షల రూపాయల విలువైన 181.5 గ్రాముల బంగారు అభరణాలు, రూ.80 వేల విలువైన 307 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.2.5 లక్షల విలువైన ఒక కారు, రూ.50 వేల విలువైన ఒక స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు గాడ్విన్‌మోసెస్‌పై తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక దొంగతనాల కేసులు నమోదై పెండింగ్‌లో వున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు చేధించడంలో ప్రతిభ కనబరచిన బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.

సాయికృష్ణ మృతిపై ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో చోటుచేసుకున్న గడే సాయికృష్ణ అనుమానా స్పద మరణం, పి. క్రాంతికుమార్ ఆత్మహత్య ఘటనలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తక్షణం జోక్యం చేసుకుని స్వతంత్ర, నిష్పా క్షిక విచారణ చేపట్టాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, గుమ్మా తనూజా రాణిలు కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. సాయికృష్ణ మరణం కస్టడీ హింస అనుమానాలకు తావిస్తున్నదని, పోలీసు కస్టడీలో తమ బిడ్డ హింసకు గురయ్యాడని కుటుంబ సభ్యులు చెప్పడం చూస్తుంటే ఈ అంశం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన అరెస్ట్, నిర్బంధం, వైద్య పరీక్షలు, సీసీటీవీ దృశ్యాలు, పోస్టుమార్టం నివేదికలు తదితర అన్ని ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు. అలాగే విజయవాడకు చెందిన పి.క్రాంతి కుమార్ మరణానికి ముందు విడుదలైన వీడియోలో కృష్ణలంక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తనపై నిరంతరం వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన విషయాన్ని ఎంపీ ఎన్‌హెచ్‌ఆర్‌సీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వీడియోతో పాటు మొబైల్ ఫోన్, కాల్‌డేటా రికార్డులు, ఇతర డిజిటల్ ఆధారాలను భద్రపరిచి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఎన్‌హెచ్‌ఆర్‌సీని కోరారు.

సత్ఫలితాల దిశగా పోలీసుల చర్యలు

●మాదకద్రవ్యాల వినియోగంపై టెస్ట్‌లల్లో నెగెటివ్ ఫలితాలు

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త: తిరుపతిజిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడంతో బాటు గంజాయి అనే పదం వినిపించకుండా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల వినియోగించారా అనే కోణంలో శుక్రవారం విద్యార్థులకు, యువతకు చేపట్టిన తనిఖీల్లో పూర్తిగా 300మందికి నెగెటివ్ ఫలితాలు రావడంతో విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు మంచిగా ఉన్నాయని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నెహ్రూ మునిసిపల్ హైస్కూల్‌లో మెగా గంజాయి నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి సబ్ డివిజన్ పరిధిలోని ఈస్ట్, వెస్ట్, అలిపిరి, ఎస్‌వీయూ పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో మొత్తం 300 మంది విద్యార్థులకు బయోచెక్ కిట్ల ద్వారా గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 84 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 93 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ఇద్దరు విద్యార్థులు పాజిటివ్‌గా గుర్తించబడ్డారు. వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 87 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి. ఎస్‌వీయూ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి.మత్తు పదార్థాల వినియోగానికి అలవాటు పడిన వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి ఈస్ట్ సబ్ డివిజన్ పోలీసులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ వారితో ప్రత్యేక ప్రమాణం చేయించారు. రెండోసారి మాదకద్రవ్యాల వినియోగం అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవుఅని హెచ్చరించారు.ప్రజల భాగస్వామ్యం, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు పోలీస్ శాఖ సమిష్టి కృషితోనే డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా లక్ష్యాన్ని సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐలు రామ్ కిషోర్ (అలిపిరి), రామకృష్ణ (వెస్ట్), శ్రీనివాసులు (ఈస్ట్), ఈగల్ సీఐ, ఎస్ఐలు, ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు దేశరాజకీయాల్లో విశిష్ట నాయకుడు

గన్నవరంలో రాందేవ్‌బాబాకు ఘనస్వాగతం

గన్నవరం, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడని, ఆయన నిజాయతీ, కృషి , దూరదృష్టి దేశానికి ఆదర్శమని ప్రముఖ యోగాగురువు రాందేవ్ బాబా కొనియాడారు. ఈనెల 21వతేదీ అమరావతిలో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాందేవ్ బాబా మీడియాతో మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో చంద్రబాబు హిమాలయ పర్వతం అంతటి గొప్ప నాయకుడని చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల తనకు ప్రత్యేకమైన అభిమానం, ప్రేమ ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రావటం ఆనందంగా ఉందని ఈరాష్ట్రం ప్రకృతి రిత్యా, సంస్కృతి పరంగానూ, ఎంతో ఆధ్యాత్మికత కలిగిన రాష్ట్రంగా అభివర్ణించారు. యోగా ద్వారా

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్న ఆయన కరో యోగా- రహో నిరోగ్ అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. యోగా ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన గుంటూరు తరలి వెళ్ళారు.

విమానాశ్రయంలో ఘనస్వాగతం: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అమరావతిలో జరుగనున్న యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న యోగా గురువు రాందేవ్ బాబాకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు అధికారులు ఘనస్వాగతం పలికారు.

శుక్రవారం సాయంత్రం ఆయన డెహ్రాడూన్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యన్నారాయణ రాజు, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ రోణంకి, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధరబాబు, కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం తదితరులు విమానాశ్రయంలో రాందేవ్ బాబాకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరి జీవితంలోనూ యోగా భాగం కావాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల థీమ్ యోగా జరిగింది. ఈకార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశా, ఏపిఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులతో కలిసి యోగసాధన చేసారు. 45 నిముషాల పాటు సరళ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగా ఆసనాలు వేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల జీవితాల్లోనూ యోగాను భాగం చేసేందుకు నిత్యయోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రతిగ్రామంలోనూ యోగా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులతో కలిసి యోగసాధన చేయటం ఆనందంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏపిఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ యోగా శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, వికాసానికి దోహదపడే సమగ్ర జీవన విధానంగా పేర్కొన్నారు. ఉద్యోగులు నిత్యం యోగసాధన చేయటం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. ఈనెల 21వతేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కోటిమందితో యోగా కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్‌జీఓ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ వేధింపులు ఎపిఎస్‌పి జవాన్ ఆత్మహత్య

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం రేపింది. గోదావరిపై రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి దూకుతున్నట్టు తెలిపిన కానిస్టేబుల్ చంద్రమళ్ళ వంశీ నిన్న అర్ధరాత్రి 1గంట కు తండ్రికి ఫోన్ చేశారు. ఆపై ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో వంశీ బంధువులు,పోలీసులు బ్రిడ్జిపై వెతికారు.కానిస్టేబుల్ బైక్, చెప్పులు గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కానిస్టేబుల్ మృతదేహం కోసం గోదావరిలో వెతుకుతున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీస్ బృందాలు బోట్లలో తిరుగుతూ ముమ్మరంగా గాలిస్తున్నారు. రాజానగరం మండలం శ్రీరాంపురానికి చెందిన కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. కానిస్టేబుల్ చంద్రమళ్ల వంశీ ప్రస్తుతం సెలవుల్లో ఉన్నారు. తన కుమారుణ్ని మహిళా కానిస్టేబుల్ వేధించి నట్లు అతడి తండ్రి చెబుతున్నారు. ఆ వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుమారుడు ఫోన్‌లో చెప్పినట్లు సమాచారం. అయితే తండ్రి చెప్పినట్లు వంశీ ఆత్మహత్య చేసుకున్నాడా లేక మరేదైనా జరిగిందా అన్నది తేలాల్సి వుంది.

కూతుర్లను చంపి తండ్రి ఆత్మహత్య

ప్రకాశం జిల్లా అగ్రహారంలో విషాదం

చీమకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త: ముగ్గురు కూతుర్ల పాలిట ఓ తండ్రి కాలయముదయ్యాడు. ముగ్గురు కూతుర్లను చంపి, తాను ఉరిపోసుకొని చనిపోయాడు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం కాండూరు వారి అగ్రహారంలో శుక్రవారం ఈ ఘోర విషాదం చోటుచేసుకుంది. మృతులు తండ్రి ఎకుల సుధాకర్ (35), కుమార్తెలు గోచిత (13), పూజిత (11), లోకిత శ్రీ(8)గా గుర్తించారు.

ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం ఏకుల సుధాకర్ తన కుమార్తెలు ముగ్గురిపై విష ప్రయోగం చేసి, మరణించారని నిర్ధారించుకున్న తర్వాత సమీప పొలంలోకి వెళ్లి ఒక చెట్టుకు ఉరిపోసుకొని మరణించాడని పోలీసులు చెబుతున్నారు.

చీమకుర్తిలోని ఓ గ్రానైట్ క్వారీలో డ్రైవర్గా పనిచేస్తున్న సుధాకర్ తన భార్యతో మూడేళ్లుగా విడిపోయి ఉంటున్నారు. వారి ఇరువురిమధ్య కోర్టులో కేసు కూడా నడుస్తున్నట్టు సమాచారం తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలు మనసులో పెట్టుకొని, తన కుమార్తెలు ముగ్గురిని చంపి తాను కూడా చనిపోయినట్లుగా స్థానికుల అభిప్రాయపడుతున్నారు.

ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఈ విషయమై మాట్లాడుతూ కేసు దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత అసలైన వాస్తవాలు వెలుగు చూస్తాయని అంటున్నారు. ఒంగోలు సీఐ దాసరి ప్రసాద్, తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్యలు సంఘటన స్థానిక వెళ్లి పరిస్థితిని అంచనా వేస్తున్నారు.

ఒకే కుటుంబంలో నలుగురు మరణించడంతో కాండూరి వారి అగ్రహారం శోకసంద్రమైంది. ఈ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది.

ఎపిఎల్‌లో భీమవరం బుల్స్ బుల్లెట్ విక్టరీ

● రేవంత్ రెడ్డి శతకంతో విజయవాడకు షాక్ ● విజయవాడ సన్ షైనర్స్ భారీ స్కోరు వృథా

● 126 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రేవంత్ రెడ్డి

కడప (స్పోర్ట్స్), జూన్ 19 ప్రభాతవార్త: ఏ వీ ఎల్ - 2026 సీజన్-5లో భాగంగా కడప వైఎస్సార్ రాజారెడ్డి స్టేడియం వేదికగా జరుగుతున్న టోర్నీలో మూడో రోజు తొలి మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భీమవరం బుల్స్, విజయవాడ సన్‌షైనర్స్ జట్ల మధ్య జరిగిన పోరులో భీమవరం బుల్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచిన భీమవరం బుల్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన విజయవాడ సన్‌షైనర్స్ జట్టు ఓపెనర్లు శుభారంభం అందించారు. 10 ఓవర్లకు ఒక వికెట్ నష్టంతో 124 పరుగులు చేసిన విజయవాడ జట్టు భారీ స్కోరు దిశగా సాగింది. ఓపెనర్ అశ్విన్ హెబ్బార్ 29 బంతుల్లో 73 పరుగులతో (11 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జహీర్ అబ్బాస్ 25 బంతుల్లో 48 పరుగులు, హర్షవర్ధన్ 23 బంతుల్లో 33 పరుగులతో రాణించారు. దీంతో విజయవాడ సన్‌షైనర్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ లక్ష్యాన్ని భీమవరం ముందు ఉంచింది. భీమవరం బౌలర్లలో పీవీఎస్ఎన్ రాజు 3 వికెట్లు పడగొట్టగా, సీహెచ్ రవితేజ, బి. యశ్వంత్ చెరో రెండు వికెట్లు సాధించారు.

212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భీమవరం బుల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ హేమంత్ రెడ్డి త్వరగా పెవిలియన్ చేరినా మరో ఓపెనర్ కే. రేవంత్ రెడ్డి బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. 61 బంతుల్లో 126 పరుగులతో అద్భుత శతకం నమోదు చేసి బౌండరీల వర్షం కురిపించాడు. మరోవైపు మిడిల్ ఆర్డర్ బ్యాటర్ రవికిరణ్ 24 బంతుల్లో 46 పరుగులు (3 ఫోర్లు, 4 సిక్సర్లు) చేసి జట్టుకు అండగా నిలిచాడు. వీరిద్దరి దూకుడుతో భీమవరం బుల్స్ 17.3 ఓవర్లలోనే 3 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసి ఘన

విజయం సాధించింది. విజయవాడ సన్‌షైనర్స్ భారీ స్కోరు సాధించినప్పటికీ భీమవరం బ్యాటర్ల దూకుడుకు నిలువలేకపోయింది. అద్భుత శతకంతో జట్టును గెలిపించిన కే. రేవంత్ రెడ్డికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మ్యాచ్ అమాంతం ప్రేక్షకులను శహరీ బ్యాండ్ అందరిని అలరించింది.

సమాచార శాఖ జెడిగా వెంకటేశ్వర ప్రసాద్



విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ కమిషనరేట్‌లో శుక్రవారం జాయింట్ డైరెక్టర్‌గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ అధికార బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్సార్సీపీ నేత గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. హోంమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై గుడివాడ అమర్‌నాథ్‌పై సుమోటోగా కేస నమోదయ్యింది. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. తమ ఎదుట హాజరై వివరణ ఇచ్చి, ఆధారాలు సమర్పించాలని, గడువులోగా స్పందించకుంటే వీడియోల ఆధారంగా చర్యలు ఉంటాయని కమిషన్ తెలిపింది. హోంమంత్రి అనితపై మాజీ మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఇప్పటికే పలు ప్రాంతాలనుంచి మహిళా కమీషన్‌కు ఫిర్యాదులు అందాయి. కమీషన్ చైర్మన్ సైతం అనితపై గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత విమర్శలను ఖండించారు.

రైతాంగ సమస్యలపై 30న చలో విజయవాడ

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథ్ రెడ్డి పిలుపు

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: రైతాంగ సమస్యలపై ఈ నెల 30 వ తేదీ రైతులు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి పార్టీ, ప్రజాసంఘాల నాయకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి. హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ తిరుపతి జిల్లా సమితి సమావేశం శుక్రవారం ఉదయం చిన్నం కాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మంత్రి అతిథిగా హాజరైన పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ .రామానాయుడు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడికి గిట్టుబాటు ధర లేక వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతు సంఘం ఉద్యమం అనంతరం ప్రభుత్వం దిగి వచ్చి టన్నుకు 4వేలు ఇస్తామని ప్రకటించడం ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇదివరకే మామిడి పంట దిగుబడిని తీసివేసిన రైతులను కూడా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం: జెఎసి

తిరుపతి (రవాణ), జూన్ 19 ప్రభాతవార్త: ఏపీఎస్ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు వై.శ్రీనివాసరావు, జి.వి.నరసయ్య హెచ్చరించారు.శుక్రవారం తిరుపతిలో నిర్వహించిన ఉద్యమ సన్నాహక సదస్సులో వారు మాట్లాడుతూ, విద్యుత్ బస్సులను ప్రభుత్వం సొంతంగా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని కోరారు. మూసివేసిన నెల్లూరు2, గుంటూరు2, విద్యాధరపురం డిపోలను తిరిగి ప్రారంభించాలని, మంగళం డిపోను ఖాళీ చేయించే నిర్ణయాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీలో 12 వేలకుపైగా ఖాళీలు ఉన్నాయని, వెంటనే 10 వేల మంది సిబ్బందిని నియమించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ, 11వ పీఆర్సీ బకాయిలను విడుదల చేసి, ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 23, 24 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లలో ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై గేట్ మీటింగులు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 28న విజయవాడలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి తీర్పు నిచ్చారు. 2019 కేసులో ఈ ముద్దాయి తిరుపతి రేంజ్ పరిధిలోని పెరుమాళ్లపల్లి బీటు, టీఎన్ పాళెం సెక్షన్ లో అరెస్టయ్యాడు. తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకా మాటకనూరు గ్రామానికి చెందిన రామన్ దొరైరాజ్. ఇతని పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

కూటమి విజయోత్సవ సభ సక్సెస్

• జెసి ప్రభాకర్ రెడ్డి హల్‌చల్ • సభ నిర్వహణలో అస్తవ్యస్తం

అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా అనంతపురంలో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభ సక్సెస్ అయింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు పోటీపడి టిడిపి కార్యకర్తలు అభిమానులు తరలించారు. తాడపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పెద్ద ఎత్తున వాహనాలతో టిడిపి కార్యకర్తలు అభిమానులను సభకు తీసుకు రావడమే కాకుండా ముందుగా వచ్చి తాడపత్రి ప్రాంత వాసులు కూర్చుండే విధంగాచేశారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ సభకు వచ్చినప్పటికీ వెనకవైపు కూర్చోవాల్సి వచ్చింది. సభా వేదిక చిన్నది కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు సభ వెలుపలే రోడ్ల పైన ఉండిపోవాల్సి వచ్చింది. సభాస్తలంలో కూర్చోనీకి స్థలం లేక రోడ్లలో నిలబడి అనేక అవస్థలకు గురయ్యారు. కనీసం సభలో తమ నేతల మాట్లాడిన ప్రసంగాలు వినేందుకు కూడా సరిగా అవకాశాలు లేక టిడిపి కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. పల్లెల నుంచి కష్టపడి ఇక్కడికి వస్తే ఏటికి వద్ద సరైన సౌకర్యాలు కల్పించలేదని పరుగులు టిడిపి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను కూడా సరిగా అనుమతించకుండా పోలీసులు కూడా కొన్నిచోట్ల ఇబ్బంది పెట్టినట్లు టిడిపి కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఎక్కడైనా విశాలమైన వేదికను ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని, సభ నిర్వహణ పక్క ప్రణాళిక ప్రకారం లేదని అభిప్రాయపడిన వారు ఉన్నారు. ఇదిలా ఉండగా అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యక్షతన కక్కనపల్లి రోడ్ లో రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన ఈ విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, తాడపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, బండారి శ్రావణి, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, బిజెపి నేత సంధిరెడ్డి శ్రీనివాసులు, తదితర టిడిపి, జనసేన, బిజెపి జిల్లా నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. సభ మొదట్లో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అదుర్స్ అనిపించాయి. విద్యార్థులు చేసిన వివిధ నృత్య రూపకాలు, యోగా కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. జనం మధ్యలో జేసీ ప్రభాకర్ రెడ్డి. స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన కూటమి ప్రభుత్వ

జనం మధ్యలో కూర్చున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి

విజయోత్సవ సభలో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. సభ ప్రారంభం కాకముందే తాడపత్రి ప్రాంతం నుంచి కార్యకర్తలు, అభిమానులతో పెద్ద ఎత్తున తరలివచ్చి సభలో జనం మధ్యలో కూర్చున్నారు. సభ ప్రారంభంలో వేదిక వేదిక పైన చిన్నారులు డాన్స్ చేస్తుంటే జేసీ ప్రభాకర్ ని కూడా జనం మధ్య కూర్చుని ఆహాభావాలు ప్రదర్శించారు. దీంతో కెమెరాలన్నీ అటువైపు తిరిగాయి. సభ లో కార్యకర్తలు అభిమానులు కేరింతలు కొట్టారు.. ఈ సమయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి చొరవ తీసుకొని జనం మధ్యలోకి వెళ్లి జేసీ ప్రభాకర్ రెడ్డికి నచ్చజెప్పి వేదిక ముందుకు తీసుకొచ్చారు. ముఖ్యులంతా వేదికపైకి వచ్చి సభ ప్రారంభమైనప్పటికీ మళ్లీ జెసి ప్రభాకర్ రెడ్డి వేదిక పైకి రాకుండా ఉండిపోవడంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ కిందికి వెళ్లి యూసీ ప్రభాకర్ రెడ్డిని వేదిక పైకి తీసుకొచ్చారు. ఆ తర్వాత సజావుగా సాగింది.. ఈనెల 24 నుంచి 40 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల కాలంలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజెప్పాలని సభలో నేతలు పిలుపునిచ్చారు.

20-6Pg5exW.qxd:20-6Pg5exW.qxd 1/1/02 6:05 AM Page 1

అమెరికా, ఇరాన్ చర్చలకు బ్రేక్

లెబనాన్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ పర్యటన రద్దు

తుది ఒప్పందం కోసం 60 రోజుల ప్రక్రియ ఆరంభం

చర్చల కొత్త తేదీ త్వరలో ప్రకటించే అవకాశం

వాషింగ్టన్/దుబాయ్/జూరిచ్, జూన్ 19: లెబనాన్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో, శుక్రవారం స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా- ఇరాన్ చర్చలు రద్దయ్యాయి. ఇదిలా ఉండగా, స్విస్ పర్వత ప్రాంతంలోని బ్యూర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ప్రారంభం కానున్న సాంకేతిక చర్చల సన్నాహాలు చాలా వరకు పూర్తయ్యాయని, అయితే తాను హాజరయ్యే ప్రణాళికలను విరమించుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఏర్పాట్లకు సంబంధించిన సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. శ్వేత సౌధం ప్రతినిధి మాట్లాడుతూ, 'ఉపాధ్యక్షుడు ఇప్పటికే చెప్పినట్లుగా సాంకేతిక చర్చల ప్రణాళికలు ఇంకా తుది రూపం దాల్చలేదు. అది పూర్తి కాగానే వెంటనే అమెరికా ప్రతినిధి బృందం బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. అయితే ఇలాంటి చర్చల ఏర్పాట్లు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయి. ప్రస్తుతం ఉపాధ్యక్షుడు ఈ రాత్రి స్విట్జర్లాండ్‌కు వెళ్లడం లేదు' అని తెలిపారు. అంతకు ముందు, టెహ్రాన్ ఆలోచనా విధానం తెలిసిన ఒక మూలం, ఇరాన్ ప్రధాన సంధానకర్త మొహమ్మద్ బాకర్ ఖాలిబాఫ్ హాజరయ్యే ప్రణాళికలో లేరని చెప్పింది. చర్చలు వాయిదా పడ్డాయని, చర్చలకు సహకరించేందుకు స్విట్జర్లాండ్ సిద్ధంగా ఉందని, సంబంధిత సన్నాహక పనులు కొనసాగుతున్నాయని స్విస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో, మధ్యంతర ఒప్పందాన్ని మరింత శాశ్వతమైన మధ్యప్రాచ్య శాంతి ఒప్పందంగా మార్చేందుకు జరగాల్సిన చర్చల సమయంపై కొత్త అనిశ్చితి నెలకొంది. స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన సమావేశం వాయిదా పడటంపై ఇరాన్ నాయకులు వెంటనే స్పందించలేదు. అయితే, సమగ్ర కాల్పుల విరమణ అమల్లోకి వస్తేనే తదుపరి చర్చలు సాధ్యమవుతాయని ఇరాన్ చెప్పినట్లు హిజ్బుల్లా శాసనసభ్యుడు హాసన్ ఫద్లల్లా పేర్కొన్నారు.

లెబనాన్‌లో వైమానిక దాడుల్లో 18 మంది, హిజ్బుల్లా మిలిటెంట్ల చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మరణించడంతో అక్కడ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఈ పరిణామం చర్చలపై తీవ్ర ప్రభావం చూపవచ్చు, ఎందుకంటే విస్తృతమైన అమెరికా-ఇరాన్ ఒప్పందానికి అక్కడ ఘర్షణలను ముగించడం ఒక షరతు. సమగ్ర కాల్పుల విరమణ లేకుండా అమెరికాతో చర్చలు కొనసాగలేవని, ఇజ్రాయెల్ తన దాడులను నిలిపివేసేలా చూడాల్సిన బాధ్యత వాషింగ్టన్‌దేనని ఇరాన్ తమ బృందానికి చెప్పిందని హిజ్బుల్లా సీనియర్ చట్టసభ్యుడు ఒకరు తెలిపారు.

అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందం (ఎంఓయు) అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయడమే లక్ష్యంగా శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీ వాలో ఈ చర్చలు జరగాల్సి ఉంది. అయితే ప్రయాణంపై వాన్స్ సందేహాలు వ్యక్తం చేయడంతో సమావేశం తేదీ ఇంకా ఖరారు కాలేదని ఇరాన్ ప్రతినిధులు తెలిపారు.

తుది ఒప్పందం కోసం నిర్దేశించిన 60రోజుల ప్రక్రియ ప్రారంభం: అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ గురువారం వైట్ హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని తొలిదశ అమలుకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. అవగాహన ఒప్పందంలో పేర్కొన్న 60రోజుల గడువు గురువారం నుంచే ప్రారంభమైందని చెప్పారు. ఈ కాలంలో ఇరుపక్షాలు అణుకార్యక్రమం, ఆంక్షల సడలింపు, భద్రతాఏర్పాట్లు తదితర అంశాలపై సాంకేతిక స్థాయిలో చర్చలు జరపనున్నట్లు తెలిపారు.

ట్రంప్ కీలక వ్యాఖ్యలు: ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి స్థాపనకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందని, జరుగుతున్న చర్చలు విజయవంతం కావాలంటే పశ్చిమాసియాలోని అన్ని పక్షాలు తమ నిబద్ధతను కొనసాగించాలని కోరారు. లెబనాన్, హిజ్బుల్లా, ఇజ్రాయెల్ సహా అన్ని రంగాల్లో సంపూర్ణ కాల్పుల విరమణ అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ట్రంప్, ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు.

ఉల్లంఘిస్తే తీవ్రంగా స్పందిస్తాం: ఇరాన్

ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక చేసింది. డీల్‌కు సంబంధించిన చర్చల నేపథ్యంలో అమెరికా దాని భాగస్వాములు దురుద్దేశంతో వ్యవహరించినా ఒప్పందాన్ని ఉల్లంఘించినా, మితిమీరిన డిమాండ్లు చేసినా తమ స్పందన తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. యుద్ధంలో ఇప్పటికే గట్టి దెబ్బ తిన్నారు. మళ్లీ అదే దారిలో నడిస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి: 18 మంది మృతి

అటు హిజ్బుల్లా చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు హతం

టెల్‌అవీవ్/టెహ్రాన్, జూన్ 19: ఇజ్రాయెల్ గురువారంరాత్రి దక్షిణ లెబనాన్‌పై జరిపిన వరుస వైమానిక దాడుల్లో 18 మంది మరణించారు. అదే సమయంలో హిజ్బుల్లా చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు కూడా మరణించారు. ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ సంస్థ హిజ్బుల్లాకు సంబంధించిన 80 లక్ష్యాలపై దాడి చేసి, దానిలోని "దజన్ల కొద్దీ" సభ్యులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) తెలిపాయి. మధ్యప్రాచ్యంలో సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో, లెబనాన్‌లో శాశ్వత శత్రుత్వ విరమణతో సహా, అమెరికా- ఇరాన్ ఒక ఒప్పందంపై సంతకం చేసిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఒప్పందం ప్రకటించినప్పటి నుండి ఇజ్రాయెల్, హిజ్బుల్లా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని నబాటియే జిల్లాలో గురువారం రాత్రి జరిగిన బాంబు దాడులు యుద్ధంలోనే అత్యంత తీవ్రమైనవని లెబనాన్ ప్రభుత్వ వార్తా సంస్థ అభివర్ణించింది. ఈ దాడుల్లో కనీసం 18 మంది మరణించగా, 33 మంది గాయపడ్డారు. అనేక భవనాలు దెబ్బతిన్నాయి. దక్షిణ లెబనాన్‌లో ఒక ఇజ్రా యెల్ బృందంపై తాము మెరుపుదాడి చేశామని, గైడెడ్ క్షి పణులతో మూడు ట్యాంకులను ధ్వంసం చేశామని, అలాగే సైనికులను రాకెట్, ఫిరంగి కాల్పులతో లక్ష్యంగా చేసుకున్నామని హిజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నలుగురు సైనికుల మృతికి సంతా పం తెలిపారు. "హిజ్బుల్లాపై పూర్తి శక్తితో దాడి చేయాలని" తాను ఇజ్రాయెల్ రక్షణ దళాలను ఆదేశించినట్లు శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడిం చారు. "నా ఆదేశం స్పష్టం: మా సైనికులపై గానీ, మా భూభాగంపై గానీ దాడులను ఇజ్రాయెల్ సహించదు. ఈ దాడులకు హిజ్బుల్లా నుండి చాలా భారీ మూల్యం వసూలు చేస్తుంది" అని ఆయన అన్నారు. "ఇజ్రాయెల్ దాడుల విస్త రణ ఒక ప్రమాదకరమైన, ఖండించదగిన ఉద్రిక్త తను పెంచడమే" అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్‌ఔన్ అన్నారు. "వీలైనంత త్వరగా సమగ్ర కాల్పుల విరమణను సాధించే ప్రయత్నాలను ఇది అడ్డుకోలేదు" అని పేర్కొన్నారు.

అర్ధరాత్రి చత్తీస్‌గఢ్ సిఎం అత్యవసర కేబినెట్ సమావేశం

కేబినెట్ శాఖల్లో మార్పులు,చేర్పుల కోసమేనన్న ప్రచారం

రాయ్‌పూర్,జూన్ 19: ముఖ్యమంత్రి ఆకస్మిక పిలుపుతో పలువురు మంత్రులు ఆయన అధికార నివాసానికి చేరుకున్నారు. అర్ధరాత్రి వరకు కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. దీంతో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నదా మంత్రుల శాఖలు మారబోతున్నాయా అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి, గురువారం సాయంత్రం ఆకస్మిక ఆదేశాలు జారీ చేశారు. మంత్రులందరిని తన అధికారిక నివాసానికి పిలిపించారు. దీంతో పలువురు మంత్రులు ముందుగా నిర్ణయించుకున్న తమ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. హుటాహుటిన రాయ్‌పూర్‌కు తిరిగి వచ్చారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో సీఎం విష్ణుదేవ్ సాయి అధికార నివాసంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. శుక్రవారం తెల్లవారు జామున 1:40 గంటల వరకు ఇది కొనసాగింది. ఈ అసాధారణ మంత్రివర్గ సమావేశంలో ఉప ముఖ్యమంత్రులు, సీనియర్ మంత్రులతో పాటు బీజేపీ సంస్థాగత అగ్ర నాయకులు కూడా హాజరయ్యారు. దీంతో రాజకీయ వదంతులు జోరందుకున్నాయి. బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నదా శాఖలు మారబోతున్నాయా పదవీకాలం మధ్యలోనే ప్రభుత్వ పనితీరుపై బీజేపీ నాయకత్వం అసంతృప్తిగా ఉన్నదా అన్న ఊహాగానాలు వెల్లువెత్తాయి. ఈ అత్యవసర మంత్రివర్గ సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ మీడియాతో మాట్లాడారు. ఈ ఊహాగానాలకు తెరదించేందుకు ఆయన ప్రయత్నించారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అసలు చర్చ జరుగలేదని తెలిపారు. మరోవైపు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పనితీరును సమీక్షించుకున్నామని, భవిష్యత్ పాలనకు సంబంధించిన ప్రాధాన్యతలపై చర్చించినట్లు బీజేపీవర్గాలు తెలిపాయి. ప్రభుత్వం ,బీజేపీ మధ్య సమన్వయ బలోపేతంతో పాటు ప్రధాని మోడీ అధికారంలోకివచ్చి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సమావేశంలో సమీక్షించినట్లు వెల్లడించాయి.

అమెరికా కోసం ఇరాన్ 'కోవర్ట్ సెల్స్'

టెహ్రాన్, జూన్ 19: అమెరికా-ఇరాన్ యుద్ధానికి సంబంధించి ఓ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఉద్రిక్తతల సమయంలో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడుల కోసం ఇరాన్ పక్కా ప్రణాళికతో కోవర్ట్ సెల్స్‌ను ఉపయోగించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఉద్రిక్తతల వేళ ఇరాక్‌లో ఈ కోవర్టు సెల్స్‌ను ఐఆర్‌జిసి ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఒక్కో యూనిట్‌లో దాదాపు 10 మంది ఇరాకీ ఫైటర్లను నియమించుకుందట. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడమే వీరి పని. ఈ సెల్స్‌ను ఉపయోగించే ఏప్రిల్ 20 నుంచి మే 15 మధ్య కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని యుఎస్ బేస్‌లపై దాడులు చేసినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ కోవర్ట్ యూనిట్ సభ్యులు బస్రా, సమావా నగరాల సమీపంలోని ఎడారి ప్రాంతాల నుంచి కనీసం ఏడుసార్లు డ్రోన్ దాడులు జరిపినట్లు పేర్కొన్నాయి. సాధారణంగా

ఇరాక్‌లోని మిలీషియా గ్రూప్‌లతో టెహ్రాన్‌కు సత్సంబంధాలున్నాయి. ఇరాక్‌తోపాటు గాజా, లెబనాన్, యెమెన్ వంటి దేశాల్లో ఈ గ్రూప్ విస్తరించింది. గల్ఫ్‌దేశాల్లో ఐఆర్‌జిసి ఆపరేషన్లకు ఈ ముఠాలు కీలకంగా వ్యవహరిస్తాయి. అయితే, అమెరికా స్థావరాలపై దాడులకు మాత్రం ఈ మిలీషియా నెట్‌వర్క్‌ను ఇరాన్ ఉపయోగించుకోకుండా కోవర్ట్ సెల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్ గ్రూప్ సభ్యులను టెహ్రాన్ కోవర్టులుగా నియమించున్నట్లు సదరు కథనం వెల్లడించింది. ఈయూనిట్లలో ఇద్దరు ఇరాకీ మిలిటరీ అధికారులు, భద్రదతా సిబ్బంది, ఐదుగురు మిలీషియా కమాండర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

గెలుపు నాది.. ఓటమి వాన్స్‌ది: ట్రంప్ స్టైల్ క్లెయిమ్

వాషింగ్టన్, జూన్ 19: ఇరాన్‌తో ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందం విఫలమైతే ఏం చేస్తారని మీడియా అడిగిన ప్రశ్నకు 'ఒప్పందం సఫలమైతే ఆ ఘనత నా ఖాతాలో వేసుకుంటా, విఫలమైతే ఆ నింద జెడి వాన్స్‌పై వేస్తా'నంటూ నవ్వుతూ బదులిచ్చారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఉపాధ్యక్షుడికి సూచించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంలో టెహ్రాన్ ఎలాంటి షరతులు విధించకుండానే లొంగిపోయిందని పేర్కొన్నారు. హార్ముజ్ మూసివేతతో ప్రపంచ వాణిజ్య మార్గాలకు అంతరాయం ఏర్పడడంతో ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభం బారి నుంచి కాపాడేందుకు తానే చర్చలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ ఘర్షణ మరింత విస్తృత ఆర్థిక విపత్తుగా మారకుండా నివారించడానికే ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. తన శక్తికి, అధికారానికి పరిమితులు లేవని వ్యాఖ్యానించారు. మరోవైపు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇజ్రాయెల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇజ్రాయెల్‌పై సాను భూతి ఉన్న ఏకైక దేశాధినేత ట్రంప్ మాత్రమేనని పేర్కొన్నారు. అమెరికా డబ్బుతోనే ఇజ్రాయెల్ అభివృద్ధి చెందుతోందన్నారు. తమ అతిపెద్ద సమస్య అమెరికా అధ్యక్షుడే అని ఇజ్రాయెల్‌లో ఎవరైనా అనుకుంటే వారు ఇప్పటికైనా మేల్కొని తమ దేశం ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితిని గ్రహించాలని సూచించారు. ఇరాన్-అమెరికా చేసుకున్న ఒప్పందంలోని నిబంధనలను పాటించాల్సిన అవసరం లేదని ఇజ్రాయెల్ క్యాబినెట్‌లోని జాతీయ భద్రతా మంత్రి ఇటామర్ బెన్-గ్విర్ పేర్కొన్న నేపథ్యంలో జెడి వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు.

భార్యపై క్రూరమైన దాడి

బలవంతంగా మూత్రం తాగించిన భర్త

రాయ్‌పూర్,జూన్ 19: విడిగా నివసిస్తున్న భార్యకు పలువురితో సంబంధం ఉన్నట్లు భర్త అనుమానించాడు. ఆమె ఇంటికి చేరుకుని పిల్లల ముందే దారుణంగా హింసించాడు. కాళ్లు, చేతులు కట్టేసి కొట్టాడు. జుట్టు కత్తిరించాడు. ఆమెతో బలవంతంగా మూత్రం తాగించాడు. ఛత్తీస్‌గఢ్‌లోని కోరియా జిల్లాలో తార, జితేంద్ర ఘుసియా 15ఏళ్ల కిందట ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. వైవాహిక విభేదాలు, భర్త వేధింపుల కారణంగా తార విడిగా జీవిస్తున్నది. ఇళ్లల్లో పనులు చేస్తూ పిల్లలను పోషిస్తున్నది. కష్టకాలంలో సహాయం చేసిన ఒక వ్యక్తి ఇంట్లో ఆమె నివసిస్తున్నది. ఈనెల 14న భార్య తార నివసిస్తున్న ఇంటికి భర్త జితేంద్ర చేరుకున్నాడు. మద్యం సేవించి వచ్చిన అతడు ఆమెను ఇంటి నుంచి బయటకు పిలిచి దూషించాడు. ఇతర వ్యక్తులతో సంబధాలున్నాయని ఆరోపించాడు. భార్య కాళ్లు, చేతులు కట్టేసి కొట్టాడు. పిల్లల ముందే ఆమెను హింసించాడు. జుట్టు కత్తిరించాడు. ముఖానికి నల్లరంగు, ఇంజిన్ ఆయిల్ పూశాడు. తన పిల్లలతో కూడా భార్య చెంపలపై కొట్టించాడు. పిల్లల్లో ఒకరితో మూత్రం తాగించాడు. అలాగే తన మూత్రాన్ని కూడా భార్యతో తాగించాడు. ఆమెను సజీవంగా తగులబెడతానని బెదిరించాడు. మరోవైపు భర్త దాడిలో తీవ్రంగా గాయపడిన తార పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం కావాలని, భర్తకు శిక్ష పడాలని డిమాండ్ చేసింది. దీంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జితేంద్రను అరెస్ట్ చేశారు. అతడ్ని కోర్టులో హాజరుపర్చిన తర్వాత రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. జితేంద్ర తన భార్యను దారుణంగా కొట్టి హింసించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అయోధ్య విరాళాల్లో అవకతవకలు రుజువైతే

ఎవరినీ వదిలిపెట్టం: యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

అయోధ్య,జూన్ 19: ఉత్తర ప్రదేశ్, అయోధ్యలోని రామ మందిరంలో విరాళాలకు సంబంధించి అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. నిందితులు ఎలాంటివారైనా, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం అయోధ్యలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రామ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రజలు ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆయన కోరారు. ఈ అంశంపై సిట్ దర్యాప్తు జరుపుతోందని, దీనికి సంబంధించి ఎవరివద్దనైనా ఆధారాలుంటే సిట్‌కు సమర్పించాలని ఆయన సూచించారు. ఆలయ ట్రస్ట్ వినతి మేరకు ఈ అంశంపై దర్యాప్తు జరిపేందుకు సిట్ ఏర్పాటు చేశామని, ఈ అంశంలోని విషయాల్ని సిట్ వెలుగులోకి తెస్తుందని భావిస్తున్నామని యోగి అన్నారు. భక్తులు కూడా ఆలయంపై

జరుగుతున్న అనేక దుష్ప్రచారాలను నమ్మకుండా సహనంతో ఉండాలని, ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలకు దూరంగా ఉంటూ, రాముడికి సంబంధించి గౌరవం, సహనం కలిగి ఉండాలని భక్తులను కోరారు. రామాలయ ఉద్యమాన్ని కాంగ్రెస్, ఎస్పీలు అడ్డుకుంటున్నాయని, గత ప్రభుత్వాలు రామ భక్తులకు, కర సేవకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నారని యోగి గుర్తు చేశారు. గతంలో అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇక్కడి ఆలయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు నటిస్తోందని, ఇది ఆ పార్టీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం అన్నారు. రామాలయ ఉద్యమాన్ని కూడా కోర్టులో కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందన్నారు. రామభక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటున్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) గతంలో కరసేవకులపై కాల్పులు జరపాలంటూ ఆదేశించిందని, జై శ్రీరామ్ అన్నవారిపై దళాల్ని ప్రయోగించిందంటూ యోగి విమర్శించారు. అయోధ్యలోని రామ మందిరానికి వచ్చిన విరాళాల విషయంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయనే విషయం తాజాగా వెల్లడైంది. భక్తులు సమర్పించిన కానుకలు దేవాలయానికి చెందకుండా కొందరు సిబ్బంది కాజేశారని తేలింది. దీనిపై ప్రస్తుతం సిట్ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ విషయంలో కొన్ని ప్రాథమిక ఆధారాలు కూడా లభించాయి.

కర్ణాటక ఎమ్మెల్సీ మొత్తం స్థానాలు కాంగ్రెస్‌కే

పట్టు నిరూపించుకున్న సిఎం డికెశివకుమార్

బెంగళూరు,జూన్ 19: కర్ణాటక రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి తన పట్టును నిరూపించుకుంది. ఈనెల 18న జరిగిన శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికల్లో ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ కూటమికి కోలుకోలేని షాక్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను కైవసం చేసుకుంది. 30వ తేదీతో ఖాళీ అవుతున్న 7 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో విపక్ష ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు భారీగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విజయంతో 75 స్థానాలున్న కర్ణాటక శాసనమండలిలో (ఎగువ సభ) కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీని సాధించి, తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ఈ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు తిప్పన్నప్ప కంక్నూర్, పీవీ మోహన్, బీకే హరిప్రసాద్,

శివన్న బీఎస్, వినయ్ కార్తీక్ ప్రకాశ్ అందరూ మొదటి రౌండ్‌లోనే ఘన విజయం సాధించారు. బీజేపీ తరఫున లింగరాజ్ పాటిల్, రఘు ఆర్ విజయం సాధించగా, జేడీఎస్ అభ్యర్థి గోవిందరాజు తీవ్ర పోటీ నడుమ ఓటమి పాలయ్యారు. అసెంబ్లీలో 135 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న కాంగ్రెస్ పార్టీ, స్వతంత్రుల మద్దతుతో కలిపి సులభంగానే తన అభ్యర్థులను గెలిపించుకుంటుందని భావించారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఏకంగా 151 ఓట్లు వచ్చాయి. బీజేపీకి చెందిన ముగ్గురు నుంచి ఏడుగురు, అలాగే జేడీఎస్‌కు చెందిన నలుగురు నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ఓటు వేసినట్లు తెలుస్తోంది. దీనివల్ల ఎన్డీఏ కూటమి ఆశించిన దానికంటే 12 ఓట్లు తక్కువగా నమోదయ్యాయి. ఈ ఘన విజయం నూతన ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య నాయకత్వానికి దక్కిన పెద్ద విజయంగా కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఫలితాల అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రజాదరణ చూసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు తమ మనస్సాక్షి ఓటును కాంగ్రెస్‌కు వేశారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎస్టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బార్ వంటి నాయకులు తమకు మద్దతు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. తమ కూటమిలో జరిగిన ఈ వెన్నుపోటుపై బీజేపీ, జేడీఎస్ అగ్రనాయకత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతర్గతంగా దర్యాప్తు జరిపి, క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

చేతబడి చేస్తోందని పనిమనిషిని చంపేసిన డాక్టర్..



న్యూఢిల్లీ,జూన్ 19: దేశరాజధాని ఢిల్లీలో దారుణం జరిగింది. చేతబడి చేస్తుందనే అనుమానంతో ఒక డాక్టర్ తన ఇంట్లో పనిచేసే మహిళను దారుణంగా హత్య చేశాడు. హంతకుడైన డాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఢిల్లీలో డా.మనీష్ గుప్తా డెర్మటాలజిస్ట్‌గా పని చేస్తున్నాడు. అతడి భార్య టీనా గుప్తా కూడా డాక్టరే. వారి ఇంట్లో మీనా అనే మహిళ చాలాకాలంగా పని చేస్తుండేది. ఇటీవల ఆ ఇంట్లో కొన్ని మనస్పర్ధలు తలెత్తాయి. మనీష్ గుప్తా మాటల్ని అతడి భార్య, కుటుంబ సభ్యులు పట్టించుకోవడం మానేశారు. కుటుంబ సభ్యులు తనను లెక్కచేయకుండా ఉండేందుకు, వారి ప్రవర్తన మారేందుకు పనిమనిషి మీనానే కారణం అని అతడు భావించాడు. ఇదే సమయంలో మీనాను పనిలోంచి తీసేయాలని కొంతకాలంగా భార్య, కుటుంబసభ్యులకు చెబుతూ వచ్చాడు. కానీ, వారు మనీష్ గుప్తా మాటల్ని పట్టించుకోలేదు. ఆమెనే పని మనిషిగా కొనసాగించారు. దీనంతటికీ పని మనిషి మీనానే కారణం అని భావించాడు. కుటుంబ సభ్యులు తన మాట వినకుండా ఆమె చేతబడి చేస్తోందని, ఇంట్లోకి ఆమె నెగెటివ్ ఎనర్జీని తెస్తుందని మనీష్ భావించాడు. దీంతో అతడు మీనాపై కోపం తెచ్చుకున్నాడు. మనీష్ గుప్తా భార్య టీనా గుప్తా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అదే సమయంలో పని మనిషి మీనా ఇంటికివచ్చింది. ఇంట్లో బట్టలు ఉతికి, ఆరేసేందుకు మేడపైకి వెళ్లింది. అప్పుడు ఇంట్లో మనీష్ ఒక్కడే ఉన్నాడు. అప్పటికే మీనాపై ఆగ్రహంతో ఉన్న మనీష్ మేడపై బట్టలు ఆరేస్తున్న మీనా వద్దకువెళ్లి బ్యాట్‌తో ఆమె తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడి కిందపడి గిలగిలా కొట్టుకోసాగింది. అయినా, ఆగకుండా ఆమెను పలుమార్లు కత్తితో పొడిచాడు. అటు తలకు గాయమై రక్తం కారడం, ఇటు అతడు కత్తితో పొడవడంతో మీనా రక్తపుమడుగులో పడిపోయింది. కొంతసేపటికి ఆమె మరణించింది. పోలీసులు వచ్చి అరెస్టు చేసేవరకు ఆమె మృతదేహం వద్దేఉండిపోయాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మనీష్ గుప్తాను అరెస్టు చేశారు. మీనా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సంక్షిప్త వార్తలు

రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్ 19: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. శుక్రవారం రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రత్యేక సందేశం పోస్టు చేశారు. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థిస్తున్నాను అని మోదీ పేర్కొన్నారు. రాజకీయంగా తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. 1970 జూన్ 19న జన్మించిన రాహుల్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2004లో అమేథీ నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

పాక్‌పై అఫ్ఘాన్ దాడి: పలు ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం

కాబూల్, జూన్ 19: పొరుగు దేశమైన పాకిస్థాన్‌లోని ఐసిస్ లక్ష్యాలపై తాము వైమానిక దాడులు జరిపినట్లు తాలిబన్ రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్సులలోని పలు స్థావరాలపై దాడులు జరిపినట్లు పేర్కొంది. బలూచిస్తాన్ ప్రావిన్సులోని ఖిలా అబ్దుల్లా జిల్లాలోని గులిస్తాన్ ప్రాంతంలో, చాగై జిల్లాలోని షకరాబ్ ప్రాంతంలో ఉన్న ఐసిస్‌ఖొరాసన్ (ఐసిస్‌కె) స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ లోపల దాడులకు ప్రణాళికలు రచించడానికి ఈ

స్థావరాలను ఉపయోగిస్తున్నారని మంత్రిత్వ శాఖ ఆరోపించింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాప్రావిన్సులోని ఒరక్జాయ్ జిల్లాలోని కంబర్ ఖేల్ ప్రాంతంలో కూడా అదనపు లక్ష్యాలపై దాడులు జరిపినట్లు, అవి ఐసిస్‌కెకు చెందినవని పేర్కొంది.

మేకేదాటు ప్రాజెక్టుకు తమిళనాడు వ్యతిరేకం

చెన్నై,జూన్ 19: కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం మేకెదాటు డ్యామ్ ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టినసందర్భంగా విజయ్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరినదీ జలాల వివా దాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుదిఅవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

చీలికదిశగా శరద్‌పవార్ ఎన్సీపీ..

ముంబై,జూన్ 19: మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) చుట్టూ రాజకీయ దుమా రం రేగుతుండగా తాజాగా శరద్ పవార్ ఎన్‌సీపీఎస్పీ సైతం ఆ దిశగానే వెళ్తున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. శరద్ పవార్ వర్గానికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు అజిత్ పవార్ నేషనలిస్ట్ పార్టీ బాంబు పేల్చింది. దీంతో ప్రస్తుతం శివసేన ఎదుర్కొంటున్న పరిస్థితినే ఎన్‌సీపీ ఎస్పీ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శరద్ పవార్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్‌సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా ధర్మారావు ఆత్రం వెల్లడించారు.

రెండేళ్ల కూటమి పాలనలో ఆత్మకూరుకు అగ్రస్థానం



ఆత్మకూరు (నెల్లూరు), జూన్ 19 ప్రభాతవార్త: రెండేళ్ల ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ పాలనలో ఆత్మకూరును అభివృద్ధి, సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ ప్రజల ఆనందోత్సాహాల మధ్య రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'సమ్మకం.. అభివృద్ధి.. సంక్షేమం' విజయోత్సవ సంబరాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను మంత్రి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గానికి సంక్షేమ కార్యక్రమాలకు 3,467.17 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు 3,084.53 కోట్లు వెచ్చించామని, మొత్తం 6,545.70 కోట్లతో రికార్డు స్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, పించన్లు, ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరిందన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేయడం తనకు మహా భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి దేవాదాయ శాఖకు సంబంధించి నిర్దేశించిన 11ప్రధాన వాగ్దానాల్లో ఇప్పటికే 10 వాగ్దానాలను అమలు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో 800లకు పైగా పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపడుతూ భగవత్ సంకల్పంతో ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తిచేసి మర్రిపాడు వరకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సోమశిల రిజర్వాయర్, సంగం బ్యారేజ్, ఎస్ఆర్ హైలెవల్ కెనాల్, కావలి కాలువ, కనిగిరి రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఆత్మకూరు మెట్టప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. మర్రిపాడులో 300ఎకరాల విస్తీర్ణంలో 500కోట్ల పెట్టుబడితో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని దీంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంఎస్ఎంఇ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆటోనగర్, నగరవనం, క్రీడాప్రాంగణం వంటి ప్రాజెక్టులను మంజూరు చేశామని, మున్సిపాల్టీ పరిధిలో 75కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నగరపంచాయితీవృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం కింద భారీ నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని మంత్రి పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ఆత్మకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టంచేశారు. తొలుత ఆర్‌డిఓ పావని, డిఎల్‌డిఓ రమణయ్యలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పలువురు సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమకు జరిగిన మంచిని వివరించారు. అనంతరం 28 మంది లబ్ధిదారులకు సుమారు 30లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులనఉ మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోడీతోనే మౌలిక సదుపాయాల పురోగతి

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12ఏళ్ళ ప్రగతి జాతీయభద్రత, మౌలిక సదుపాయాల కల్పించబడ్డాయని బిజెపి నాయకులు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 12ఏళ్ళ ప్రగతి సాధించిన సందర్భంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి మోడీ దేశ పగ్గాలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల పురోగతిని ప్రజలకు వివరించే ప్రగతి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడంతో సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పృథ్వీరెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండల గోపీనాథ్‌రెడ్డి, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్ మస్తాన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక్ ప్రభాకర్ నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెకాపులకు త్వరలో పట్టాలు పంపిణీ

ముత్తుకూరు (నెల్లూరు), జూన్ 19 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలో వున్న పిడతా పోలూరులో గత 70 సంవత్సరాల నుంచి పంటలు సాగు చేసుకుంటున్న పల్లెకాపులకు త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హామీ ఇచ్చారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన పల్లె వీక్షణం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముత్తుకూరు మండలం పిడతా పోలూరు గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం ద్వారా సహజ ఎరువులను తయారు చేస్తున్న కళ్యాణికి ప్రభుత్వం తరఫునుంచి ఆర్థిక సహాయం చేయనున్నామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.పిడతా పోలూరులోని కొన్ని కాలనీలలో లో విద్యుత్తును అధిగమించి రానున్న రెండు నెలలలో సరైన విద్యుత్తును అందించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం స్థానిక సచివాలయం వద్ద ప్రజల నుండి అర్జులను స్వీకరించారు. అధికారులు గ్రామంలో గుర్తించిన పలు సమస్యల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ పలువురు గ్రామస్తులు తెలిపిన గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం పలువురు లబ్ధిదారులయిన పెంచలమ్మ, శీనయ్య తదితరులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. వెంకటమ్మకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను అందజేశారు. తొలుత సచివాలయం వద్ద డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌ని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వయ సహాయక గ్రూపు సంఘాలకు 4 లక్షల చెక్కు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పిఎండిఎస్ విత్తనాలను అందజేశారు. అనిమల్ హస్బెండ్రీ శాఖ ద్వారా ఫీడర్ కిట్లను లబ్బిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి నాగ అనూష, డిఆర్‌డిఏపిడి నాగరాజ కుమారి, ఐటీడీఏ పీవో శ్రీనివాసరావు, జిల్లా వైద్యశాఖ అధికారి సుజాత, వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ రాఘవేంద్ర, డీఈవో బాలాజీ రావు, వివిధ శాఖల అధికారులు, మండల రెవెన్యూ అధికారి స్వప్న, మండల పరిషత్ అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల దుర్మార్గాలపై పోరాటం ఆపం

● మాజీ మంత్రి అంబటి రాంబాబు

విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు. సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సిఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సిఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

సాయికృష్ణ మృతదేహానికి సంబంధిం చిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపిం చండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

రాహుల్ నాయకత్వంలో దేశ ప్రగతి సాధ్యం

● అలిపిరిలో కొబ్బరికాయలు కొట్టిన కాంగ్రెస్ నేతలు

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతిపక్ష యువ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని దేశ ప్రగతి, సుస్థిరిత సాధ్యమని కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అలిపిరి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి తమ నేత రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీసే శక్తి సామర్థ్యాలు కలగజేయాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. 2029లో ప్రజాభిమానంతో భారతదేశ ప్రధానిగా రాహుల్ దేశ పగ్గాలు చేపడతారని విశ్వాసం వెలిబుచ్చుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు కంభంపాటి మురళీకృష్ణ, సుప్రజ, పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముసీనా బేగం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆమూరి కృష్ణమూర్తి, పాల మండల శివకుమార్, కార్యదర్శులు తవన్ కుమార్, మోహన్, ఉపాధ్యక్షుడు గొడుగుచింత గోపి, కార్యవర్గ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి గోపాలకృష్ణారావు

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు కుటుంబంతో శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

కర్ణాటక అభివృద్ధికి శ్రీవారి ఆశీస్సులు కోరా

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: కర్ణాటక రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కలియుగ ప్రత్యక్షదైవం ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరానని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డికె శివకుమార్ తెలిపారు. అందరికీ శుభాలు కలగాలని, స్వామివారి కటాక్షాలతో కర్ణాటక సస్య శ్యామలం కావాలని వేడుకున్నారు. కర్ణాటక సిఎం హోదాలో డికె శివకుమార్ శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయ మహద్వారం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయంలో శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయంలో శివకుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

'తిరుమల విజన్ -2047' ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపై దృష్టి

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్ టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించేందుకు "తిరుమల విజన్ -2047"టిటిడి అమలుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో "స్వర్ణాంధ్ర విజన్-2047"కి అనుగుణంగా పుణ్యక్షేత్రం తిరుమలను అన్ని విధాలా మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు అమలుచేయనున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావాసి, తిరుపతికి దగ్గరగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లికి చెందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిన్నప్పటినుండే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్ల భక్తివిశ్వాసాలు కలిగి ఉన్నాడు. అదే విశ్వాసంతో దేవుని దర్శనం కోసం వచ్చే భక్తులకు మరింత ఆధ్యాత్మిక భావన కలిగించేలా తిరుమలను తీర్చిదిద్దాలనే సంకల్పం బలంగా ఉంది. ఇప్పటికే కొండపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించకూడదని ఆదేశాలిచ్చారు. అంతేగాక రాజకీయ నాయకులకు ప్రత్యేక ప్రోటోకాల్, హంగు ఆర్భాటం ఉండకూడదని, తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ఇప్పటికే స్పష్టంగా తెలిపారు. తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని చంద్రబాబు తెలియజేశారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు, వసతి, దర్శనాలను మెరుగుపరిచారు.

విజన్‌డాక్యుమెంట్ -2047 లక్ష్యాలు: ఆధునిక పట్టణ ప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళిక లు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం, ప్రపంచ వ్యాప్తంగా తిరుమలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్ని స్తోంది.

ప్రణాళిక లక్ష్యాలు: తిరుమల విజన్ -2047 ప్రణాళిక లక్ష్యాలను మోడల్ టౌన్‌తో మిళితం చేసి ఒక బృహత్తరమైనభవిష్య ప్రణాళికలను రూపొందించడం, తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా నిర్దేశించారు.

ఇప్పటికే తిరుమల పట్టణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టిన టిటిడి విజన్ డాక్యుమెంట్ అవసరాన్ని గుర్తించింది. టిటిడిలో ప్రత్యేకంగా అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. తిరుమలలో నిర్మితమవుతున్న భవనాలను టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం నిర్మించేలా చూస్తున్నారు. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధంచేయడంలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు. వివరణ్మాతక నివేదికలు (డిపిఆర్‌లు), ప్రాముఖ్యత కలిగిన మౌలిక సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయడం జరుగుతోంది.

రౌడీయిజాన్ని అరికట్టాం

● విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

విజయోత్సవ సభలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రౌడీయిజాన్ని అరికట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసన సభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఓ కళ్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ళ విజయోత్సవ సభను పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు సారథ్యంలో ఏర్పాటు చేసారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, జనసేన ప్రతినిధి శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, శ్రీకాళహస్తిలో రెండేళ్ళలో చేపట్టిన అభివృద్ధి, సంస్కరణలకు సంబంధించి వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు శాంతిభద్రతలు అందించాలని కంకణం కట్టుకున్నామన్నారు. ఇది పేదల ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది. రెండేళ్ళలో రాష్ట్ర రూపురేఖలు మార్చటానికి ప్రణాళికా బద్దంగా పనిచేసాం. మరో మూడేళ్ళలో శ్రీకాళహస్తి రూపురేఖలు మారిపోతాయని వివరించారు. కూటమిలోని బిజెపి, జనసేన కలసి పనిచేస్తూ పుణ్యక్షేత్రం పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ విజయ సాధనలో తమ పార్టీల కార్యకర్తల సహకారం ఉందన్నారు.

పద్మావతి అమ్మ తెప్పోత్సవాలకు ఏర్పాట్లు

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుచానూరు పద్మావతి అమ్మవారి తెప్పోత్స వాలు ఈనెల 25 నుండి 29 వరకు వైభవం గా నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌తో కలసి జెఇఒ డాక్టర్ శరత్ పరిశీలించారు. ఉత్స వాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెప్పోత్స వాల్లో వినియోగించే తెప్పల ఫిట్‌నెస్‌ను పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. అలాగే విద్యుద్దీపాల కాంతుల తో, పుష్పాల అలంకరణలతో తెప్పలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారు లను ఆదేశించారు. ఉత్స వాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమా చార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలా టాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు జెఇఒ డాక్టర్ శరత్ తెలిపారు. ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని పద్మావతి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన భక్తులను కోరారు.

తోతాపురికి రూ.18 చెల్లిస్తేనే రైతుకు గిట్టుబాటు!

తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: తోతాపురి మామిడికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం లాగే 4 రూపాయలు ప్రోత్సాహకంగా అందజేయడం హర్షదాయకమేనని, ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్న ఆదుకునేందుకు ప్రోత్సాహకాన్ని ఆరు రూపాయలకు పెంచాలని ఎపి రైతు సంఘం, మామిడి రైతు సంఘం డిమాండ్ చేశాయి. శుక్రవారం తిరుపతి రైతు సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు, మామిడి రైతు సంఘం నాయకుడు డా. టి.జనార్ధన్, తిరుపతి రైతు సంఘం అధ్యక్షుడు జి.మునిరత్నం మాట్లాడుతూ ఈ సంవత్సరం తోతాపురికి 18 రూపాయలు చెల్లిస్తే తప్ప రైతుకు గిట్టుబాటు కాదని పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40 వేల మంది మామిడి రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం మద్దతు ధర కల్పించి అమలు జేసే విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, రైతుసంఘం చిత్తూరు నేత శివారెడ్డి, తిరుపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర సాధనే లక్ష్యం

శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం, మున్సిపాలిటి సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు శుక్రవారం పట్టణ ప్రజలను ఆకర్షించింది. రెండు శాఖలు ఈ నెల 21 వరకు యోగా సాధన కార్యక్రమాలను తమ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యే కార్యక్రమాలను రాజగోపురం సమీపంలో ఏర్పాటు చేసారు. మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఇఒ బికె వవెంకటేశు సారథ్యంలో ఏర్పాటు చేసారు. యోగ సాధకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ మున్సిపల్ దేవస్థానం సిబ్బంది, మెప్మా ప్రతినిధులు సుమారు 300కు పైగా పాల్గొన్నారు.

మళ్లీ గందరగోళమే!

సర్వదర్శన టైమ్‌స్లాట్ జారీలో తికమక

తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్యభక్తులకు మరింత త్వరగా సమయం ప్రకారం దర్శనం చేయించేందుకు టిటిడి ఆఫ్‌లైన్‌లో జారీ చేసే టైమ్‌స్లాట్ టోకెన్లలో మళ్ళీ గందరగోళం నెలకొంది. గత మేనెల 1వ తేదీ నుండి జూన్ 15వరకు వేసవి సెలువులు కొనసాగడం, విపరీతంగా సామాన్యభక్తులు తిరుమలకు తరలిరావడంతో సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యతనిచ్చింది. ఈ నేపథ్యంలో సిఫార్సులేఖలు కూడా నిలుపుదలచేసిన విషయం విదితమే. వేసవిసెలవుల విపరీత రద్దీతో ప్రతిరోజూ అర్ధగంట దాటిన తరువాత తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ చేసేవారు.

అయితే వేసవిసెలవులు ముగియడంతో భక్తుల రద్దీ కొనసాగుతున్నా పలువురు భక్తులు ఏ సమయంలో టోకెన్లు ఇస్తారో తెలియక తికమకపడుతున్నారు. కొందరు ఉదయం టోకెన్లు జారీచేసే తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు చేరుకుని పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది. అంతేగాక రాత్రివేళ మరీ టోకెన్ల కోసం మధ్యాహ్నం 2గంటల నుండే బారులు తీరడం జరిగింది. దీంతో టిటిడి అధికారులు ఈ గందరగోళం పరిస్థితులు లేకుండా సాఫీగా దర్శనాల టోకెన్లు జారీకి చర్యలు తీసుకున్నారు. ఇదివరకు లాగా గాక శుక్రవారం నుండి ఆ మూడు ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ గాక పాత విధానంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. వారంలో నాలుగురోజులు 8వేల టోకెన్లు, వారాంతంలో 10వేల టోకెన్లు వరకు జారీచేస్తుంటారు.

ఈటోకన్లు ఇవ్వడం ప్రారంభించడంతో గందరగోళంతో తెలియక భక్తులు అధికశాతం సాయంత్రం కౌంటర్ల వద్దకు రావడం జరిగింది. ఈ విషయాన్ని టిటిడి ముందుగా ప్రకటించక పోవడంతో భక్తులు అసహనం చెందారు.

అత్యంత ఆకర్షణీయంగా కొత్తూరు పార్కు

అనకాపల్లి, జూన్ 19 (ప్రభాత వార్త):

అనకాపల్లి పట్టణంలో కొత్తూరు దరి వీఎంఆర్‌డిఏ అధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పార్కును అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, నెల రోజుల్లో పనులు అన్నివిధాల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్కులో చిన్నారులను ఆకర్షించేలా పలు జంతువుల నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్క్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. పార్క్‌లో అన్ని వయస్సుల వారికి అవసరమైన వ్యాయామ పరికరాలను అందుబాటులో తీసుకురాలని ఆదేశించారు. పార్కు ఆవరణలో సైక్లింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన ప్రణాళీకాధికారిణి శ్రీమతి దివ్య లత, DFO రమణమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ రాంబాబు, రేంజ్ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు

మంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు..

అమర్‌నాథ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

- భగ్గుమన్న మహిళలు.. మహిళా కమిషన్ సుమోటో కేసు..
- ఎస్సీ కమిషన్ ఆదేశాలతో బిగిస్తున్న చట్టపరమైన ఉచ్చు!

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఏపీ హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ చేసినట్లు ఆరోపణలు వచ్చిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ముఖ్యంగా మహిళా నాయకురాలిపై చేసిన వ్యాఖ్యలను మహిళలు తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విమర్శల పేరుతో మహిళలను అవమానించే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదంటూ పలువురు మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు మండిపడుతున్నాయి.

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసి గుడివాడ అమర్‌నాథ్‌కు నోటీసులు జారీ చేసింది. చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించబోమని కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్ర ఎస్సీ కమిషన్ కూడా ఈ ఘటనపై స్పందించి కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని విశాఖ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. దీంతో అమర్‌నాథ్‌పై చట్టపరమైన ఒత్తిడి మరింత పెరిగింది. రాష్ట్ర హోం మంత్రిగా వంగలపూడి అనిత మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాల అమలులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ మహిళల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యల పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు భగ్గుమంటున్నారు. మహిళా గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలలోనూ అమర్‌నాథ్ వ్యాఖ్యల (తరువాయి 8వ పేజీలో)

మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై కేసు

- మహిళా కమిషన్ సుమోటో చర్యలు
- వివరణ ఇవ్వాలని నోటీసులు

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్పై కేసు నమోదైంది. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసి, తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని అమర్‌నాథ్‌కు నోటీసులు జారీ (తరువాయి 8వ పేజీలో)

ఐదేళ్ళ విధ్వంసం నుండి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాము

- విశాఖ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల ప్రాజెక్టులు
- రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సభలో ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, జూన్ 19 (ప్రభాత వార్త):

విశాఖపట్నం, జూన్ 19: గత ఐదేళ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను పునర్నిర్మిస్తూ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన "కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గ్రీవెన్స్ కార్యక్రమాల ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం దేశవ్యాప్తంగా మూడు జాతీయ స్థాయి కీలక ప్రాజెక్టులను సాధించిన నగరంగా నిలిచిందన్నారు.

రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియలో కీలక పురోగతి సాధించడంతో పాటు, వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం డివిజన్‌గా కొనసాగించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు, అనుసంధాన రహదారుల అభివృద్ధి వేగంగా సాగుతున్నాయని చెప్పారు.

నగరంలో వరద సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందని, తీర ప్రాంత కోత నివారణకు మరో రూ.200 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. మధురవాడ నుంచి భీమిలి వరకు 24 గంటల తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.1,500 కోట్ల ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు.

ఆర్కే బీచ్, రుషికొండ ప్రాంతాల్లో సముద్ర కాలుష్య నివారణకు రూ.330 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం జరుగుతోందని, విశాఖను దేశంలోని ప్రముఖ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు డేటా సెంటర్లను ఆకర్షిస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి దిశగా పయనిస్తోందని శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధి

కూటమి ప్రభుత్వానికే సాధ్యం

- 12 కోట్లు వీఎంఆర్‌డిఏ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వీఎంఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్, మార్గదర్శకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే వి ఎం ఆర్ డి ఏ ద్వారా 9.53 కోట్లు మంజూరు అయ్యాయని, రామారాయుడుపాలెం కల్వర్టు నిర్మాణం, రైల్వే స్టేషన్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, యానాద్రి కాలువ అభివృద్ధి, వార్డులు వారీగా రోడ్లు, డ్రైనేజీ , కల్వర్టుల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన పనులతో కలిపి ఎలమంచిలి మొత్తం 12 కోట్ల అభివృద్ధి నిధులు (తరువాయి 8వ పేజీలో)

సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌తో

జిల్లా కలెక్టర్ భేటీ

విశాఖపట్నం, జూన్ 19 (ప్రభాత వార్త):

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం విశాఖపట్నంలోని సౌత్ కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, రైల్వే శాఖకు సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. విశాఖపట్నం నగర అభివృద్ధి, రవాణా మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో పరస్పర సహకారంపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు.

విశాఖకు జల భద్రతే అత్యవసరం

జీవీఎంసీకి ఐటీ పార్క్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఓ. నరేష్ కుమార్ మెగా వాటర్ విజన్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త:

వేగంగా విస్తరిస్తున్న ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి, కొత్త నివాస ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం నగరానికి దీర్ఘకాలిక జల భద్రత కల్పించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఐటీ పార్క్ అసోసియేషన్ జివిఎంసీకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఓ. నరేష్ కుమార్ జివిఎంసీ కమిషనర్‌కు విస్తృత స్థాయి ప్రతిపాదనలు సమర్పించారు. నగరానికి ప్రధాన తాగునీటి వనరులైన మేఘాద్రిగెడ్డ, రైవాడ, తాటిపూడి, ముడసర్లోవ రిజర్వాయర్ల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రిజర్వాయర్లలో పేరుకుపోయిన మట్టిని తొలగించి నిల్వ (తరువాయి 8వ పేజీలో)

55 మిలియన్ టన్నుల లక్ష్యంతో

దూసుకెళ్తున్న దక్షిణ కోస్తా రైల్వే

విశాఖ డివిజన్ తొలి బీడీయూ సమావేశంలో సరుకు రవాణా వృద్ధిపై దృష్టి

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

సౌత్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం డివిజన్‌లో తొలి బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ (బీడీయూ) సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఆధ్వర్యంలో జరిగిన (తరువాయి 8వ పేజీలో)

అవినీతి సొమ్ముతో ఏసీబీకి చిక్కిన

జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్

విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త

మృతి చెందిన వ్యక్తి యొక్క లీగల్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పశ్చిమ జోన్ కార్యాలయంలో ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను అనే ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకు న్నారు. ఫిర్యాదుదారుడి అత్తకు సంబంధించిన లీగల్ సర్టిఫికెట్లతోపాటు పెన్షన్ ఇతర బిల్లుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి రూ.30 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుం డగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఏసీబీ డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, పెందుర్తి మండలం శారదానగర్‌కు చెందిన కారకాన ప్రసన్న కుమార్ తన అత్త వెన్ను చిన్నతల్లి పెన్షన్, ఇతర ప్రయోజనాల బిల్లుల మంజూరు కోసం జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయాన్ని (తరువాయి 8వ పేజీలో)

పాత కేసు కక్షతో

యువతిపై కత్తెర దాడి..

పెందుర్తిలో కలకలం

పెందుర్తి, జూన్ 19, ప్రభాతవార్త

యువతిపై కక్ష పెంచుకున్న యువకుడు ఒక్కసారిగా కత్తెరతో మెడపై దాడి చేశాడు. వివరాల్లోకి వెళ్తే పెందుర్తి మండలం దుగ్గ వానిపాలెం లో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న దారుణ ఘటన స్థానికంగా కల కలం రేపింది గతంలో నమోదైన పోక్సో కేసుకు సంబం ధించిన వివాదం మళ్లీ తెరపైకి రావడంతో ఓ యువతిపై కత్తెరతో దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం పాయక రావుపేటకు చెందిన ఓ యువకుడిపై గతంలో పోక్సో కేసు నమోదైంది ఆ కేసుకు సంబంధించిన (తరువాయి 8వ పేజీలో)

నా పేట ప్రజలు, కూటమి నాయకత్వం ఉన్నంత వరకు

నన్ను ఎవరు ఏమీ చేయలేరు

పాయకరావుపేట అభివృద్ధే నా లక్ష్యం : హోం మంత్రి అనిత

నక్కపల్లి, జూన్ 19, ప్రభాత వార్త:

నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వం అండగా ఉన్నంత వరకు ఎవరు నన్నేమీ చేయలేరని వారి తాటాకు చప్పట్లకు భయపడే ప్రసక్తే లేదని నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ నడవడమే నా ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో శుక్రవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి మండలం దొడ్డిగల్లు జంక్షన్ నుంచి వేంపాడు (తరువాయి 8వ పేజీలో)

నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం..

(7వ పేజీ తరువాయి)

అందుతున్నాయని అన్నారు. ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తున్నామని, గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ దిశగా అభివృద్ధి చేస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష వైసిపి నేతలు విమర్శలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. గత ఐదేళ్లలో ఎలమంచిలి అభివృద్ధి పూర్తిగా విస్మరించిన వారు నేడు అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. జగనన్న కాలనీలో డ్రైనేజీలు, కాలువలు రహదారులు వంటి కనీసం మౌలిక వసతులు కూడా లేకుండా గత ప్రభుత్వం వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అభివృద్ధిని మేకప్ గా అభివర్ణించి వారికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న కోట్ల రూపాయలు పనులే సమాధానం చెబుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్లు, కాలువలు, కలవర్తులు ఇతర మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, విమర్శలతో కాదు పనులతోనే ప్రజలు విశ్వాసాన్ని పొందగలమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎలమంచిలి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేవరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపి, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కోటారు నరేష్, కర్రీ ఝాన్సీ, లాలం సోమనాయుడు, లవుడు లోవరాజు, లంకా ఉదయ్, కూటమి నాయకులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వీర మహిళలు పాల్గొన్నారు.

55 మిలియన్ టన్నుల లక్ష్యంతో దూసుకెళ్తున్న దక్షిణ కోస్తా రైల్వే

(7వ పేజీ తరువాయి)

ఈ సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులతో పాటు ప్రధాన సరుకు రవాణా భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు లోడింగ్, ఆదాయ సాధనపై సమీక్ష నిర్వహించిన అధికారులు, 55 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ లక్ష్యాన్ని చేరుకునేందుకు కార్యాచరణను చర్చించారు. ఈ లక్ష్య సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. కాంకర్, విశాఖపట్నం పోర్టు అథారిటీ , గంగవరం పోర్టు , రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ , హెచ్ పీ సీ ఎల్ తదితర సంస్థల ప్రతినిధులతో రేకుల లభ్యత, రవాణా సమయం, సరుకు నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. వినియోగదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రోడ్డు మార్గం నుంచి రైల్వే మార్గానికి మరింత సరుకు రవాణాను మళ్లించే అవకాశాలను అన్వేషించాలని సూచించారు. అలాగే లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రైల్వే ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని అదనపు సరుకు రవాణా అవకాశాలను పెంచాలని వినియోగదారులకు సూచించిన అధికారులు, రైల్వేలు--పరిశ్రమల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సరుకు రవాణా రంగంలో కొత్త అవకాశాల అన్వేషణ, వినియోగదారుల సమస్యల పరిష్కారం, 55 మిలియన్ టన్నుల లక్ష్య సాధనే ఈ సమావేశం ప్రధాన అజెండాగా నిలిచింది.

అవినీతి సొమ్ముతో ఏసీబీకి చిక్కిన జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్

(7వ పేజీ తరువాయి)

సంప్రదించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.30 వేల లంచం ఇవ్వాలని ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను డిమాండ్ చేసాడు. దీనితో బాధితుడు న్యాయం గా చేయవలసిన పని లంచం అడగడం తో ఏసీబీ అధికారుల కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా మురుగుటు శ్రీనును పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన నగదును స్వాధీనం చేసుకున్నారు. మురుగుటు శ్రీను 2006లో కారుణ్య నియామకంతో పీహెచ్ వర్కర్‌గా ఉద్యోగంలో చేరి, అనంతరం పదోన్నతి పొంది 2024 ఫిబ్రవరి 1న ట్యాక్స్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం 2026 జనవరి నుంచి జీవీఎంసీ పశ్చిమ జోన్‌లో ట్యాక్స్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అవినీతి సొమ్ముతో దొరికిన నిందితుడిని అరెస్టు చేసి విశాఖ ప్రత్యేక ఎస్పీఈ అండ్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాల పంపిణీ

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది: టీడీపీ నాయకులు

పిఎంపాలెం, జూన్ 19, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరే గురునాథ్ చేతుల మీదుగా ఎస్ఆర్‌కేవీఎం కిట్లను ఎంపీయూపీఎస్ లక్ష్మీవానిపాలెం పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు అందించడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి కుప్పక రామకృష్ణ, వార్డు కోశాధికారి కొరగంజి సూరిబాబు, పోతిన నాయుడు, పిల్ల రమేష్, పాఠశాల చైర్‌పర్సన్ సన్యాసమ్మ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో పలువురు డీన్‌లు, అసోసియేట్ డీన్‌ల నియామకం

నియామక ఉత్తర్వులు అందజేసిన వీసీ రాజశేఖర్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :4

ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పలు కీలక పరిపాలనా పదవులకు డీన్‌లు, అసోసియేట్ డీన్‌లను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పీ. రాజశేఖర్ నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు.

ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా ఆచార్య ఎన్. అన్నపూర్ణ, పీజీ ప్రొఫెషనల్ కోర్సుల డీన్‌గా ఆచార్య వై. అబ్బులు, యూజీ పరీక్షల డీన్‌గా ఆచార్య బి. మునిస్వామి, బ్రాండింగ్-మీడియా అసోసియేట్ డీన్‌గా ఆచార్య సి.ఎం. వినయ్ కుమార్ నియమితులయ్యారు.

అలాగే ఆర్ అండ్ డీ అసోసియేట్ డీన్‌లుగా ఆచార్య టి.ఆర్. జ్యోత్స్న, పి. ఏడుకొండలు, సీడీఓఈ అసోసియేట్ డైరెక్టర్‌గా ఆచార్య వి. లక్ష్మి, పీజీ ప్రొఫెషనల్ కోర్సుల అసోసియేట్ డీన్‌గా ఆచార్య పి.వి. లక్ష్మీనారాయణ, కాన్ఫిడెన్షియల్ (ఎగ్జామినేషన్స్) డీన్‌గా ఎల్.ఎస్.వి. ప్రసాద్ నియమితులయ్యారు.

విద్యార్థి సంక్షేమం, ఆలుమ్ని వ్యవహారాలు, స్పాట్ వాల్యుయేషన్, హాస్పిటాలిటీ-ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ తదితర విభాగాలకు కూడా కొత్త నియామకాలు చేపట్టారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఎవరు ఏమీ చేయలేరు

(7వ పేజీ తరువాయి)

టోల్ ప్లాజా వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.

అనంతరం భారతి కన్వెన్షన్‌లో నిర్వహించిన విజయోత్సవ సభలో హోంమంత్రి పాల్గొని ప్రసంగించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ స్టాల్స్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత రెండేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాను 2013 వరకు ఒక సాధారణ ఉపాధ్యాయినిగా పనిచేశానని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. 2014-19 మధ్య ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, 2019-24 మధ్య ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని తెలిపారు. 2024 ఎన్నికల్లో పాయకరావుపేట ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 47 వేల మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదం వల్లే మంత్రి పదవి దక్కిందని, ఎక్కడికి వెళ్లినా నియోజకవర్గ అభివృద్ధే తన ఆలోచన అని అన్నారు. రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని హోంమంత్రి వెల్లడించారు. పందూరు వంతెన పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే వంతెనను ప్రారంభిస్తామని తెలిపారు. సోమిదేపల్లి గ్రామంలో రూ.9 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతోందని, అణుకు గిరిజన గ్రామానికి రూ.3 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ యువతకు 20 వేల ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని కొనియాడుతూ, రైతుల త్యాగాలతోనే ఆ పరిశ్రమ సాధ్యమవుతుందని చెప్పారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, సీఎస్ఆర్ నిధులతో ఉపమాక చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారని తెలిపారు. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని హోంమంత్రి స్పష్టం చేశారు. విమర్శలకు భయపడేది లేదని, ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిస్తానని చెప్పారు. తన ధైర్యం పాయకరావుపేట ప్రజలు, రాష్ట్ర ప్రజలు, కూటమి నాయకత్వమేనని పేర్కొన్నారు.

సభలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉమ్మడి విశాఖ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. అనకాపల్లి జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హోంమంత్రి అనిత ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని కొనియాడారు. ఆమె నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముందుగా రాష్ట్ర హోం మంత్రి అనితకు వెంకటేష్ నాయకత్వంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, పెట్ల లింగం నాయుడు, చించెలుపు పద్దు, యాల వరహాలు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి , వెలగ శ్రీను దార్ల కృష్ణ , గుర్రం రామకృష్ణ, దేవర సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటిరవి వర్మ,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు , వినోద్ రాజు, వైబోయిన వెంకటరమణ, రమకుమారి, మునిషా బేగం, కురం దాసు నూకరాజు , నల్లపరాజు వెంకటరాజు,విలియం కేరి, వెలగ సుధాకర్ , పేకేటి రాజారావు , కోసూరి శ్రీనివాసరావు,అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కురం దాసు అప్పలరాజు,పాము గణేష్ , గోసల చిన్న తాతారావు , శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, పేర్ల శ్రీను, పిక్కి గంగరాజు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖకు జల భద్రతే అత్యవసరం

(7వ పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పెంచడం, ఆనకట్టల భద్రతా తనిఖీలు నిర్వహించడం, క్యాచ్‌మెంట్ ప్రాంతాలను రక్షించడం, ఆధునిక సెన్సార్లతో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలను అత్యవసరంగా చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అత్యంత కీలక జలాశయాల్లో ఒకటైన రైవాడ రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా నీటి ఆవిరిభవనాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అదేవిధంగా తాటిపూడి రిజర్వాయర్‌ను సైక్లోన్ ప్రభావాలకు తట్టుకునేలా మరింత బలోపేతం చేయాలని, ముడసర్లోవ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి నగరానికి అదనపు నీటి నిల్వ వనరుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోలవరం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసేందుకు ప్రత్యేక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కొత్త నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే నగర పరిసర ప్రాంతాల్లో కొత్త రిజర్వాయర్ల నిర్మాణ సాధ్యతపై అధ్యయనాలు చేపట్టాలని, సంప్రదాయ చెరువులు, కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచంలోని ప్రముఖ నగరాల్లో అమలు చేస్తున్న స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ విధానాలను విశాఖలో కూడా ప్రవేశపెట్టాలని డా. నరేష్ కుమార్ సూచించారు. సింగపూర్ తరహాలో స్మార్ట్ లీకేజీ డిటెక్షన్ వ్యవస్థలు, టోక్యో మాదిరిగా ప్రెజర్ మేనేజ్‌మెంట్ జోన్లు, పరిశ్రమలకు శుద్ధి చేసిన మురుగు నీటి వినియోగం, కృత్రిమ మేధస్సు ఆధారిత నీటి డిమాండ్ అంచనాలు, డిజిటల్ వాటర్ ట్విన్ వ్యవస్థలు, స్మార్ట్ మీటరింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను అమలు చేయాలని ప్రతిపాదించారు. డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, తయారీ పరిశ్రమలు భవిష్యత్‌లో భారీ స్థాయిలో నీటిని వినియోగించే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రత్యేక పారిశ్రామిక నీటి కేటాయింపులపై విధాన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. విశాఖ నగరానికి 2050 వరకు అవసరమయ్యే నీటి డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావం, కరవు పరిస్థితులు, పారిశ్రామిక అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని "విశాఖ వాటర్ సెక్యూరిటీ విజన్--2050" పేరుతో ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. "విశాఖ అభివృద్ధి వేగానికి అనుగుణంగా నీటి మౌలిక సదుపాయాలను ఇప్పటి నుంచే విస్తరించకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన నీటి ఒత్తిడి ఎదురయ్యే అవకాశం ఉంది. సాంకేతికత, జలాశయాల అభివృద్ధి, నీటి పునర్వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకుంటే విశాఖ దేశంలోనే ఆదర్శవంతమైన జల భద్రత కలిగిన నగరంగా ఎదుగుతుంది" అని డా. ఓ. నరేష్ కుమార్ పేర్కొన్నారు.

23న విశాఖలో ఏపీ శాసనసభ పిటిషన్స్ కమిటీ పర్యటన

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్స్ కమిటీ ఈ నెల 23న విశాఖపట్నం జిల్లాలో పర్యటించనుంది. కమిటీ సభ్యులు జూన్ 22న విజయవాడ నుంచి జన్మభూమి ఎస్‌ఎఫ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలుదేరి అదే రోజు సాయంత్రం విశాఖపట్నానికి చేరుకుంటారు. జూన్ 23 ఉదయం 10 గంటలకు కమిటీ వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో సమావేశమై ప్రజా పిటిషన్లకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించనుంది.

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖకు సంబంధించిన ఏపీఐఐసీ భూవివాదాలు, గాజువాక అపారెల్ పార్క్, పునరావాస కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చ సాగనుంది. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఏ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన టిడిఆర్ ఆస్తులు, రోడ్డు విస్తరణ, భూసేకరణ పరిహారం అంశాలపై సమీక్ష ఉంటుంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ జాబితా, గృహ స్థలాల క్రమబద్ధీకరణ, నిషేధిత ఆస్తుల జాబితా నుంచి భూముల తొలగింపు అంశాలపై కూడా కమిటీ చర్చించనుంది.

అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ ఇన్వెస్ట్‌మెంట్ శాఖ పరిధిలో జెట్టి నిర్మాణం, జి.ఓ.ఎం.ఎస్. నెం.26 అమలు అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకోనుంది. కమిటీ సభ్యులు జూన్ 23 రాత్రి విశాఖపట్నం నుంచి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరి, జూన్ 24 ఉదయం అక్కడికి చేరుకుంటారు. ఈ మేరకు సెక్రటరీ జెనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర షెడ్యూల్ తో కూడిన ప్రకటన విడుదల చేశారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఉదయం 6 గంటల నుంచి ప్రారంభించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, రికార్డు గదులు, స్టోర్‌రూములు, సాధారణ వినియోగ ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలను విస్తృతంగా చేపట్టాలన్నారు.

జిల్లాలో 86 ప్రభుత్వ శాఖలకు చెందిన 4,456 మంది యూజర్లు కార్యక్రమంలో భాగస్వాములవుతున్న నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి వ్యక్తిగత పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వివరాలను తప్పనిసరిగా సాసా యాప్‌లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియను సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తమ పరిధిలోని కార్యాలయాల వివరాలు, నివేదికలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

18,573 మంది రైతుల ఖాతాల్లో

నేడు రూ.7,000 చొప్పున జమ

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల నిధుల విడుదల

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ (పీఎం కిసాన్) పథకం 23వ విడత, అన్నదాత సుఖీభవ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆర్థిక సాయాన్ని శనివారం రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నాయి.

విశాఖపట్నం జిల్లాలోని 18,573 మంది రైతు కుటుంబాలకు ఈ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుంది. ఒక్కో రైతు కుటుంబానికి మొత్తం రూ.7,000 చొప్పున అందజేయనున్నారు. ఇందులో పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5,000 చొప్పున డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.

ఈ సందర్భంగా జాతీయ స్థాయి కార్యక్రమాన్ని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3.45 గంటలకు నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో నిర్వహించనున్నారు.

అదే విధంగా జిల్లాలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలం బొని గ్రామంలోని కళ్యాణ మండపంలో, గాజువాక నియోజకవర్గంలో దువ్వాడ సమీపంలోని మంగళపాలెం గ్రామంలో, పెందుర్తి నియోజకవర్గంలో సబ్బవరంలో కార్యక్రమాలు జరగనున్నాయి. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై అవగాహన కల్పించడంతో పాటు పథకాల ప్రయోజనాలను వివరించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి కోరారు

ఈ నెల 30న గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డిగ్రీ పట్టాల ప్రదానం

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాల యం తొలి స్నాతకోత్సవాన్ని ఈ నెల 30న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ తెలిపారు. 2021 నుంచి 2026 విద్యా సంవత్సరాల మధ్య వివిధ కోర్సులు పూర్తి చేసిన సుమారు 400 మంది విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీ పట్టాలను ప్రదానం చేయనున్నారు. అలాగే ప్రతిభ కనబరిచిన సుమారు 15 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ చరిత్రలో తొలి స్నాతకోత్సవం అత్యంత కీలక ఘట్టమని పేర్కొన్న అధికారులు, కార్యక్రమ ఏర్పాట్లను ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, విశ్వవిద్యాలయ అధికారులు భద్రతా, ప్రోటోకాల్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

అమర్‌నాథ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

(7వ పేజీ తరువాయి)

పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మరోవైపు హోం మంత్రి అనితకు మహిళా సంఘాలు, వివిధ వర్గాల ప్రజల నుంచి మద్దతు పెరుగుతోంది. ప్రజా జీవితంలో ఉన్న మహిళా నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచిది కాదని, అలాంటి ధోరణిని అరికట్టాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్ జోక్యంతో ఈ వ్యవహారం రాజకీయ వివాదాన్ని దాటి చట్టపరమైన కోణంలోకి వెళ్లగా, గుడివాడ అమర్‌నాథ్ నోటీసులకు ఇచ్చే సమాధానం, తదుపరి పరిణామాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై కేసు

(7వ పేజీ తరువాయి)

చేసింది. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మహిళల గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను సహించబోమని కమిషన్ స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సీ కమిషన్ కూడా ఈ ఘటనపై స్పందించింది. హోం మంత్రిపై చేసిన వ్యాఖ్యలను పరిశీలించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శంకబ్రత బాగ్చి నేతృత్వం లోని విశాఖపట్నం పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

యువతిపై కత్తెర దాడి..

(7వ పేజీ తరువాయి)

విషయాలపై యువతితో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన యువకుడు కత్తెరతో యువతి మెడపై దాడి చేసినట్లు తెలుస్తోంది దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువతిని విశాఖ కింగ్ జార్జ్ ఆస్పత్రి (కేజీహెచ్)కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొన సాగిస్తున్నారు ఘటనపై సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి గల పూర్తి కారణాలు నిందితుడి పాత్రపై విచారణ కొనసాగు తోంది ఈ ఘటనతో దుగ్గ వానిపాలెం ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 20 వినతులు

ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు : చీఫ్ సిటీ ప్లానర్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో మొత్తం 20 వినతులు స్వీకరించినట్లు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకరరావు తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీలు, డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. స్వీకరించిన 20 వినతుల్లో మధురవాడ జోన్ నుంచి 5, ఈస్ట్ జోన్ నుంచి 6, నార్త్ జోన్ నుంచి 1, వెస్ట్ జోన్ నుంచి 1, పెందుర్తి జోన్ నుంచి 4, గాజువాక జోన్ నుంచి 3 వినతులు అందినట్లు తెలిపారు. అందిన ఫిర్యాదులు, అర్జీలపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్ణీత గడువులో స్పందించి పరిష్కరించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు, అర్జీలను ప్రతి శుక్రవారం నిర్వహించే టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో ప్రజలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

కారుమూరి సునీల్ అరెస్ట్

కక్షసాధింపు చర్యే: వైఎస్సార్‌సీపీ



విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి వేధించడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆరోపించారు. విశాఖలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మద్యం కేసు పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులను ఉద్దేశపూర్వకంగా ఇరికించే ప్రయత్నం జరుగుతోందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాలు పారదర్శకంగా జరిగాయని, అక్రమ మద్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కారుమూరి సునీల్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించిన ఆయన, ప్రభుత్వం కక్షపూరిత చర్యలను మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

vsp9:vsp9.qxd 19-06-2026 23:39 Page 1

పేద గిరిజన కుటుంబానికి సుబ్బారావు ఆర్థిక సాయం

దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ

పాడేరు,జూన్19, ప్రభాతవార్త:

కించూరు పంచాయతీ తోటగొంది గ్రామం నందు నిరుపేద కుటుంబానికి చెందిన జిలుగుల లక్ష్మయ్య కు చెందిన ఇల్లు వర్షాలు తాకిటికి పూర్తిగా కూలిపోయి నిరాదరణ కు గురయ్యారు.ఈ సమాచారం తీసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు హుటాహుటిన తోటగొంది గ్రామానికి వెళ్లి జిలుగుల లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుంబానికి ఇంటి నిర్మాణం కొరకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా బాధిత కుటుంబానికి చెందిన పిల్లలకు దుస్తులు మరియు దుప్పట్లు, నిత్యవసర సామాగ్రి అందజేసి సుబ్బారావు తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు తో పాటు పాడేరు మాజీ ఉప సర్పంచ్ రామ్ నాయుడు, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్,జిల్లా నెయ్యల సంఘం అధ్యక్షులు ఎర్రవరపు వెంకట అప్పారావు,సినీ విభాగం అసోసియేట్ డైరెక్టర్ కాపు మహేంద్ర, యూట్యూబ్ అండ్ సోషల్ మీడియా ప్రకాష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రధాని 12 ఏళ్ల సుపరిపాలనలో అభివృద్ధి- సంక్షేమంపై చిత్ర ప్రదర్శన

ప్రదర్శన ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా యువ మోర్చా, మైనారిటీ మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో విజయవంతంగా పూర్తయిన 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు దేశ పురోగతిని ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో ప్రత్యేక ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో శుక్రవారం నిర్వహించారు. జూన్ 19, 20, 2026 తేదీలలో నిర్వహిస్తున్న ఈ చిత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువయ్యాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరియు "12 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన" రాష్ట్ర కన్వీనర్ పెనుమాక రవికుమార్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు, సార్ పాడేరు అసెంబ్లీ ఇంచార్జి సల్లా రామకృష్ణ, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నందోలి ఉమా మహేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర, మాజీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్యకొండ బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కేజీయా రాణి తదితరులు పాల్గొన్నారు.ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలకు సంబంధించిన చిత్రాలు మరియు సమాచారాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.టీడీపీ పాడేరు ఇంచార్జి ఈశ్వరి, బొర్రా విజయరాణి విద్యార్థులు, మహిళలు, కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను సందర్శించారు. "సేవ, సుశాసన, గరీబ్ కళ్యాణ్" అనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయడమే ఈ ప్రదర్శన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక తెలిపారు.

వర్షంలోనూ అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి జోరు వర్షంలో కూడా ఆపకుండా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

అధినేత పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెడతా

జానపద కళలు- సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గంగులయ్య:

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన విశ్వాసాన్ని సడలనివ్వనని తన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆంధ్రప్రదేశ్ జానపద కళలు- సృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. ఇటీవల చైర్మన్ గంగులయ్య కు సేన గణం, జనసేన చేరికల కమిటీలో ఆ పార్టీ అధిష్టానం స్థానం కల్పించిన నేపథ్యంలో శుక్రవారం పాడేరు లోని తన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జనసేన జనసేన నిర్మాణానికి, పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా స్థానం కల్పించినందుకు గాను, రాష్ట్రస్థాయిలో పార్టీ నిర్మాణానికి తనను కూడా భాగస్వామ్యం చేసినందుకు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ వాణి ని వినిపించడంలోనూ , సేన గళంలోనూ తనను సభ్యులుగా చేసినందుకు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ ఏదైతే భావజాలంతో ప్రజల మనసును చూరగొన్నదో అదే భావజాలాన్ని, అదే సిద్ధాంతాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళి జన సైన్యాన్ని పెంచే దిశగా తాను కృషి చేస్తానని చెప్పారు. జనసేన మిగిలిన రాజకీయ పార్టీలకు విభిన్నమైనది, అధికారం కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం పనిచేసే పార్టీ అని తెలియజేసే విషయంలో ముందు వరుసలో ఉంటానని చెప్పుకొచ్చారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి జనసేన పార్టీ చేరికల కమిటీలో కూడా తనకు స్థానం కల్పించి గౌరవించినందుకు పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన ఏదైతే ఆదేశాలను జారీ చేస్తారో వాటిని తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ నిర్మాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా జన సైన్యాన్ని పెంచే క్రమానికి తాను కూడా సాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం, పార్టీ నిర్మాణం కోసం పార్టీ వాణిని వినిపించే విషయంలోనూ తాను అధినేతకు భావించి తనకే స్థానం ఇచ్చిన అధిష్టానం విశ్వాసాన్ని సడల నివ్వకుండా పవన్ కళ్యాణ్ భావజాలాన్ని విస్తృతంగా తీసుకెళ్లడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిల్లంగి పద్మ, మండల పార్టీ అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, జి.మాదుగుల మండల అధ్యక్షులు మసాడ భీమన్న, జనసేన సీనియర్ నాయకులు సీదరి రామ్మూర్తి , దిప్పలత, రేగం అప్పలకొండ బాబు, మాదల నాగేష్, మజ్జి నాగేష్, ముదువ మౌనిక, వెంకటేశ్వర్లు, రాంబాబు, సింగారపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

బాక్సైట్ తవ్వకాలపై కూటమి కన్ను

పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వర రాజు

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా జీ.కే వీధి మండలం జర్రెల పంచాయితీ గ్రామంలో నిన్న కొంతమంది అధికారులు అక్కడున్న మట్టి సేకరణ చేసి తరలిస్తున్న విషయం తెలుసుకుని స్థానిక ప్రజలు , వైఎస్ఆర్సిపి స్థానిక ప్రజా ప్రతినిధులు నిలదీశారు,ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతంలో పర్యటించి బహిరంగ సభలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తాం బాక్సైట్ జోలికి ఊసే ఎత్తం అని చెప్పి గిరిజన ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఈరోజు మూడు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కేంద్రంతో జతకలసి ఇక్కడున్న బాక్సైట్ ఖనిజాలు తవ్వడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు, జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి ఆనాడు చింతపల్లి వేదికగా బహిరంగ సభలో గిరిజన ప్రాంత ప్రజలకు మాట ఇస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే బాక్సైట్ కి వ్యతిరేకంగా జీవో నంబర్ 97 రద్దు చేసి గిరిజనుల పక్షపాతిగా నిలిస్తే, ఈరోజు కూటమి ప్రభుత్వం చంద్రబాబు అధికారం అడ్డం పెట్టుకొని గిరిజనుల కక్షపాతిగా నిలిచారని అన్నారు, అదే బాక్సైట్ జాలికొస్తే మాత్రం గిరిజన ప్రాంత ప్రజలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ప్రభుత్వంపై శాసన సభ్యులు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, కించురు మాజీ సర్పంచ్ వంతల రాంబాబు, సీనియర్ నాయకులు ముదిలి సత్యనారాయణ, సిరగం దశమూర్తి, పలసి రామారావు, రాజేష్, సోంబాబు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారు

డుంబ్రిగుడ, జూన్ 19 ప్రభాతవార్త:

సమాజంలో స్త్రీని ఎక్కడ గౌరవిస్తే అక్కడ దేవతలు పూజలు అందుకుంటారు అన్న సంస్కృతిని కాపాడుకుందాం అని స్థానిక ఎస్సై ఎల్ సురేష్ ఉద్బోదించారు. శుక్రవారం అరకు వారపు సంతలో మహిళా భద్రత మన అందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలను గౌరవించి వారి భద్రతకు తోడ్పాటునిద్దామని ఎస్సై సురేష్ పిలుపునిచ్చారు . మహిళల భద్రత మనందరి బాధ్యతగా తీసుకుని వారిని గౌరవించాలని, బాలికలను వేధించడం చట్టరిత్యా నేరమని, అటువంటి వ్యక్తులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. అనంతరం కిల్లోగుడ ప్రభుత్వ, గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సురేష్ సుచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కృష్ణకుమారి, సీడీపీవో ఎస్తేరురాణి, తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాదారులకు రుణాలు కల్పించాలని వినతి

డుంబ్రిగుడ, జూన్ 19 ప్రభాతవార్త:

కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరుతూ ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ సుబ్బారావు తెలిపారు. అల్లూరి జిల్లా మన్యంలో 11మండలాల్లో ఇప్పటికి శాశ్వత భూములు లేక వేలాది మంది గిరిజనులు కొండపోడు వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నారన్నారు. కొండపోడు పట్టాలు కలిగిన గిరిజన రైతులకు బ్యాంకులు రుణాలు కల్పించడం లేదని, కొండపోడు హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులకు సహకార బ్యాంకు ద్వారా సబ్సీడిపై రుణాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పీఏసీఎస్ అధ్యక్షులు వెంకటరమణ, రాము, బాబుజీరావు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్

పాడేరు, జూన్19, ప్రభాతవార్త;

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కు 54, రెవెన్యూ క్లినిక్ కు 45 మొత్తం 99 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ , పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, పాడేరు ఆర్డిఓ ఎమ్.భుజంగరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన అత్యవసర ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నియోజకవర్గాల పరిధిలో 4 మండలంలో ఒక వారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లా, మండల స్థాయి అధికారుల సమక్షంలో ఒక పిజిఆర్ఎస్ ను, మండల అధికారుల అధ్యక్షతన మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అధికారి మాత్రమే ఉండాలి, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి ఉండాలని ఆమె తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులలో అత్యధికంగా రెవెన్యూ కి 45, సర్వ శిక్ష అభియాన్ కు 08, విద్యా శాఖ, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ కి సంబందించిన త్రాగునీరు, విద్యుత్ , పౌర సరఫరాలు , పంచాయతీ రాజ్, పిఆర్ ఇంజనీరింగ్, ఎస్ఎంఐ, ఆర్ఓఎఫ్ఆర్,పెన్షన్, రోడ్లు భవనాలు, వైద్య శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి రమణారావు,ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్లు , తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ ఇంకా రాని ఉపాధ్యాయుడు

విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు

గూడెం కొత్తవీధి, జూన్ 19, (ప్రభాతవార్త):

గొందిపల్లి గ్రామంలో విద్యా సంవత్సరం ప్రారంభమై 10 రోజులు గడుస్తున్నా ఇంతవరకు పాఠశాలకు ఉపాధ్యాయుడు రాకపోవడం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడి తెరిచిన మొదటి రోజు నుంచే పిల్లలు ఉత్సాహంగా పాఠశాలకు వస్తున్నప్పటికీ, పాఠాలు చెప్పే నాథుడే కరువయ్యాడు. రోజూ పిల్లలు బడికి వచ్చి ఉపాధ్యాయుడి కోసం ఎదురుచూసి ఖాళీగా ఇంటికి తిరిగి వెళ్తున్నారు. దీనివల్ల విద్యార్థుల చదువు పాడవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, గొందిపల్లి పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్

గూడెం కొత్త వీధి,జూన్ 19,(ప్రభాతవార్త):

మండలం జీకేవీధి పంచాయతీ పరిధిలోని తీములబంధ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడి, బీఎల్వో వద్ద నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను పొందాలని సూచించారు. వాటిలో సరైన వివరాలను నమోదు చేసి, ప్రస్తుత ఫొటోలతో పాటు తిరిగి బీఎల్వోకు అందజేయాలని కోరారు. తద్వారా వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ సక్రమంగా పూర్తవుతుందని తెలిపారు.అలాగే అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలు సహకరించి పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్వో డేవిడ్, సూపర్వైజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్ వద్ద యోగా

అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త :

అరకులోయలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్ వద్ద నేడు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా అధికారులందరూ ఉదయం ఐదున్నర గంటలకే హాజరు కావలని ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా స్థాయి అధికారులందరూ ప్రభుత్వం సూచించిన నిర్దేశిత డ్రెస్ కోడ్‌తో ఈ యోగా కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అరకు, మాడగడ , పరిసర ప్రాంతాల ప్రజలు, గ్రామస్తులు, యువత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కలెక్టర్ కోరారు. యోగ నోడల్ అధికారి పిడి డ్వామా విద్యాసాగర్ ఆహ్వానం పలికారు.

అపరిశుభ్రతపై హాస్టల్ వార్డెన్లపై పీవో ఆగ్రహం

హుకుంపేట,జూన్, 19;ప్రభాత వార్త:

వసతి గృహాలలో వార్డెన్‌లు అపరిశుభ్రతగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ హెచ్చరించారు.హుకుంపేట మండలం బాకూరు పంచాయతీ బాకూరులో గల జి టి డబ్ల్యూ ఏ బాలురు మరియు బాలికల స్కూల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హాస్టల్ నిర్వహణలోని ఘోర వైఫల్యాలు, విద్యార్థులకు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్న ఉదంతాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహంలోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, అక్కడ నేలపై కుళ్ళిపోయి, పాడైపోయిన టమోటాలు, నాణ్యత లేని కూరగాయలను నిల్వ ఉంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పాడైపోయిన భాగాలను తీసేసి వండుతాం" అని సిబ్బంది చెప్పిన సమాధానంపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మండిపడ్డారు. ఇలాంటి కుళ్ళిన ఆహారాన్ని మీ స్వంత పిల్లలకు పెడతారా? అని సిబ్బందిని నిలదీశారు. ఇక్కడ చదువుకుంటూ హాస్టల్లో ఉంటున్న 90 మందికి పైగా విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. మరుసటి రోజున వచ్చినప్పుడు మరలా తనిఖీల్లో ఇలాంటివి గుర్తించిన, పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టినట్లు తెలిసిన సంబంధిత హెచ్ఎం వార్డెన్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్ర వాతావరణం, కూరగాయలు, ఆలుగడ్డలు, ఆనపకాయలను ఎలాంటి భద్రత లేకుండా నేలపైనే పడేసి ఉంచారు. గాలి వెలుతురు లేని గదుల్లో వీటిని ఉంచడం వల్ల కూరగాయలు మరింత త్వరగా కుళ్ళిపోతున్నాయని,విద్యుత్ ప్రమాదాలు, స్టోర్ రూమ్ గోడలపై విద్యుత్ మీటర్ల పక్కనే ప్రమాదకరంగా వైర్లు వేలాడుతున్నాయి. ఇది ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదానికి దారితీసేలా ఉందని, వీటిని వెంటనే రిపేర్ చేయించాలని ఆదేశించారు.కనీస సదుపాయాల లేకుండా విద్యార్థులు వరండాలో నేలపై కూర్చుని భోజనం చేస్తున్న పరిస్థితి చూచి చలించి పోయారు, తాగునీటి సౌకర్యాల వద్ద మరింత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని హాస్టల్ అధికారులను తెలిపారు. నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఇలాంటివి గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటుందని హెచ్చరించారు బాలబాలికలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, అధ్యాపకులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

24న పాడేరు డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ నెల 24వ తేదీ (బుధవారం) పాడేరులో భారీ "మెగా జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కంపెనీల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరులో ఈ నెల 24వ తేదీ బుధవారం. ఉదయం పది గంటల నుండి. మధ్యాహ్నం మూడు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పాల్గొంటున్న కంపెనీలు సుమారు 13 ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని,ఎంపిక విధానం నేరుగా వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, రెవిన్యూ డివిజనల్ అధికారి భుజంగరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జి. ప్రశాంత్ కుమార్, జిల్లా ఎన్సిసి మండల అధికారి జి గౌరీ శంకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాక్సైట్ రహస్య సర్వే పై సీఎం వెంటనే ప్రకటన చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త :

అల్లూరి జిల్లా , జికెవీధి మండలం జారెల ప్రాంతంలో రహస్య బాక్సైట్ సర్వే, ఆదివాసి ప్రజల హక్కులపై దాడి చేయడమేనని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస అన్నారు.అరకులోయ లో శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. గిరిజన సంఘం కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన నిరసన సభ వద్ద ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మాట్లాడుతూ జికెవీధి మండలం జారెల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా బాక్సైట్ నమూనాలు సేకరిస్తున్న విషయం తెలిసి స్థానిక ఆదివాసి ప్రజలు తీవ్ర భయభ్రాంతికి గురవుతున్నారన్నారు. ఇటీవల ఒక సర్వే బృందాన్ని స్థానికులు అడ్డుకోవడం జరిగిందని, ఇది కేవలం ఒక సంఘటన మాత్రమే కాదని, కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న చీకటి ఒప్పందాల ఫలితమని అన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా, ఆదివాసి హక్కుల చట్టం (పేసా), ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ (ఎఫ్ ఆర్ ఏ) వంటి రాజ్యాంగ హక్కులను ధిక్కరించి రహస్యంగా సర్వే చేపట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బాక్సైట్ ప్రాంతాల్లో జిల్లా అధికార యంత్రాంగం అక్రమ కార్యకలాపాలకు అనుమతులు ఇస్తున్నట్లు సమాచారం వెలుగులోకి వస్తోందని పేర్కొన్నారు. గ్రామసభల నిర్ణయాలను, ఆదివాసి మనోభావాలను పూర్తిగా విస్మరించడం దారుణమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే బాక్సైట్ రహస్య సర్వే అంశంపై స్పష్టమైన, అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జారెల, జీ కె వీధి మండలం ప్రాంతాల్లో జరుగుతున్న రహస్య బాక్సైట్ నమూనా సేకరణపై వెంటనే స్వతంత్ర విచారణ జరపాలన్నారు రహస్య సర్వే చేస్తున్న వారిపై ఎట్రా సిటీకేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రహస్య సర్వే నిర్వహిస్తున్న వారికి అనుమతించిన అధికారులను తక్షణమే బదిలీ చేయాలన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం అధికారులు పని చేయకుండా కార్పొరేట్ కంపెనీల కోసం ఆదివాసులకు వ్యతిరేకంగా జిల్లా అధికారులు పనిచేయడం ఆదివాసులకు ద్రోహం చేయడమేనని అన్నారు. 1బై 70 చట్టాన్ని అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంగించడం ప్రభుత్వానికి తగదన్నారు. ఆదివాసి ప్రజల భూములు, అడవులు, వనరులు వారి హక్కు. వీటిని కార్పొరేట్ లాభాల కోసం ధ్వంసం చేసే ప్రయత్నాలను ఆదివాసీ సమాజం సహించదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదివాసి ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మాన పడాల్, అరకు మండల కార్యదర్శి బుజ్జిబాబు, జిల్లా నాయకులు సూర్యనారాయణ, బాలయ్య, జగన్నాథం, గంగాధరం సోమల చిట్టిబాబు కిల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా తిప్పికొడతాం

జర్రెల పేసా గ్రామసభలో మాదిరి చంటిబాబు హెచ్చరిక

గూడెంకొత్తవీధి, జూన్ 19 (ప్రభాతవార్త):

మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో బాక్సైట్ తవ్వకా లకు వ్యతిరేకంగా నిర్వహించిన పేసా గ్రామసభ, అఖిలపక్ష సమావేశంలో నాయకులు గిరిజన హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. గిరిజనుల సహజ సంపదను దోచుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఆదివాసీ యువత ముందుండి పోరాడాలని, గిరిజన హక్కులు, చట్టాలు, సంపదను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పేసా గ్రామసభ తీర్మానం లేకుండా ఎక్కడా మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి వీల్లేదని, బాక్సైట్ నమూనాలు సేకరించేందుకు కూడా ఎవరికి అనుమతి లేదని స్పష్టం చేశారు. గ్రామసభ నిర్ణయాలను ఉల్లంఘించే చర్యలను గిరిజనులు సహించబోరని అన్నారు. పేసా మండల గౌరవ అధ్యక్షుడు గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని సెగ్మెంట్ల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి త్వరలోనే జర్రెలలో మరో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొన్నారు.

బ్యాంకులకు దీటుగా పోస్టాఫీసులు పనిచేయాలి

గూడెం కొత్తవీధి, జూన్ 19, (ప్రభాతవార్త):

స్థానిక మండల కార్యాలయ సమావేశ ప్రాంగణంలో గూడెం, సీలేరు, చింతపల్లి ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (బీపీఎంలు), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (ఏబీపీఎంలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి.దివాకర్ మూర్తి హాజరై పోస్టల్ శాఖ పనితీరు, సేవల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) కింద లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయిన వెంటనే వారికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పోస్టాఫీసులు కేవలం ఉత్తరాల పంపిణీ కేంద్రాలుగానే కాకుండా పూర్తి స్థాయి ఆర్థిక సేవా కేంద్రాలుగా మారాయని పేర్కొన్నారు. అందువల్ల బ్యాంకులకు సమానంగా సేవలందిస్తూ గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్పిఎల్ఐ), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి.ఎల్.ఐ) పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రజల్లో పోస్టాఫీస్ పొదుపు పథకాల వినియోగాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆర్డీ ,ఎస్.బీ,సుకన్య సమృద్ధి యోజన,టీడీ వంటి పథకాలలో ఎక్కువ సంఖ్యలో ఖాతాలు ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని చోట పోస్టాఫీసులు ప్రజలకు ఆర్థిక సేవల కేంద్రాలుగా నిలుస్తున్నాయని సమావేశంలో పేర్కొన్నారు. పోస్టాఫీసులు ఆధునిక బ్యాంకింగ్ సేవలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామంలో పోస్టల్ ఆర్థిక సేవలను విస్తరించి ప్రజలకు సులభమైన, నమ్మకమైన సేవలను అందించడమే ప్రధాన లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు.

ఎడ్లగెడ్డ వంతెనను ప్రారంభించిన విఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడు పాలెం ఎడ్లగెడ్డ వద్ద విఎంఆర్‌డిఏ 40 లక్షలతో నిర్మించిన వంతెనను విఎంఆర్డిఏ చైర్మన్ వెంకట ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, రాష్ట్ర రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు విఎంఆర్డిఏ కమిషనర్ తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారాయుడుపాలెం గ్రామం చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా కష్టాలు పడుతున్నామని, వర్షాలు వస్తే ఈ ఎడ్లగెడ్డ పైనుంచి నీరు ప్రవాహం తీవ్రంగా ఉంటుందని దీనివల్ల గతంలో ఒకరు చనిపోయారు అని కూడా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వంతెన నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, పిఎసిఎస్ చైర్మన్ గోపి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, లాలం సోమినాయుడు, లంకా ఉదయ్, బెజవాడ మణిబాబు, పి.శ్రీనివాసరావు, శ్రీను, కెఎస్ సతీష్, గణేష్, ఠాగూర్, లోవరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త

మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి విత్తనాలు, యూరియా ఎరువులు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని, నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5,000, ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద రూ.2,000, మొత్తంగా రూ.7,000 చొప్పున రైతుల ఖాతాల్లో ఈ నెల 20న జమ కానున్నాయని పేర్కొన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 22,202 మంది రైతు సోదరులకు రూ.14.47 కోట్ల ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు కొమ్మూరు ధనలక్ష్మి, కశింకోట మండల వ్యవసాయ అధికారులు స్వప్న, శ్రీ రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణం

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నవమి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కే హరినారాయణ, కే శివకేశవ ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ నవమి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో కళ్యాణం సందర్భంగా అమ్మవారిని అర్ధనారీశ్వరిగా అలంకరణ చేశారు. ఉత్సవ విగ్రహాలకు మంగళ స్నానాలు చేయించారు. అనంతరం ఆలయం వద్ద శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి కల్యాణం అశేష భక్తులతో ఘనంగా జరిగింది. ఈ కల్యాణంలో పెంటకోట వరాహ వెంకట సన్యాసినాయుడు శాంతి, యల్లపు నాయుడు అనుపమ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడి మాంబ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొణతాలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓ కాశి

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణను శుక్రవారం అనకాపల్లి మండల రెండో విద్యా శాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బీకేవీ విశ్వేశ్వరరావు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం, పట్టణ పరిధి లోని పాఠశాలలు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కొణతాల ఎంఈఓ కాశీని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం అర్హులందరికి వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులు ఎవరూ పథకం వర్తించ లేదని కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితులు తీసుకురావద్దన్నారు. అందుకు అవసరమైతే అధికారులతో కూడా తాను మాట్లాడతానన్నారు. సిబ్బందిలు పాల్గొన్నారు.

హోం మంత్రి అనితను కలిసిన రాజయ్యపేట కూటమి నాయకులు

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకార కూటమి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకార గ్రామాల కలగా ఉన్న బోయపాడు తీరంలో మంజూరైన మినీ జెట్టి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని హోం మంత్రిని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాజయ్యపేట మత్స్యకార గ్రామానికి మినీ జెట్టి మంజూరు చేసినందుకు హోం మంత్రి అనితకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మినీ జెట్టి నిర్మాణం పూర్తయితే స్థానిక మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అందువల్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన హోం మంత్రి అనిత ఈ నెల 22 నుంచి 25వ తేదీల మధ్య సంబంధిత శాఖ మంత్రితో సంప్రదించి మినీ జెట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కొండలరావు (బుజ్జి), ఐటీడీపీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు మడదా రాంబాబు, టీడీపీ నాయకులు చోడిపల్లి అప్పలరాజు, పిక్కి కొండ, పిక్కి తాతలు తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రి అనితను సత్కరించిన జనసేన నాయకులు

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ నాయకత్వంలో అనితమ్మకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. కలిసిన వారిలో జనసేన నాయకులు పూసల గణేష్, ఎంపిటిసి చంద్రరావుతో పాటు పలువురున్నారు.

ప్రతి ఓటు కీలకమే సర్ సర్వేలో తహశీల్దార్ వి.శ్రీనివాసరావు



గొలుగొండ జూన్ 19, ప్రభాతవార్త

ప్రస్తుతం మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటెన్సివ్ రివ్యూ ఎంతో కీలకమని ఈ సర్వేలో ప్రతి ఓటు కీలకంగా భావించి సర్వే నిర్వహించాలని తహశీల్దార్ వి శ్రీనివాసరావు అన్నారు. చీడిగుమ్మల నిర్వహిస్తున్న సర్ సర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2002 వాటర్ లిస్ట్ ఆధారం గా జరుగుతున్న ఈ సర్వేలో ప్రతి ఓటు కీలకంగా భావించి సర్వే నిర్వహించాలన్నారు. ఎక్కడ తప్పిదాలు దొర్లకుండా వాటర్ యొక్క వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా మంజూరైన పత్రాలను ప్రతి ఓటర్ కు చేర్చి వారి వివరాలను నమోదు చేసే దిశగా పత్రాలు జతపరిచి తిరిగి పొందాలన్నారు. ఈ సర్వే మరింత వేగంగా జరిగేందుకు మండలంలో 54 పోలింగ్ బూత్ లో నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. సర్వేలో మరణించిన ఓట్లు గుర్తించడం, ఓటర్ ధ్రువీకరణ పూర్తి చేయడం, అనర్హత ఓట్లు తొలగించడం, కొత్త ఓట్లు చేర్పడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ సిబ్బంది, వీఆర్ఓ శ్రీనివాసరావు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మంచి వినతులు స్వీకరించిన హోంమంత్రి అనిత

(నక్కపల్లి/అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

నక్కపల్లిలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన ఆమె, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఆమెతోపాటు నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

హాకీ క్రీడాకారిణి గీతాశ్రీని అభినందించిన శాప్ డైరెక్టర్, డిఎస్‌డిఓ

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ఇటీవల జపాన్ లో జరిగిన ఉమేన్స్ అండర్ 18 హాకీ ఆసియా కప్ పోటిల్లో భారత జట్టుకు ప్రాతి నిధ్యం వహించి జట్టుకు కాశీస్య పతకం సాధించిన నమ్మి గీతాశ్రీని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ పీవి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి పూజారి శైలజ,అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ

ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మారుమూల గ్రామానికి చెందిన బిడ్డ గీతాశ్రీ భవిష్యత్తులో అనేక విజయాలు పొందాలని ఆకాంక్షిస్తూ శాప్ డైరెక్టర్ బుచ్చి రాజు తమ సొంత నిధులు నుండి 50,000 రూపాయలు నగదును ప్రోత్సాహంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం గీతాశ్రీ అని, ఇటువంటి క్రీడాకారులు దేశానికీ చాలా అవుసరం అని ప్రపంచ స్థాయిలో మన క్రీడాకారిణి జపాన్‌లో రాణించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న సూరిబాబు, రాంబాబు లను అభినందిస్తున్నామని తెలిపారు. గీతాశ్రీకి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.జిల్లా స్పోర్ట్స్ అధికారులు, సీనియర్ క్రీడాకారులు గాజులు రామచంద్ర రావు, కేఎన్ వి సత్య నారాయణ, బియస్ హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్‌లు రమేష్, రహమాన్, రంజిత్, గీతాశ్రీ తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నేడు వైకాపాకి చెందిన బిఎల్ఏలకు శిక్షణ

నక్కపల్లి, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నక్కపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో మండలం ముఖ్య నాయకులకు, బిఎల్ఏలకు మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో బిఎల్ఎలకు, నాయకులకు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగే ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ

నక్కపల్లి, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభలో హోం మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదగా ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో సమకూర్చిన బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, ఉన్నతి, ఎస్సీ ఎస్టీలకు వడ్డీ లేని రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి, సీడ్ క్యాపిటల్ ఋణాలు మొత్తానికి 8251 గ్రూపులకు గాను,82,512 మంది డ్వాక్రా సంఘాలు సభ్యులు కి,746 కోట్ల రూపాయలు చెక్కు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు అందజేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతబాబు, నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, గింజలా లక్ష్మణ రావు, అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు ఉన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి :ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి జూన్ 19 : (ప్రభాత వార్త)

అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పరిపాలనా అంశాలపై సివిఏ పి.యు కార్యాలయం నందు శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలుపై మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చర్చించారు. మైనింగ్ గ్రామాల్లో సీఎస్ఆర్ నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు విద్యా సహాయం, పరిశుభ్రత కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. అలాగే ఎన్‌టీఆర్ ఆసుపత్రి--కిమ్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న వారాంత వైద్య స్క్రీనింగ్ పరీక్షలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసేందుకు మార్గదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) పనితీరును సమీక్షించి, పెండింగ్, పునఃప్రారంభమైన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడం తమ లక్ష్యమని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి

పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించేందుకు కృషి చేస్తున్నామని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొలతల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, విఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథంతో కలిసి అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన పార్క్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్‌ను అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్, ఆకర్షణీయమైన గ్రీనరీ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా సమగ్ర ప్రణాళికతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అనకాపల్లి పట్టణంలోని రావుగోపాలరావు కళా కేంద్రంను సందర్శించి, త్వరలో జరగనున్న ప్రారంభోత్సవానికి సంబంధించి పూర్తయిన పనులను పరిశీలించారు. కళా, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచే ఈ భవనాన్ని ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే ఎన్‌హెచ్-5 వైజాగ్ బైపాస్ రింగ్ సమీపంలో పార్కు అభివృద్ధికి అనుకూలమైన ప్రదేశాన్ని పరిశీలించి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, వినోద వనరులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డీఏ అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ వైభవవెంకటేశ్వర స్వామి వారి ఆలయ గర్భగుడిలోకి ఏసీ వితరణ

ఎస్.రాయవరం, జూన్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వైభవ్ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ గర్భగుడి లోనికి వాకపాడు గ్రామ వాస్తవ్యులు పిట్ల నాయుడు,నాగలక్ష్మి దంపతులు వీరి కుమారులు స్వామి, నాగేష్, కోడళ్ళు కరిష్మా, బిందు మనవళ్లు తనుశ్రీ, తనుశ్రీ నాయుడు పండితులు చక్రవర్తి చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా పండితులు చక్రవర్తి మాట్లాడుతూ వీరిని,వీరి కుటుంబాన్ని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామివారు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు ఇచ్చి కాపాడాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాడిశెట్టి సురేష్ భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రాజకీయాల్లో 'ఎంవిఆర్' ప్రభంజనం

రికార్డు టైంలో 10 వేల సభ్యత్వాలు

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

ఎలాంటి పదవులనూ ఆశించకుండా కేవలం ప్రజా సేవనే పరమావధిగా, భారతీయ జనతా పార్టీ బలోపేతమే ఏకైక లక్ష్యంగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) దూసుకుపోతున్నారు. ఆయన బిజెపి గూటికి చేరిన కొద్ది రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఎంవిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎందరో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఇప్పుడు ఆయన బాటలోనే నడుస్తున్నారు. ఎంవిఆర్ పార్టీలో చేరిన అతి తక్కువ కాలంలోనే ఊహించని రీతిలో సభ్యత్వ నమోదును పరుగులు పెట్టించారు. అత్యంత వేగంగా, రికార్డు స్థాయిలో సుమారు 10,000 మందికి పైగా బిజెపి సభ్యత్వాలను నమోదు చేయించి రికార్డు సృష్టించారు. ఆయనకున్న అపారమైన ప్రజాదరణ, జనంతో ఉన్న అనుబంధమే ఇంత తక్కువ టైంలో ఈ స్థాయి విజయానికి కారణమని రాజకీయ విశ్లేషకుల అంటున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలోని ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఒక కొండంత అండగా నిలుస్తోంది 'ఎంవి ఆర్' కార్యాలయం. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికీ ధైర్యాన్ని, భరోసాను కల్పించడం ఈ కార్యాలయం ప్రత్యేకత అంటూ అభిమానులు కితాబు ఇస్తున్నారు. ఎవరికైనా ఏదైనా కష్టం వచ్చినా, ఆపద సంభవించినా ఆ సమాచారం ఎం వి ఆర్ దృష్టికి వెళ్లడమే ఆలస్యం.. ఆయన తక్షణమే స్పందిస్తారు. స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించడమే కాకుండా, తన వంతుగా తోచిన ఆర్థిక, నైతిక సహాయాన్ని అందించి ఆదుకోవడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని ఆయన సన్నిహి తులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న తీర్థయాత్రల సదుపాయం, నేటికీ ఎక్కడా ఆపకుండా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఎంతో మంది పేదలు, వృద్ధులకు ఉచితంగా దైవదర్శనం కల్పిస్తూ వారి గుండెల్లో దేవుడిలా నిలుస్తున్నారని ఆయన శ్రేయోభిలాషులు చెప్పుకుంటున్నారు. ఏనాడూ ఏ పదవిని ఆశించకుండా, కేవలం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి బిజెపిని అట్టడుగు స్థాయి నుండి బలోపేతం చేయడమే ధ్యేయంగా ఎం వి ఆర్ ముందుకు సాగుతున్నారు. ఆడంబరాలకు పోకుండా, నిస్వార్థంగా ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్న ఎం వి ఆర్ లాంటి నాయకుడి వెనుక నడవడానికి జిల్లావ్యాప్తంగా ప్రజలు, బీజేపీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో పార్టీ మరిన్ని సంచలన విజయాలను నమోదు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఆయన బాటలకు మడుగులు ఒత్తుతూ, ఆయన మాటలకు ఊతమిస్తూ.. ఆయన వెంట ఉండేందుకు ఎంతోమంది తహతహ లాడుతున్నారు.

విపత్తు నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు..



ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో విపత్తు నిర్వహణపై ప్రత్యేక అవగాహన, కార్యక్రమాన్ని నిర్వహించారు. తాసిల్దార్ వరహాలరావు, ఇంచార్జ్ ఎంపీడీవో దీపికలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం, తుఫానులు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను వీలైనంత వరకు నివారించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏ విధంగా వ్యవహరించాలో వివరించారు. తుఫానుకు ముందస్తు హెచ్చరికలను గమనిస్తూ సురక్షిత ప్రాంతాలకు మారడం, తుఫాను సమయంలో ఇళ్లలోనే సురక్షితంగా ఉండటం, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండటం, తుఫాను తగ్గిన తర్వాత ప్రభుత్వ సూచనలు పాటించాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం. విపత్తుల సమయంలో చిక్కుకుపోయిన ప్రజలను సురక్షితంగా రక్షించడానికి ఉపయోగించే అత్యాధునిక రక్షణ పరికరాలను విపత్తు ప్రతిస్పందన దళం ఈ సందర్భంగా ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రమాదవశాత్తు ఎక్కడైనా మంటలు చెలరేగితే వాటిని ఎలా అదుపు చేయాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సిబ్బంది ప్రత్యక్షంగా (లైవ్ డెమో) చేసి చూపించారు. ప్రజల్లో విపత్తులపై పూర్తి అవగాహన కల్పించడమే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజలను చైతన్యపరచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ డిఆర్‌ఎఫ్ ఆర్ఐ టి రామకృష్ణ, ఆర్ఎస్ఐ టి జగదీశ్వర్ రావు, సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, విపత్తు నిర్వహణ దళ సిబ్బంది, కూటమి నాయకులు కర్రి శివ, కర్రీ ఝాన్సీ, గోపి, పాఠశాల విద్యార్థులు, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెత్త తొలగింపు

వార్త ప్రభావం

ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర..పరిశుభ్రత ఎక్కడ.. వార్త ప్రచురణ అవడంతో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది స్పందించి శుక్రవారం కార్యాలయ ఆవరణలో చెత్తను తొలగించి పరిశుభ్రతతో ఉంచారు. నిత్యం ఇలాగే ఉండేటట్లు చూస్తామని అధికారులు తెలిపారు.

ఎమ్మెల్యే విజయ్‌కుమార్ చొరవతో కొండకర్ల ఆవకు కొత్త వెలుగు

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా వేగంగా చర్యలు

అచ్చుతాపురం, జూన్ 19, ప్రభాతవార్త

అచ్చుతాపురం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ పర్యాటక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రకృతి అందాలకు నిలయమైన కొండకర్ల ఆవను రాష్ట్రస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు షికారును వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే విజయ్‌కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు పలువురు అధికారులు సందర్శించి బోటు షికారులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ సహజసిద్ధమైన అందాలతో విశాఖ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందే సామర్థ్యం కలిగిన ప్రాంత మన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభము చేయగా భవిష్యత్తులో మరిన్ని పర్యాటక సదుపాయాలు, వినోద కార్యక్రమాలు, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండకర్ల ఆవ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ కృషిని అభినందిస్తూ, కొండకర్ల ఆవను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చోడవరంలో రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీ ఉదయం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించనునట్టు ఎండిఓ బివిఎస్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లతోపాటు మండలంలో గల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆడపిల్లల భవిష్యత్తుకు 'సుకన్య సమృద్ధి' భరోసా

గాజువాక,జూన్ 19,(ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ప్రధాని మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ సూచనల మేరకు విమాననగర్‌లో జిల్లా ఓబీసీ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం 'జన్ కళ్యాణ్' శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింగరావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. విమాన నగర్ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుకన్య సమృద్ధి, సురక్ష బీమా పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు మహిళలు తమ కుమార్తెల పేరున పొదుపు ఖాతాలు తెరిచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కంటుబుక్క శ్రీనివాస్, పల్లి శ్రీనివాస్ నాయుడు, రోణంకి విజయ చంద్రుడు, నాదెండ్ల జ్యోతి, కిలపర్తి సత్యనారాయణ, పోస్ట్‌మాస్టర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

గాజువాక,జూన్ 19, (ప్రభాతవార్త)

కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరి పాలనలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిం చిందని బీజేపీ గాజువాక ఇంచార్జ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన 'ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి – ప్రజల ఆశీర్వాదం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సంస్థలు, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను కూటమి నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వం సాధించిన ప్రగతి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింగరావు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోంద న్నారు. లీగల్ సెల్ ఇంచార్జ్ విజయ్ కృష్ణ, కూటమి నాయకులు కృష్ణా రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైకాపా యాప్‌పై బూత్ ఏజెంట్లకు అవగాహన

గాజువాక,జూన్ 19,(ప్రభాతవార్త)

క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ప్రతి ఒక్కరూ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని వైకాపా కేంద్ర కార్యాలయ ప్రతినిధులు వెంకటేష్, ప్రసాద్ పిలుపు నిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఎనీటైమ్ ఆన్‌లైన్ యాప్'పై 68వ వార్డు బూత్ ఏజెంట్ల అవగాహన సమావేశం మిందిలోని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ నివాసంలో నిర్వహిం చారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులు యాప్‌లోని ముఖ్య ఫీచర్లు, క్షేత్రస్థాయిలో దానిని ఉపయో గించే విధానంపై ఏజెంట్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఇందులో సర్వే చేపట్టే పద్ధతులు, ఓటర్ల వివరాల నమోదు, యాప్ వినియోగంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. రానున్న రోజుల్లో ఈ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఏజెంట్లు తెలిపారు. సమావేశంలో 68వ వార్డు పరిధిలోని వైకాపా బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత విద్యా మిత్రా కిట్లు పంపిణీ

ఆరిలోవ, జూన్ 18, (ప్రభాతవార్త)

శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు ఉచిత విద్యా కిట్లును పెదగదిలి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కలిపిస్తూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామాగ్రిని 9 వార్డ్ ఇంచార్జ్ బుదుమూరు గోవింద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలలు పునః ప్రారంభించిన సందర్భంగా 1 నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బుక్స్, యూనిఫార్మ్స్, బెల్ట్, షూస్, బ్యాగ్స్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య అందరికి అందాలని సదుద్దేశంతో ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజు స్కూల్ కి బాధ్యతగా పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఐటీడీపీ అధ్యక్షులు బాదరు బాలరాజు, స్కూల్ సిబ్బంది సాయి కృష్ణ టీచర్, సింహాచలం మాస్టర్, అంగనవాడి టీచర్స్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ ఖాన్ శాస్త్రీయ పరిశోధన కథనాలకు అరుదైన గౌరవం

ఆరిలోవ జూన్ 18 (ప్రభాతవార్త)

ఈ ఏడాది సెప్టెంబర్‌లో జపాన్ లోని క్యోటో లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎస్ ఐ సి ఓ టి (ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రామ టాలజీ) ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ లో ప్రొఫెసర్ & హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన ఐదు శాస్త్రీయ పరిశోధన కథనాలు ఆమోదించి ఎస్ ఐ సి ఓ టి ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ లేఖలు పంపినట్లు డాక్టర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శాస్త్రీయ వ్యాసాలలో డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ నిర్వహించిన కొన్ని ప్రత్యేకమైన శస్త్ర చికిత్సల యొక్క క్లినికల్ ఫలితాలు ఉన్నాయి. వీటిలో మెనిస్కస్ టియర్స్ కోసం ఫాస్ట్ ఫిక్స్ పరికరాన్ని, ఏసీఎల్ పునర్నిర్మాణం కోసం ఆల్ల్రా బట్టన్ అండ్ బయోస్క్రూ ఇంప్లాంట్లను అమర్చుకున్న రోగులు ఉన్నారు. రోగులందరూ మంచి క్రియాత్మక పునర్నిర్మాణ సాధించారు. అపోలో హాస్పిటల్ యాజమానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉన్నత శిఖరాలకు చేర్చే ఆయుధం విద్య: గంటా

విశాఖపట్నం, జూన్ 18 (ప్రభాతవార్త)

ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువు ఒక్కటే బలమైన ఆయుధమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శు క్రవారం భీమిలి కేజీబీవీ సందర్శించిన ఆయన ఇం టర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్ లక్ష్యాన్ని హైస్కూల్ దశలోనే నిర్దేశించుకుని దానికి తగ్గట్టుగా శ్రమించాలన్నారు. వర్షపు చినుకులాంటి విద్యార్థులు అల్పస్థ లాంటి ఉత్తమ విద్యాసంస్థలు, టీచర్ల చెంతన చేరితే ముత్యాలుగా మారతారని చెప్పారు. కొత్త తరగతి గదులను త్వరలో ప్రారంభిస్తామని, ప్రహరీగోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంచి ఫలితాలు సాధించిన కేజీబీవీ టీచర్లకు, విద్యార్థినులకు గంటా అభినందనలు తెలియజేశారు. ఇంటర్ లో ఎక్కువ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినులు మాట్లాడుతూ భవిష్యత్ లో తాము జిల్లా కలెక్టర్, డాక్టర్ అవుతామన్నారు. విద్యార్థినులకు గంటా యూనిఫారాల షూ బ్యాగులు, పుస్తకాలు, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీడీ చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పి.రామారావు, ప్రిన్సిపాల్ గంగా భవాని, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, గాడు చిన్న కుమార్ లక్ష్మి, గోలగాని సరసింహ్, కనకాల అప్పలనాయుడు, చరకల రమణ, కె.రామానాయుడు, గోరే గుర్నాథ్, గరికిన ఎల్లాజీ, సీహెచ్. కుమార్ పాల్గొన్నారు.

90 మంది దివ్యాంగులకు పరికరాల అందజేత

భీమిలి భవిత కేంద్రంలో వివిధ రకాల వైకల్యాలతో బాధపడుతున్న 90 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వాకర్స్, బ్రెయిలీ కిట్లు, వినికిడి యంత్రాల వంటి పరికరాలు అందజేశారు. దివ్యాంగులను చూసి మనసు కలచివేసిందని గంటా పేర్కొంటూ.. టీచర్లు, తల్లిదండ్రులు వారికి విద్యా బుద్ధులు చెప్పే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రేమతో సాకాలని చెప్పారు.

షాదీఖానా ప్రారంభించిన గంటా

తగరపువలసలో రూ. 56 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన షాదీఖానాను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మైనారిటీలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ముస్లిం స్మశాన వాటిక సమస్యను స్థానిక ముస్లిం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

సీమన్ సురేష్ కుటుంబానికి రూ.10 కోట్ల పరిహారం ఇవ్వాలి

గాజువాక,జూన్ 19,(ప్రభాతవార్త)

అమెరికా సైనిక దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన సీమన్ పట్నాల సురేష్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని ఫార్వర్డ్ సీమన్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌యుఐ) డిమాండ్ చేసింది. అంతర్జాతీయ జలాల్లో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన సురేష్ భౌతికకాయం శుక్రవారం శ్రీహరిపురం శ్రీనివాసనగర్ లోని ఆయన నివాసానికి చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. యుద్ధంతో ఏమాత్రం సంబంధం లేని అమాయక భారతీయ సీమన్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి ద్వారా సమగ్ర విచారణ జరిపించి, అమెరికాపై ఒత్తిడి తెచ్చి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మృతుడి కుటుంబానికి రూ.10 కోట్ల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వడంతో పాటు పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు వి.ఎస్. పద్మరాజు, బి. జగన్, లక్ష్మణమూర్తి, పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి, బీమా పథకాలపై ప్రత్యేక అవగాహన

మాధవధార, జూన్ 19, (ప్రభాతవార్త)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస్ నాయుడు నాయకత్వంలో, ఓబీసీ జిల్లా అధ్య క్షులు రోణంకి విజయ చంద్రుడు సూచనలతో విశాఖ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి,బీమా పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.ఇందులో భాగంగా జూన్ 18వ తేదీ నుంచి ఎంవిపి కాలనీ, మధురవాడ,మర్రిపాలెం,విమాన్ నగర్ పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన మరియు వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ,నమోదు సేవలు అందించేందుకు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఉద్దేశమన్నారు.ఈ సందర్భంగా హెడ్ పోస్టాఫీస్ సూపరిండెంట్ ఎన్ వి ఎస్ ఎన్ రాజును కలిసి వినతి అందించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసి మోర్చా ప్రధాన కార్యదర్శి అదారి సతీష్ ఉన్నారు.

సకాలంలో పూర్తయిన పొట్నూరు గ్రామ కల్వర్టు నిర్మాణం

పద్మనాభం, జూన్ 19, (ప్రభాతవార్త)

మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో లక్షల రూపాయలతో నిర్మాణం తలపెట్టిన కల్వర్టును అధికారులు, కాంట్రాక్టర్ సకాలంలోనే వేగవంతంగా పూర్తి చేశారు. వర్షాకాలంలో గ్రామం ముందున్న ఊరిగెడ్డపై నీరు ప్రవహించడంతో రెండు మూడు రోజులు పాటు రాకపోకలు నిలిచిపోయేవి.ఈ విషయం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి స్థానిక టీడీపీ నాయకులు తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సుమారు ఏభై లక్షల రూపాయలు విడుదల చేసి నెల కిందట దీనిని నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.వర్షా కాలం ముంచుకు రావడంతో అధికారులు, కాంట్రాక్టర్ ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఈ కల్వర్టును పూర్తి చేశారు. దీంతో గ్రామ ప్రజల చిరకాల కల నెరవేరింది.

బిల్వోలు,బి ఎల్ ఎలు సమన్వయంతో ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయాలి

పద్మనాభం, జూన్19, (ప్రభాతవార్త)

మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను బిల్వోలు, బి ఎల్ ఎ లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తహశీల్దారు డి శైలజ కోరారు. శు క్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్ పై బిల్వోలకు, బి ఎల్ ఎ లకు శిక్షణ సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను తక్షణమే పంపిణీ చేయాలని అన్నారు. ఈ సర్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, రేవిడి, పొట్నూరు, రెడ్డిపల్లి, కోరాడ, గెడ్డపేట గ్రామాలలో సర్ ప్రక్రియ వెనుకబడిందని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరిగినా జిల్లా ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ బందారు చిన్నారావు, ఉప తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యుఎఫ్ఎస్ గ్రామ సభలపై విస్తృతంగా పర్యటించిన ఎండిఒ చిన్నారావు

పద్మనాభం, జూన్ 19, (ప్రభాతవార్త)

మండలంలో ఉన్న ఇరవై రెండు గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన యు ఎఫ్ ఎస్ డేటా సామాజిక గ్రామ సభలపై ఎంపిడిఒ బి.చిన్నారావుతో పాటు గ్రామాల ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు, డేటా జాబితా ప్రక్రియను వివరించారు. ఈ డేటా జాబితాను ప్రతి ఒక్కరు పరిశీలించి ఏమైనా తప్పులుంటే గ్రామ సభలలో ఫిర్యాదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఒలు బివి రమణ, రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

సురేశ్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు

గాజువాక,జూన్ 19,(ప్రభాతవార్త)

మెరైన్ చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ పార్థివ దేహం శ్రీహరిపురంలోని ఆయన నివాసానికి చేరుకుంది. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా గణబాబు (గణవెంకట రెడ్డి నాయుడు) సురేశ్ కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ దురదృష్టకర ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఎమ్మార్వో రమేశ్, మల్కాపురం పోలీసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

కూర్మన్నపాలెం గ్రామసభ డేటా పరిశీలన

గాజువాక,జూన్ 19,(ప్రభాతవార్త)

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్ళవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూర్మన్నపాలెం సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో తెదేపా నాయకుడు చదరం తులసీరామ్ పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది సేకరిం చిన గ్రామసభ డేటాను, ప్రజల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, మరిన్ని కొత్త పథకాలతో ప్రజల్లోకి దూసుకెళ్తోందని కొనియాడారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను సేకరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం కొంతమంది ఎదురుచూస్తున్నారని, ఆ సమస్యలను కూడా ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి

-జిల్లా కలెక్టర్‌కు ఏపీయూఎస్ వినతి

పీఎం పాలెం, జూన్ 19, (ప్రభాతవార్త)

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను కలిసి వినతిపత్రం అందించింది. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో విద్యా హక్కు చట్టాన్ని సవరించి 2010కు ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు తప్పనిసరి టెట్ అర్హత నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. టెట్ అర్హత నిబంధన కారణంగా ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, పదోన్నతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం ప్రతులను ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ద్వారా పంపించాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారికొండవెంకటయ్య శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్, కోశాధికారి కనకల సన్యాసినాయుడు, మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, జీవీఎంసీ నగర శాఖ అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ అప్పలనాయుడు, లగుడు అప్పారావు, తనుకు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం

యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి - పెందుర్తి పోలీసుల విజ్ఞప్తి

విశాఖపట్నం, జూన్ 19 (ప్రభాతవార్త)

విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపడు తున్న ప్రత్యేక చర్యలలో భాగంగా, పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరో విజయవం తమైన ఆపరేషన్ నిర్వహించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, ఎస్.ఐ. ఎస్.వి. భాస్కర రావుకి అందిన విశ్వసనీయ సమాచా రం ఆధారంగా, పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ముదులి రామా (26 సంవత్సరాలు) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న బ్యాగులో సుమారు 8.406 కిలోల గంజాయి గుర్తించారు. మత్తుపదార్థాల సమక్షంలో తనిఖీ నిర్వహించి సంబంధిత పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకొని, చట్టపరమైన విధివిధానాలు పాటిస్తూ నమూనాలు సేకరించడం జరి గింది. నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను కూడా దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసు కున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకొని సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పెందుర్తి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి కార్యకలాపాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజ శాంతి భద్రతలకు కూడా ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని కోరారు.

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి

కలెక్టర్‌కు ఆపస్ ప్రతినిధుల వినతి

ఆనందపురం, జూన్ 19, (ప్రభాతవార్త)

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మిన హాయింపు కల్పించాలని కోరు తూ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యా హక్కు చట్టం లో సవరణలు చేపట్టి 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరిన వారికి టెట్ పరీక్ష తప్పనిసరి నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వారి ఉద్యోగ భద్రత, పదోన్నతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ఎస్ఎం జాతీయ సంస్థ పిలుపు మేరకు ఈ విజ్ఞప్తిని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా ఈ వినతిపత్రం ప్రతులను ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారికొండవెంకటయ్య శ్రీనివాస్, కోశాధికారి కనకల సన్యాసినాయుడు, మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, జీవీఎంసీ నగర శాఖ అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ అప్పలనాయుడు, లగుడు అప్పారావు, తనుకు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూన్ 19, (ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్ లో పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శు క్రవారం ఆయన సౌత్ జోన్‌లో 27,39 వార్డులలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలను, నిర్మాణాలను సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. కమిషనర్ ముందుగా సౌత్ జోన్, వార్డు 27, దొండపర్తి ప్రాంతంలో కళ్యాణ మండపం నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని పరిశీలించారు. ఆ భవనం స్థానంలో కొత్తగా కళ్యాణ మండపం నిర్మించేందుకు చేపట్టిన ప్రతిపాదనలను మంజూరు చేసి త్వరితగతిన కళ్యాణమండపం నిర్మాణం పనులను పూర్తి చేయాలని కార్య నిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు ఆదేశించారు. అనంతరం 39 వ వార్డులో నిర్మాణం పూర్తయిన బాబూలాల్ జిమ్ బిల్డింగ్ ను పరిశీలించారు. వ్యాయామశాలను ఉపయోగించుకోవడానికి ఎంతమంది ప్రజలు వస్తున్నారని ఆరా తీస్తూ అక్కడున్న వ్యాయామ పరికరాలను పరిశీలించారు. వ్యాయామ శాలకు సంబంధించిన రెవెన్యూ జనరేషన్ కు కార్యచరణ చేపట్టాలని, అలాగే వ్యాయామశాలల పై మొదటి అంతస్తు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరు విజయకుమార్ ,సహాయక ఇంజనీర్ సమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీ చెన్న గురుమూర్తి, తండ్రి: సిహెచ్. కృష్ణారావు, డి.నెం. 20 47 1, వాన్ రెడ్డి వీధి, శివాజీనగర్, AVN కాలేజ్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం మహారాణిపేట బ్రాంచ్ నుండి శ్రీ చెన్న గురుమూర్తి గారు పొందిన లోన్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి ఈ తేదీ నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 6209619000006	రూ. 12,00,000/- తేది: 26-07-2016	రూ. 9,44,476.35/-	8.95%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వారి ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించబడి సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును పంపుచున్నాము. మీరు ఋణ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించడమైనది. 09-06-2026న వడ్డీతో కలిపి రూ.9,44,476.35 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుచున్నాము. లేనిచో సెక్షన్ 13(2) క్రింద సెక్షన్ 13(4) లోని అధికారాలను వినియోగించుకుంటాము. SARFAESI చట్టం సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు గురించి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాము. మా బ్యాంక్ వద్ద నుండి నోటీసు అందుకోకపోయినట్లయితే ఈ దినపత్రికలో ప్రచురించిన నోటీసును అందినట్లుగా భావించవలెను.

తనఖా / తాకట్టు ఉంచిన ఆస్తి యొక్క స్థిరాస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి

సెక్యూరిటీ: షెడ్యూల్ ఆస్తి: 200014116577: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వెంగళరావు పేట వార్డు, పోర్ట్ రెవెన్యూ, టి.ఎస్.నెం.895 లో మొత్తం విస్తీర్ణం 340 చదరపు గజాలు లేదా 284.28 చదరపు మీటర్లలో 290 చదరపు గజాలకు అవిభాజ్య మరియు నిర్ధిష్టపరచని 25 చదరపు గజాలు లేదా 20.90 చదరపు మీటర్ల విస్తీర్ణం వాటాతో "అది శ్రీ రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 600 చదరపు అడుగుల (కామన్ ఏరియాలు కలిపి) ఫ్లాట్ నెం. 201, డోర్ నెం. 20-47-1, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 10692, వాటర్ కనెక్షన్ అసెస్‌మెంట్ నెం. 8017, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 112101A300315303 కలిగిన ఫ్లాట్ నెం. 201. మొత్తం భూమి హద్దులు: తూర్పు: 5 అడుగుల రోడ్డు, దక్షిణం: పి. అప్పారావు, సిహెచ్. అమర్ ప్రకాష్ తదితరులు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, ఉత్తరం: ఎస్.నాగేశ్వరరావు, వెన్న చిన్నబ్బి, వద్దాది కుమారస్వామి మరియు బెల్లెం అయ్యలకు చెందిన ఆస్తి. కొలతలు: తూర్పు: 42.50 లేదా 12.95 మీ, దక్షిణం: 72.00 లేదా 21.94 మీ, పడమర: 43.00 లేదా 13.10 మీ, ఉత్తరం: 73.60 లేదా 22.40 మీ. మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 201 హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 202, పడమర: కామన్ వరండా, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ చెన్న గురుమూర్తి.

తేది: 12.06.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై తహశీల్దార్ ప్రతిస్పందన

గొలుగొండ జూన్ 19 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండలం నుండి జిల్లా కలెక్టర్కు అందిన ఫిర్యాదులపై తాహశీల్దార్ వి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలిం చారు. పాత మల్లంపేట, పోలవరం గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రతిస్పందిస్తూ పంట కాలవ తొలగింపు, కొనుగోలు చేసిన భూమి ప్రభుత్వ భూమిగా నమోదు కావడం ఈ రెండు ఫిర్యాదులపై పరిశీలించినట్లు తెలిపారు. పాత మల్లంపేట రెవిన్యూ పరిధిలో వీరయ్య చెరువుకు నీరు ప్రవహించే కాలువను రైతు తొలగించడంతో పీజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశారని ఈ ఫిర్యాదుపై పరిశీలించి చెరువుకి నీరు చేరేలా తొలగించామని అన్నారు. కొన్నేళ్లగా ప్రవహిస్తున్న కాలువను రైతు తొలగించి వేరే మార్గం ద్వారా చెరువుకు నీరు అందించేలా కాలవ ఏర్పాటు చేశాడని సరిహద్దు రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేయాలని సూచించినట్లు తెలి పారు. ఈ కాలం పూర్తిగా జిరాయితీలో ఉండడంతో రైతులు మధ్య సఖ్యతతోనే పంట కాలవ పునరుద్దరణ చేయాలని అన్నారు. తొలగించిన రైతు ఇందుకు అంగీకరించారని తెలిపారు. రైతు వద్ద నుండి పూర్తి హామీ పత్రాన్ని నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోలవరంలో 30 ఏళ్ల క్రితం ఒక వ్యక్తి 30 సెంట్లు భూమిని కొనుక్కోగా ఇటీవల నిర్వహించిన రిసర్వేలో పది సెంట్లు భూమి ప్రభుత్వం భూమిగా చూపిస్తుందని పరిశీలిం చాలంటూ పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదుపై పోలవరం గ్రామం వెళ్లి పరిశీలించగా అప్పట్లో ఇద్దరు రైతులు వద్దనుండి కొనుగోలు చేసినట్లు పత్రాలు ఉన్నాయన్నారు. అయితే అమ్మిన వ్యక్తులు ఇద్దరు మరణించారని, అప్పటినుంచి కొనుగోలు చేసిన భూమిలోనే రైతు సాగులో ఉంటున్నాడని అందులో ఒక ఇల్లు కూడా నిర్మాణం చేసుకున్నారన్నారు. పరిశీలించిన వివరాలన్నీ ఆర్డీవోకు నివేదిక ద్వారా సమర్పించారు.

నా పేట ప్రజలు, కూటమి నాయకత్వం ఉన్నంత సేపు నన్ను ఎవరు ఏం చేయలేరు..

పాయకరావుపేట అభివృద్ధే నా లక్ష్యం: హోంమంత్రి అనిత

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వం అండగా ఉన్నంత సేపు ఎవరు నన్నేమీ చేయలేరని వారి తాటాకు చప్పట్లకు భయపడే ప్రసక్తే లేదని నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ నడవడమే నా ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో శుక్రవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి మండలం దొడ్డిగల్లు జంక్షన్ నుంచి వేంపాడు టోల్ ప్లాజా వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అనంతరం భారతి కన్వెన్షన్లో నిర్వహించిన విజయోత్సవ సభలో హోంమంత్రి పాల్గొని ప్రసంగించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ స్టాల్స్ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత రెండేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాను 2013 వరకు ఒక సాధారణ ఉపాధ్యాయినిగా పనిచేశానని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. 2014-19 మధ్య ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, 2019-24 మధ్య ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని తెలిపారు. 2024 ఎన్నికల్లో పాయకరావుపేట ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 47 వేల మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదం వల్లే మంత్రి పదవి దక్కిందని, ఎక్కడికి వెళ్లినా నియోజకవర్గ అభివృద్దే తన ఆలోచన అని అన్నారు. రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని హోంమంత్రి వెల్లడించారు. పందూరు వంతెన పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే వంతెనను ప్రారంభిస్తామని తెలిపారు. సోమిదేపల్లి గ్రామంలో రూ.9 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతోందని, అణుకు గిరిజన గ్రామానికి రూ.3 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ యువతకు 20 వేల ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని కొనియాడుతూ, రైతుల త్యాగాలతోనే ఆ పరిశ్రమ సాధ్యమవుతుందని చెప్పారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, సీఎస్ఆర్ నిధులతో ఉపమాక చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారని తెలిపారు. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని హోంమంత్రి స్పష్టం చేశారు. విమర్శలకు భయపడేది లేదని, ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిస్తానని చెప్పారు. తన ధైర్యం పాయకరావుపేట ప్రజలు, రాష్ట్ర ప్రజలు, కూటమి నాయకత్వమేనని పేర్కొన్నారు. సభలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉమ్మడి విశాఖ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. అనకాపల్లి జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హోంమంత్రి అనిత ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని కొనియాడారు. ఆమె నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముందుగా రాష్ట్ర హోం మంత్రి అనితకు వెంకటేష్ నాయకత్వంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, పెట్ల లింగం నాయుడు, చించెలుపు పద్దు, యాల వరహాలు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి , వెలగ శ్రీను దార్ల కృష్ణ , గుర్రం రామకృష్ణ, దేవర సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటిరవి వర్మ,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, వినోద్ రాజు, వైబోయిన వెంకటరమణ, రమకుమారి, మునిషా బేగం, కురం దాసు నూకరాజు, నల్లపరాజు వెంకటరాజు,విలియం కేరి, వెలగ సుధాకర్, పేకేటి రాజారావు , కోసూరి శ్రీనివాసరావు,అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కురం దాసు అప్పలరాజు, పాము గణేష్ , గోసల చిన్న తాతారావు, శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, పేర్ల శ్రీను, పిక్కి గంగరాజు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు విజయోత్సవాలు కార్యక్రమం

పాయకరావుపేట జూన్ 19, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో చిన దొడ్డిగళ్ళు జంక్షన్ నుండి వేంపాడు టోల్గేట్ వరకు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని దగ్గరలోని టోల్గేట్ వద్ద గల భారతి కన్వెన్షన్ ఆల్ వరకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి విజయోత్సవ సభను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పేట పట్టణం నుండి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట మండల టిడిపి అధ్యక్షులు చంచలపు పద్దు పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, శ్రీరాంపురం పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కాల శ్రీను, నారపరెడ్డి పద్మ కూటమిపార్టీ నాయకులు కార్యకర్తలు పాయకరావుపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కేందుకే కారుమూరి సునీల్ను అరెస్ట్ చేశారు: గొర్ల నరసింహమూర్తి



ఎస్.రాయవరం,జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో బీసీలను అణగదొక్కేందుకు కారుమూరు సునీల్ అరెస్ట్ చేశారని ఇది దారుణం అని ఇటువంటి చర్యలు అధికార పార్టీ మానుకోవాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి అన్నారు. మండలంలో అడ్డరోడ్డు వైయస్సార్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో గొర్ల నరసింహమూర్తి మాట్లాడుతూ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరు సునీల్ ను అక్రమంగా అరెస్ట్ చేసి లేని కేసు సృష్టించి అన్యాయం గా వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలు మంచిది కాదన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి, ఎస్. రాయవరం వైస్ ఎంపీపీ అప్పన్న, పాయకరావుపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వియ్యపు వరహాలు , రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి లొడగల చంద్రరావు , చినతినేర్ల మాజీ సర్పంచ్ ముసలయ్య , నక్కపల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపాడులో అనధికార మద్యం బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

వేంపాడుకు చెందిన మహిళ అరెస్ట్ -10 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం

పాయకరావుపేట జూన్ 19 ప్రభాతవార్త

స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నక్కపల్లి మండలం వేంపాడులోని అనధికార మద్యం బెల్ట్ షాపులపై స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా బెల్టు ఝుళి పించారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కొన్ని గ్రామాలలో అనధికార వైన్ బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి అనధికార బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన ఒక మహిళను అదుపులోకి తీసుకుని ఆ సమయానికి ఆమె వద్ద ఉన్న 10 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని నిందితురాలని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసు తెలిపారు. ఈ దాడులలో తనతో పాటు స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ రావు, ఆ విభాగం కానిస్టేబుల్లు డి.నాగ శంకర్రావు,ఎస్. త్రివేణి సహా సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

రెండేళ్ల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే

చోడవరం జూన్ 19, ప్రభాతవార్త

ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన నేపథ్యంలో శుక్రవారం చోడవరంలో నియోజకవర్గస్థాయి విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు మాట్లాడుతూ..సంక్షేమ అభివృద్ధి సమన్వయంతో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో కూటమి ప్రభుత్వం నడిపిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, ఎన్నికల హామీలన్నీ నూటికి గూడు శాతం అమలు చేస్తుందని చెప్పారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే విజయోత్సవ సభల ప్రధాన లక్ష్యమన్నారు. ఒక చోడవరం నియోజకవర్గంలోనే గత రెండేళ్లలో వివిధ శాఖల నుండి 535 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్దాం... ప్రతిపక్షాన్ని పూర్తిగా తుడిచిపెడదాం అంటూ సభలో పిలుపునిచ్చారు. చోడవరం సీతారామ కళ్యాణమండపంలో ఈ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు,హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ వివిఎస్ఎన్ రాజు, బిజెపి జిల్లా నాయకులు,ఈర్ల శ్రీరామ్మూర్తి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందర్ప రమణమూర్తి నాలుగు మండలాల వివిధ హోదాల్లో గల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చేపలు వేటకు వెళ్లి బొంద్రుగూడ గెడ్డలో గల్లంతైన ఓ వ్యక్తి

గల్లంతైన వ్యక్తి కోసం నాటు పడవతో గాలించిన లభించని ఆచూకీ -జరిగిన ఘటనపై పోలీసులకు సమాచారం అందించమన్న కుటుంబ సభ్యులు

ముంచంగిపుట్టు, జూన్ 19 (ప్రభాతవార్త

మండలంలో గల జోలపుట్టు పంచాయతీ, బొంద్రుగూడ గ్రామానికి చెందిన నరంజి అద్దు (45) అనే వ్యక్తి బొంద్రుగూడ గెడ్డ బలిఘాట్ వద్ద చేపలు వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. గల్లంతైన అద్దు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 4గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులతో కలిసి చేపలు వేటకు వెళ్లడని, చేపల కొరకు వలలు వేస్తూ గెడ్డలో గల్లంతైయినట్లు తనతో వెళ్లినవారు తెలిపారు అన్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎంతసేపు గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదని, ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించామని, రెస్క్యూ టీం ను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కోరారు. గల్లంతైన వ్యక్తికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. జరిగిన ఘటనపై స్థానిక ఎస్సైకు వివరణ కోరగా పూర్తి విషయాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. అయితే ఈ విషయమై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

జర్రెల బాక్సైట్ తవ్వకాలపై కూటమి ప్రభుత్వానికి సంబంధం లేదు

బాక్సైట్ తవ్వకాలపై ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచనలు లేవన్న కూటమి నాయకులు -గిరిజన ప్రాంత అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

గూడెం కొత్తవీధి,జూన్ 19 (ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం జర్రెల గ్రామపం చాయతీ పరిధిలో ఇటీవల జరిగిన ఘటనకు కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని కూటమి పార్టీల నాయకులు స్పష్టం చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రైవేటు కంపెనీల పేర్లు చెప్పుకొని ప్రాంతంలోకి వచ్చి గందరగోళం సృష్టించారని, వారిని స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధిపైనే కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. బాక్సైట్ తవ్వకాలపై ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయడం లేదని, గిరిజన ప్రాంత ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం పాల్పడదని స్పష్టం చేశారు.గత ఐదేళ్లలో అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. ఒకవేళ బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన ప్రయత్నాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే, కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులంతా కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని నిలిపివేయ డానికి కృషి చేస్తామని తెలిపారు.గిరిజన ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను సమర్థించబోమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీరవెంకట్, టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్చితరావు, బీజేపీ నాయకుడు బోండ్ల చిరంజీవి, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జి కొయ్యం ఇమ్మానుయేల్, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి పాండురాజు, బీజేపీ నాయకుడు వేముల పాలు, టీడీపీ నాయకులు రీమల బుజ్జిబాబు, భూపతి, జనసేన నాయకులు వనపల ఈశ్వరరావు, పాంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా మొదటి దశలో 130 రుణ మేళాల నిర్వహణ

పాడేరు,జూన్19, ప్రభాతవార్త:

జిల్లా లో రైతులకు పెట్టుబడి సాయం అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా యూనియన్ బ్యాంక్ పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి.నిదాంతి తెలిపారు. శుక్రవారం పాడేరు మండలం మినుములూరు గ్రామ సచివాలయంలో జరిగిన రైతుల రుణమేల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో అర్హులైన రైతులందరికీ బ్యాంకుల ద్వారా అందించే రుణాలను అందుపుచ్చుకొని, ఈ వ్యవసాయ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వ్యవసాయ రుణ మేళా"లి కు రైతుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులందరికీ కలెక్టర్ తరుపున బ్యాంక్ అధికారులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రైతులకు బ్యాంకుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఒకే వేదికపై తక్కువ సమయంలోనే పత్రాలను పరిశీలించి రుణాలు మంజూరు చేయడం ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. తక్కువ వడ్డీకే రుణాలు .. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన పంట రుణాలను అతి తక్కువ వడ్డీకే, అంటే 7% వడ్డీతో (కేవలం 60 పైసలకే) మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకర్లే నేరుగా రైతుల వద్దకు వచ్చి సేవలు అందిస్తారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పంట రుణాలతో పాటు, ఆర్వోఎఫ్ఆర్ పట్టా కలిగిన రైతులకు, పశుసంవర్ధక మత్స్యకార రంగాల వారికి కూడా అతి తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, పశువర్ధక శాఖ అధికారి, ఎల్ డి ఎం, బ్యాంక్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జి వలస గ్రామం సందర్శించిన ఎస్పీ అమిత్ బర్దర్

హుకుంపేట,జూన్ 19,ప్రభాతవార్త

హుకుంపేట మండలం మజ్జి వలస గ్రామంలో ఎస్పీఅమిత్ బర్ధర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మజ్జి వలస గ్రామ ప్రజలతో సమావేశమై వారి యొక్క ప్రధానమైనటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామ ప్రజల యొక్క ప్రధానమైన గ్రామ సమస్యలు అయినటువంటి డ్రింకింగ్ వాటర్, ఆర్వో ప్లాంట్ మరియు వీధిలైట్లు సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం జరిగేలా చేస్తామని తెలిపినారు అలాగే బాల్య వివాహం జరిగితే దాని అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి యువత చెడు వ్యాసనాలకు అనగా గంజాయి, నాటు సారా, ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అలాగే మరి ముఖ్యంగా గంజాయి ,నాటు సారాకు బానిసై మీ బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని తెలియజేస్తూ అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. మజ్జి వలస ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాయ్స్ హైస్కూలలో సందర్శించి పదవ తరగతి పిల్లలకు విద్య బోధించి పిల్లలకు చదువు గురించి మనోధైర్యాన్ని ఇచ్చి పిల్లలు ఎవరు కూడా చెడు వ్యాసనులకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు అలాగే స్కూల్ పరిసరాలను తనిఖీ చేసి హాస్టల్ వంట రూమ్ మరియు స్టోర్ రూమ్ క్షుణ్ణంగా తనిఖీ చేసి పిల్లల యొక్క ఆరోగ్యం గురించి హాస్టల్ వార్డెన్కు, హెచ్ఎంకు కొన్ని సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరకు సీఐ ఎల్ హిమగిరి అనంతగిరి ఎస్సై కె శంకర్రావు, హుకుంపేట ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇవ్వండి

ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించిన ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, జూన్ 19, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబానికి కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇవ్వాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆ సంస్థ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సియ్యారి దొన్ను దొర ఆదేశించారు. అరకులోయ లోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. సింహాచలం డిపో పరిధిలో డిప్యూటీ సూపరింటెండెంట్ గా పనిచేసే వణుగు రామచంద్ర నాయుడు కుటుంబ సభ్యులు గ్రీవెన్స్ ని ఆశ్రయించారు. తమ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాలు ఇప్పించాలని దొన్ను దొరని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యానికి అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడిన వణుకు రామచంద్ర నాయుడు కొడుకుకి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించారు. దానికి ఆర్టీసీ యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితోపాటు కోనాపురం పంచాయతీ పివిటి జీ గ్రామంలోనూ, కొత్తూరు పంచాయతీ బూసిపాడు డంకిపుట్టు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించారు. గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజల సతమతమవుతున్నారని ఆ గ్రామస్తులు గ్రీవెన్స్ ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామ ప్రత్యేక అధికారితో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని అందజేయాలని ఆదేశించారు. వీటితోపాటు మరికొన్ని వ్యక్తిగత సామాజిక సమస్యలపై గ్రీవెన్స్ లో ప్రజలు విన్నవించారు. నూతన పెన్షన్లు మంజూరుకు కొందరు, గ్రామాల్లో సిసి రోడ్లు, తాగునీటి సమస్యతో పాటు కొత్తగా కొన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మరికొందరు ఈ గ్రీవెన్స్ ని ఆశ్రయించారు. వారి సమస్యకు పరిష్కారం చూపగలిగిన ఆర్థికపరమైన అంశాలతో కూడిన వాటికి సంబంధించిన శాఖలకు సిఫారసు చేసి పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యురాలు బేతాళ నీరజా లక్ష్మి కుమారి, మాజీ ఎంపీటీసీ కుమార్, మోహన్ దాస్ పాల్గొన్నారు.

పరిసరాల అపరిశుభ్రతే వ్యాధుల వ్యాప్తికి కారణం

మారుమూల కునుకూరు వైద్యశిబిరంలో రాజేంద్రపాలెం వైద్యాధికారి డా. జగదీష్

కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త

గ్రామాలలో జనావాసాల మధ్య పరిసరాల అపరి శుభ్రతే వ్యాధుల వ్యాప్తికి ప్రధాన కారణమని, కావున గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.జగదీష్ సూచించారు. శుక్రవారం బూదరాళ్ల పంచాయతీ కునుకూరు గ్రామంలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.జగదీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 50 మంది గిరిజనులు హాజరవడంతో వారందరికీ చికిత్స చేసి మందులు అందించారు. అటుపై వైద్యాధికారి గ్రామమంతా కలియతిరిగి, పరిసరాలను పరిశీలించి పశువుల పాక గ్రామం మధ్యలో ఉండడం గమనించి కొంచెం ఊరికి దూరంగా ఉంచుకుని బురద నీరు గ్రామ మధ్యలో ఉండకుండా చూసుకోవాలని, అలాగే నీటిని మరగపెట్టి త్రాగాలని జాగ్రత్తలు పాటించాలని. కోరారు.వచ్చే వర్షాకాలంలో కలరా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి నీటిని మరగపెట్టి త్రాగాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్. పి హెచ్ ఎన్ భాగ్యవతి, హెచ్.వి భూలోక హెల్త్ అసిస్టెంట్ రవి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి వరలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్ను కలిసిన కొయ్యూరు ఐటిడిపి నేతలు

కొయ్యూరు, జూన్ 19 ప్రభాతవార్త

మండల నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కె. ప్రసాద్ రావు ను మండల ఐటీడీపీ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎన్నాళ్ళ నుంచో పేరుకుపోయిన భూ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని ఐటీడీపి నేతలంతా తాసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఐటిడిపి మండల కోఆర్డినేటర్, ఎస్ టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ, ఐటిడిపి కార్యదర్శి కూడా సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కినిబెరి వరలక్ష్మి తదితరులు పుష్ప గుచ్చాలతో అందించి నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

బినామీ గిరిజనుల గుండెల్లో గుబులు

జెసి తాజా ఆదేశాలతో తమ ఉద్యోగ, ఆస్తి స్థితిగతుల భవితవ్యంపై ఆందోళన

కొయ్యూరు జూన్ 19 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని బినామీ గిరిజనుల వివరాలను తనకు త్వరితగతిన అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లను ఆదేశించడంతో బినామి గిరిజనుల గుండెల్లో గుబులు పట్టుకున్నట్టు కనిపిస్తోంది. కొంతమంది గిరిజనేతరులు స్థానిక గిరిజన మహిళలను వివాహం చేసుకొని, వారికి పుట్టిన సంతానానికి గిరిజన ధ్రువపత్రాలు పొందడంపై పూర్తి సమాచారం కావాలని ఆమె మండల తహసిల్దార్లను ఆదేశించినట్టు తెలియ వచ్చింది. దీనితో గిరిజన మహిళలను వివాహం చేసుకొని వారికి పుట్టిన సంతానానికి గిరిజన కుల దృపత్రాలు పొంది, వారి పేరిట ఉద్యోగాలు, సాగు భూములు, పలు ప్రభుత్వ పథకాలు పొందుతున్న బినామీ గిరిజనుల్లో ఆందోళన మొదలైనట్టు కనిపిస్తోంది. మరి బినామీ గిరిజనులను నియంత్రించే ఈ ప్రక్రియ ఎంతవరకు ముందుకు సాగుతుందో? లేదో? వేచి చూడాల్సిందే. అయితే గిరిజనేతరుల తండ్రులకు జన్మించినప్పటికీ, స్థానికంగా తల్లులైన గిరిజన మహిళల పెంపకంలోనే, గిరిజన సాంప్రదాయంలోనే పెరిగిన వారికి తప్పా, గిరిజనేతర కులాలకు చెందిన తండ్రుల పెంపకంలో పెరిగిన బినామీ గిరిజనులకు జేసీ నిర్ణయం మరింత ఆందోళనకు గురి చేస్తున్నట్టు కనిపిస్తోంది.

22న మధురవాడలో తాగునీటి సరఫరాకు అంతరాయం

-పైప్లైన్ మరమ్మత్తు పనుల నేపథ్యంలో జీవీఎంసీ ప్రకటన

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

మధురవాడ జోన్ పరిధిలోని 6వ వార్డుకు తాగునీటిని సరఫరా చేస్తున్న కొమ్మాది నీటి ట్యాంకు ప్రధాన పైప్లైన్కు మరమ్మత్తు పనులు చేపట్టనున్నందున ఈ నెల 22వ తేదీన పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. డ్రైన్ కల్వర్ట్ గుండా వెళ్తున్న 250 మిల్లీమీటర్ల వ్యాసం గల ప్రధాన పైప్లైన్ను భవిష్యత్తులో కలుషిత సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గంలో ఏర్పాటు చేయనున్నట్లు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ తెలిపారు. ఈ పనుల కారణంగా రిక్షా కాలనీ, వైభవ్నగర్, రేవళ్లపాలెం, బక్కన్నపాలెం, పీఎం పాలెం, లక్ష్మీవాణిపాలెం, అశోక్నగర్, ఎల్ఐజీ, ఎంఐజీ, ఆర్హెచ్ కాలనీ, కే-1, కే-2, కే-3, ఎం-1 హౌసింగ్ కాలనీలు, అమరావతి కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. అత్యవసర అవసరాల కోసం ఆయా ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి జీవీఎంసీ చింతన వ్యక్తం చేస్తూ, మరమ్మత్తు పనులకు సహకరించాలని కోరింది.

20skl13:20skl13.qxd 19-06-2026 22:27 Page 1

ప్రభుత్వ పాఠశాలలలో ఉద్యోగస్తుల పిల్లలు చేరిక

ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్, పంజా స్ట్రీట్ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతిలో నూతనంగా ఇచ్చా పురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ కాప్స్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కో అనిల్ కుమార్ తన కుమారుడును, అలాగే రాజపురం హైస్కూల్‌లో లెక్కల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కంచరాపు నాగరాజు తన కుమార్తెను 1వ తరగతిలో పంజా స్ట్రీట్ పాఠశాలలో జాయిన్ చేశారు. అలాగే ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న తేజేశ్వరరావు తన కుమారుడుని అదే పాఠశాలలో ప్రైవేటు కాన్వెంట్ నుండి ప్రభుత్వ పాఠశాలకు బదిలీ చేశారు. వీరిని ఎంఈవో, హెచఎం ఎస్.విశ్వనాథం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం, విద్యా మిత్ర కిట్లు మరియు ఇతర సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు అధికమవుతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించి, విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో వినతి

సీతంపేట, జూన్ 19 ప్రభాతవార్త :

పూతకవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పని చేస్తూ ఇటీవల సస్పెన్స్‌కు గురైన పిఈటి ఎస్.లక్ష్మి తన సస్పెన్షన్ ఎత్తి వేయాలని ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఐ టి డి ఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో పిఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెంట్స్‌కు 9 వినతులు వచ్చినట్లు పీవో తెలిపారు. కార్యక్రమంలో ఈ.రమాదేవి, డిడి అన్నదొర, పీహెచఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ పాలక నారాయడు, డిప్యూటీ డీఎంహెచఓ డాక్టర్ విజయపార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ఉమాపాలేశ్వర స్వామి కల్యాణం

సంతబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమా పాలేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. గ్రామ పురోహితులు ఆధ్వర్యంలో ప్రతి ఏటా అత్యంత వైవభంగా నిర్వహిస్తారు. ఆలయ కమిటీ సభ్యులు ముందు రోజు పాలేశ్వర స్వామి ఉత్సవమూర్తులను సంతబొమ్మాళి గ్రామంలో తిరువీధి నిర్వహించారు. శనివారం ఉదయం గణపతి పూజతో ప్రారంభమై, స్వామి వారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం నాగరాజు శర్మ ఉమా పాలేశ్వరుని కళ్యాణంను భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ స్వామి వారి కళ్యాణంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నగిరి పెంట, తెనిగీపెంట, అంట్లవరం, తాళ్లవలస గ్రామాల నుంచి భక్తులు ఎక్కువగా పాల్గొని తరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వందలాది మంది భక్తులు కోసం ప్రసాదం ఏర్పాటు చేశారు.

సొంత స్థలంలో ఇల్లు నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారు

సంతబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త :

ఇల్లు నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని మా స్థలంలో చెట్లును జెసిబితో తొలగించి అడిగితే దౌర్జన్యం చేస్తున్నారంటూ ఉమిలాడ గ్రామానికి చెందిన బాధితులు మైలపిల్లి ఓంకార్ అతని తల్లి లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలం ఉమిలాడ గ్రామ పెద్దలను కలిసి తమ గోడును వినిపించి అనంతరం విలేకరులతో తమ ఆవేదనను వెల్లబుచ్చారు. మా గ్రామం పక్కన ఉన్న పోలాకి మండలం గుప్పెడుపేట పంచాయితీ చిన్నకొరివిపేట గ్రామంలో పూర్వం నుంచి మాకు పూరిల్లు, సొంత ఆస్తులు ఉన్నాయి. మా తాతలు, తండ్రి అక్కడే నివాసముండగా కొన్నేళ్ల క్రితం పక్క గ్రామం ఉమిలాడ వచ్చి నివసిస్తున్నాము. చిన్నకొరివిపేటలో ఉన్న పురిల్లు కూలి పోవడంతో దాని స్థానంలో కొత్త ఇల్లు నిర్మాణం చేయడానికి ప్రయత్నించగా అధికార పార్టీ కార్యకర్తలు సురపతి నీలయ్య ,మెరుగు చిరంజీవి, పొన్నాడ లక్ష్మణరావు, సురపతి లక్ష్మణరావు, పొన్నాడ తాతారావు, కొమర జంగమయ్య, గుంటూ పోలరావు, చోడుపిల్లి దుర్గారావు లు అడ్డుకున్నారన్నారు. అంతటితో ఆగకుండా మాపైన దాడులు చేసి మా ఆస్తిలో ఉన్న చెట్లను జెసిపి సహాయంతో తొలగించి ట్రాక్టర్ సాయంతో ఇసుకను తరలించిపోయారన్నారు. ఇల్లు నిర్మాణం చేయడానికి వెళుతున్న ప్రతిసారి దౌర్జన్యం, దాడులు చేస్తున్నారని అన్నారు. అంతటితో ఆగకుండా టిడిపి కార్యకర్త సురపతి నీలయ్య ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడి చంపుతానని బెదిరించాలని తెలియజేశారు. దీంతో పోలాకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రోజులు గడిచిన కేసు నమోదు చేయలేదని చివరికి నా మీద బైండోవర్ నమోదు చేస్తామని అన్నారని వాపోయారు. దీంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

సబ్సిడీ వరి విత్తనాల పంపిణీ ప్రారంభం

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఖరీఫ్-2026 సీజన్‌కు అవసరమైన సబ్సిడీ వరి విత్తనాల పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగింది. మండలానికి ఎంటియు-1061 -449 క్వింటాళ్లు, ఎంటియు-1064 - 99 క్వింటాళ్లు, ఎంటియు-7029 - 23 క్వింటాళ్లు, ఎంటియు-1181 - 61 క్వింటాళ్లు, బిపిటి-5204 - 38 క్వింటాళ్లు మరియు ఎంటియు-1224 - 37 క్వింటాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం బెల్లుపడ, బీర్లంగి, బుర్జపాడు, ఈదుపురం, కేదారిపురం, కీర్తిపురం, కొఠారి, మండపల్లి, రత్తకన్న, తేలుకుంచి మరియు తులసిగాం, 11 రైతు సేవా క్లస్టర్ల కేంద్రాలో విత్తనాల పంపిణీ కొనసాగుతోంది. ఇప్పటివరకు మండలంలో 537 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు పంపిణీ చేయబడగా, మిగిలిన విత్తనాలు రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచబడ్డాయి. అర్హులైన రైతులు తమ ఆధార్ సంఖ్య, నమోదు చేసిన మొబైల్ నంబర్ వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి సబ్సిడీ విత్తనాలను పొందవచ్చు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తనాలు అందజేయబడుతున్నాయి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయని, విత్తనాల పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

ఖరీఫ్ వరి విత్తనాలు పంపిణీ

సంతకవిటి, జూన్ 19, ప్రభాతవార్త:

సంతకవిటి మండలం బొద్దూరులో ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులకు వరి విత్తనాలను రైతు సేవ కేంద్రం వద్ద శుక్రవారం రాజాం నియోజకవర్గం వాణిజ్య విభాగాల అధ్యక్షులు వొల్లూరు గణేష్ వ్యవసాయ సహాయకలు పంపిణీ చేశారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి కాలనీలో చేతి పంపు బోర్లు చుట్టూ నిర్మాణం

రాజాం, జూన్ 19, ప్రభాతవార్త:

రాజా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారి కాలనీ దగ్గరలో తోటపల్లి నిర్వహిత కాలనీ సమీపంలో ఉన్న చేతి పంపు బోరు, చుట్టూ ప్లాట్‌ఫారం లేని విషయాన్ని గుర్తించి ఈ చేతి పంపు బోరు చుట్టు ప్లాట్ ఫారం నిర్మాణం చేపట్టండి మహా ప్రభ అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురించగా స్థానిక మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు వెంటనే స్పందించి హుటాహుటిన ప్లాట్‌ఫారం నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే కాలనీలో ఉన్న మిగతా చేతి పంపు బోర్లు విషయంలో కూడా స్పందించి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ విధంగా చేతి పంపు బోర్లు చుట్టూ నిర్మాణాలు చేపట్టినందుకు గాను మున్సిపల్ కమిషనర్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి సభలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

కోటబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో శుక్రవారం జరిగిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ జిల్లా సభలో మండలానికి చెందిన పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు కరుడు పంచాయతీ చౌదరికొత్తూరుకు చెందిన తెలుగు దేశం పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి నాళ్ళ ఆదినారాయణ (చిన్ని) టెక్కలి నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షుడు జి.నర్సింగరావులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

పీకే పాలెం సముద్రతీరంలో ఘోర అగ్ని ప్రమాదం

-56 వలలు, ఒక మర బోటు దగ్ధం

కవిటి, జూన్ 19 ప్రభాతవార్త

బెజ్జిపుట్టుగ పంచాయతీ పెద్దకర్రివానిపాలెం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సముద్ర తీరంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 8 మంది మత్యకారులకు చెందిన 56 వలలు అలానే ఒక మర బోటు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. దీని విలువ సుమారు ఒక కోటి 50 లక్షల వరకు ఉంటుందని అంచనా. స్థానికుల కథనం మేరకు పెద్ద కర్రివానిపాలెం గ్రామానికి చెందిన సాగూరు వెంకటేశు, కర్రీ కృష్ణారావు, కర్రీ వేమన, కర్రీ గోపాలరావు, కర్రీ గణపతి, గండుపల్లి తిరుపతి తదితరి మత్స్యకారులకు చెందిన కట్టల వలలు, డిస్కో వలలు, చందా వలలు, బెత్తు వలలు, రౌండ్ వలలు తో పాటు గుంటుపల్లి బాబురావు చెందిన ఒక మర బోటుఅగ్నికి ఆహుతయ్యాయి. అలానే చేపల వేట చేసే సామాగ్రి కూడా అగ్నిలో కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న ఇచ్చాపురం అగ్నిమాపక సిబ్బందితోపాటు కవిటి ఎస్సై రవివర్మ, మెరైన్ సిబ్బందితో పాటు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియ రావలసి ఉంది. పూర్తిస్థాయి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. చేపల వేటకు ప్రధాన కారణమైన వలలు ఇతర సామాగ్రితో పాటు బాబురావుకు చెందిన మరబోటు అగ్నికి ఆహుతయ్యాయి. వారంతా బోరున విలపిస్తున్నారు. తన జీవనాధారం దెబ్బతిందని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. సంఘటన తెలిసిన వెంటనే స్థానిక మాజీ సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి కవిటి మండలం తెలుగుదేశం అధ్యక్షుడు పి. కృష్ణారావు ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ఓదార్చి పరామర్శించారు. అలానే శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు, నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, పెద్ద కర్రీవానిపాలెం సంద్రుతీరంలో గల ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ఓదార్చారు.

మత్స్యకార బాధితులను ఆదుకుంటాం : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

గురువారం అర్ధరాత్రి పెద్ద కర్రివానిపాలెం సముద్రతీరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇచ్చాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అభయం ఇచ్చారు. సంఘటనా స్థలంలో పరిశీలన చేసి బాధితులను ఓదార్చి పరామర్శించారు. ఈయనతో పాటు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, తిరుమలరావు కవిటి ఎస్సై రవివర్మ, ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో శ్రీనివాసరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు ప్రక్రియ వేగవంతం చేయండి : ఈఆర్వో

ఆమదాలవలస, జూన్ 19 (ప్రభాతవార్త) :

బిఎల్వోలు ఓటర్లు ప్రక్రియ వేగవంతం చేయాలని నియోజవర్గం ఎన్నికల నమోదు అధికారి ఎం.లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (సర్) ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఆముదాలవలస అసెంబ్లీ నియోజకవర్గం పరిధి మొత్తం 1,93,043 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 53,262 ఎన్యుమరేషన్ ఫార్మ్స్ (ఈ ఎఫ్ ఎస్) పంపిణీ చేయబడినవని తెలిపారు. ఇది మొత్తం ఓటర్లు లో 27.59 శాతం అయ్యిందని తెలిపారు. ఇంకా 1,39,781 పంపిణీ చేయవలసి ఉన్నదని, పంపిణీ చేయబడిన ఫారంలను సేకరించి డిజిటలైజన్స్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సర్ కు సహకరించాలని, స్వచ్ఛమైన ఖచ్చితమైన ఓటర్ జాబితా నిర్మాణం కోసం ప్రతి ఓటరు సహకారం అవసరమని ఎన్నికల నమోదు అధికారి లావణ్య కోరారు.

పిడుగుపాటుకు ఆవు మృతి.. రైతుకు తీవ్ర నష్టం

కవిటి, జూన్ 19 ప్రభాతవార్త:

మండలంలోని జగతి గ్రామానికి చెందిన రైతు పూడి వంశి మోహన్‌కు చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షం సమయంలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు తోట ప్రాంతంలో పడగా, తోటలో మేత మేస్తున్న ఆవు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న రైతు వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు, వెటర్నరీ వైద్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వైద్యులు ఆవును పరిశీలించి పిడుగుపాటు కారణంగానే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుని తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అరకు పార్లమెంట్ టీడీపీ మహిళా అధికార ప్రతినిధిగా ముగిది జయశ్రీ

వీరఘట్టం, జూన్ 19, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా పాలకొండ పట్టణానికి చెందిన ముగిది జయశ్రీని నియమిస్తూ టిడిపి పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి ప్రకటించారు. ఈమె కుటుంబానికి 1983 నుండి తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉంది. ఈమె భర్త ముగిది అప్పలనాయుడు డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఈయన గతంలో టిడిపి పార్టీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల వద్ద పీఏపీఎస్, ఓ ఎస్ డి గా కూడా విధులు నిర్వర్తించారు. సీనియర్ టిడిపి నాయకులుగా ప్రజా పరిపాలనపై పూర్తి అనుభవం, పట్టు ఉంది. జయశ్రీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీలో తనదైన శైలిలో చురుకైన పాత్రను పోషిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎంతో కీలకమైన పదవిని పార్టీ కట్టబెట్టింది. పార్లమెంటు స్థాయిలో పదవి లభించడం పట్ల ఇన్‌చార్జ్ భూదేవికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో తాను మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. ఆమెకు పదవి రావడం పట్ల టిడిపి పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, పట్టణ శాఖ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి తోపాటు పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు అభినందనలు తెలిపారు .

రేపు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలు

కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి

వీరఘట్టం, జూన్ 19 ప్రభాతవార్త

'యోగాంధ్ర' పిలుపులో భాగంగా ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రం పార్వతీపురంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు పార్వతీపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ప్రధాన యోగా ఉత్సవం జరగనుందని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని అన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, అది మన సంస్కృతి. మనకు అందించిన అమూల్యమైన ఆరోగ్యం వరమని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ యోగా వేడుకలలో భాగస్వాములై, ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రతిష్టాత్మకంగా యోగా కార్యక్రమంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పౌర సంఘాల ప్రతినిధులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహన తనిఖీలు

శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త:

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శుక్రవారం పాతపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు దర్యాప్తు పత్రాలు, పోలీసు సేవల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి సమీపంలో ఉన్న పాతపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయదారులు, వినియోగదారులపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వేగవంతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల దిశగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

శ్రీకాకుళం వార్త

సీఎంని కలిసిన ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ 19 (ప్రభాతవార్త):

ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. నాగావళి-వంశధార నదుల అనుసంధానానికి చేపట్టాల్సిన పనులపై ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రవికుమార్ వివరించారు. నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, సాగునీటి వనరుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

పి.పి.పి విధానం రద్దు చేయాలి : మున్సిపల్ కార్మికుల ధర్నా

పలాస, జూన్ 19 ప్రభాతవార్త:

మున్సిపాలిటీలో సేవలను పి.పి.పి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో ప్రైవేటీకరించేందుకు తీసుకొచ్చిన జీఓ నంబర్లు 975, 673లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలాస మున్సిపల్ కార్మికులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.వెంకటి, బి.కుర్మారావు మాట్లాడుతూ శాశ్వత పనుల్లో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయడం వల్ల కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలని, అలాగే 2018లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు అందజేశారు. 2011-12 సంవత్సరాలకు సంబంధించిన 20 నెలల పీఎఫ్ బకాయిలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, 2024లో జరిగిన ఏడు రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సి.హెచ్.మురుగన్, కె.ఈశ్వరరావు, అమర్, కె.బాలు, భాస్కర్, తిరుపతి, సావిత్రి, గులాబీ, భాను, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి చిన్న చేయూతనివ్వండి

కిడ్నీ ఆపరేషన్‌కు దాతలు ముందుకు రావాలని ప్రదీప్ వేడుకోలు

పాతపట్నం, జూన్ 19 ప్రభాతవార్త

ఏ తల్లిదండ్రుల కైనా వాళ్ల పిల్లల కంటే ఈ ప్రపంచంలో ఏది ఎక్కువ కాదు. వారికోసం ఆ తల్లిదండ్రులు ఏదైనా చేయాలనుకుంటారు.. కానీ ఆర్థిక పరిస్థితి సహకరించక తమలో తామే తల్లడిల్లుతుంటారు. మరి ఆ పిల్లల ఆరోగ్యానికి తీవ్రమైన సమస్య వస్తే, ఆ సమస్య ప్రాణం మీదికి వస్తోంటే ఆ తల్లిదండ్రుల పరిస్థితి నరకమే అవుతుంది. సరిగ్గా అలాంటి పరిస్థితే పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన బుటుకూరు ప్రదీప్ కీర్తి అనే ఓ నిరుపేద తెల్లదండ్రులకు వచ్చింది. చేసేది ఏమీ లేక వారు తమ చిన్నారి కూతురు కిరణ్మయిని బ్రతికించుకుందామని వాళ్లు శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. వారు మీ పాపకు కిడ్నీలో ఇన్ఫెక్షన్ ఉంది సర్జరీ చేయాలని చెప్పారు. అందుకు ప్రదీప్ అంత డబ్బు పెట్టే స్తోమత నాకు లేదు అనడంతో జేమ్స్ హాస్పిటల్ వారే సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఉపయోగించి సర్జరీ చేసి కిడ్నీలో స్టంట్ వేశారని తెలిపాడు. అయితే కొద్ది రోజులు బాగానే ఉన్నా మళ్ళీ సమస్య మొదటికే వచ్చిందని, ఇప్పుడు కిడ్నీని పూర్తిగా తొలగించాలని డాక్టర్లు చెబుతున్నట్టు ప్రదీప్ మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యాడు. మనసున్న దాతలు నా చిన్నారి కూతురు కిరణ్మయిని ఆదుకోవాలని కోరుతున్నాడు. కిరణ్మయి ఆపరేషన్‌కు 2.50 నుంచి 3 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని తెలిపాడు.

విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

రాజాం, జూన్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు ఎదు ర్కొంటున్న రైతాంగ సమస్యలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం విజయనగరం జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు, రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ పిలుపునిచ్చారు. విజయనగరంలో అమర్ భవన్ విలేకరుల సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజు మాట్లాడారు. పలు డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.భీముడు, పురం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కొద్దిపాటి గాలికే తెగిన విద్యుత్ వైరు

పలాసలో గంటలపాటు ప్రజల్లో ఆందోళన..!

పలాస, జూన్ 19 ప్రభాతవార్త

పలాస పట్టణంలోని సంజీవ్‌నగర్‌లో శుక్రవారం చోటు చేసుకున్న విద్యుత్ ప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. స్థానికుల కథనం ప్రకారం సంజీవ్‌నగర్‌లో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల మధ్య దూరం అధికంగా ఉండడంతో విద్యుత్ తీగలు చాలా కాలంగా కిందికి వేలాడుతూ వస్తున్నాయి. కొన్ని చోట్ల ఒక స్తంభం నుంచి మరో స్తంభం వరకు దాదాపు 150 మీటర్ల మేర గ్యాప్ ఉండటంతో తీగలపై ఒత్తిడి పెరిగిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వీచిన బలమైన గాలులకు ఒక విద్యుత్ వైరు తెగి నేరుగా రోడ్డుపై పడిపోయిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ వైరు రోడ్డుపై పడిన సమయంలో కరెంట్ సరఫరా నిలిపివేయకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు ఆ మార్గంలో సంచరించాల్సి ఉండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినప్పటికీ మొదట్లో ఎలాంటి స్పందన రాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పదవీ విరమణ పొందిన డీఆర్వోకు సన్మానం



కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త

ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ పొందిన డీఆరఓ తమరాల సీతారాం మూర్తికి ఆయన స్వగ్రామమైన మకరాంపురంలో గ్రామ పెద్దలు ఘన సన్మానం నిర్వహించారు. సీతారామ్మూర్తి స్వగృహంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి ఉన్నత ప్రభుత్వ అధికారిగా ఎదిగి, తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన సీతారామ్మూర్తి గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త

పలాస జిఆర్‌పి రైల్వే పరిధిలో సోంపేట-బారువ రైల్వే స్టేషన్ల మధ్య సుమారు 50 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి అప్‌లైన్‌లో వెళ్లే మార్గంలో రైలు ప్రమాదంలో మరణించడం జరిగినది. మృతుడు నలుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంటు కలిగి ఉన్నాడు. మృతదేహంను పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరిన్ని వివరాలకు పలాస జిఆర్‌పి రైల్వే స్టేషన్ కానిస్టేబుల్ వీ.సోమేశ్వరరావు 9492250069 నెంబర్‌కు సంప్రదించవలెను.

20-6Pg9th cheli 1.qxd:20-6Pg9th cheli 1.qxd 1/1/02 6:14 AM Page 1

ఫ్యాషన్ ఫ్యాషన్

బొమ్మలతో బడికి ఖుషీ.. ఖుషీ !

పిల్లలంటేనే బొమ్మలంటే చెవి కోసుకుంటారు. అవిచేతి కందితే వదలనే వదలరు వాటిని అక్కడే వదిలి వెళ్లాలన్నా వారికి మనస్కరించదు. ఒకవేళ బొమ్మలున్న బ్యాగ్ దొరికిందంటే వాటిని భుజన వేసుకుని స్కూలు కెళ్లొచ్చేస్తారు. కుక్కపిల్ల, సింహం, డైనోసార్ బొమ్మలకు నచ్చిన పేరు పెట్టుకుని పిల్లలు వాటితో ఆడుకుంటుంటారు.తీరా ప్లే స్కూల్‌కు బయలుదేరేటప్పుడు ఆ బొమ్మను వదల్లేరు. తమతోపాటు బడికి తీసుకెళ్లాలని మొండికేస్తారు. అలాంటివారి కోసమే ఈ యూనిమల్ విండో బ్యాక్ ప్యాక్. దీనికి ఓ వైపు స్ట్రాప్స్, రెండోవైపు మూడు నాలుగు బొమ్మలుంచేలా చిన్నన గదుల్లాంటి రంధ్రాలుంటాయి. నచ్చిన బొమ్మలను వీటిలో ఉంచితే చాలు. అవి కూడా తమతోనే ఉన్నాయనే భావన పిల్లల్లో ఉంటుంది. అలాగే ఆకాశం, నక్షత్రాలు, రాకెట్, అంతరిక్షం, వ్యోమగామిలాంటి డిజైన్లతో బ్యాక్‌ప్యాక్‌లొస్తున్నాయి. పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడమే కాదు. ఇవి సృజనాత్మకతనూ పెంచుతాయి.

అన్నీ అందులోనే ...

ఈ బ్యాక్ ప్యాక్‌కు చిన్నారులకు నచ్చే కుందేలు, కుక్కపిల్ల వంటి బొమ్మలను స్ట్రాప్‌తో అటాచ్ చేసే సౌకర్యం ఉంటుంది. దీంతోపాటు నీలి ఆకాశం, నక్షత్రాలు, ఇల్లు, తోట అంటూ పలురకాల ఊలు బొమ్మలూ బ్యాగుకు అతికించి ఉంటాయి. అలాగే డెనిమ్, శాటిన్ క్లాత్స్‌తో తయారవుతున్న కొన్ని బ్యాగులకు ఓవైపు బొమ్మను ఫిక్స్ చేయొచ్చు. దీనికోసం బెల్ట్‌లా స్ట్రాప్స్‌తో లేదా అరలాంటిది అటాచ్డ్‌గా ఉంటుంది. ఇందులో నచ్చిన బొమ్మను స్టఫ్ చేస్తే కదలకుండా కూర్చుంటుంది. ఉత్సాహంగా పరుగులు పెట్టి చటుక్కున కనిపించని పిల్లలను కనుసన్నల్లో ఉండేలా చేసే బ్యాగులు ఇప్పుడొస్తున్నాయి. చిన్నారి తగిలించుకున్న ఈ బ్యాగుకు 2వెనకవైపు అటాచ్డ్‌గా ఓ బెల్ట్ లేదా వైర్ ఉంటుంది. దీని రెండోకొనను పెద్దవాళ్లు తమ చేతికి తొడుక్కుంటే సరిపోతుంది.

ఇంట్లోనే 'బారామాసి' మధుర ఫల నివాసం !

సీజన్ ఏదైనా, కాలం ఏదైనా మీ ఇంటికొచ్చే అతిథి, అభ్యాగతులకు, మధుర ఫలాలు తినిపించాలనుకుంటున్నారా? అయితే ఏడాది పొడవునా కాపుకాసే మామిడి రకాలపై దృష్టి ఉంచండి. పెంచడమ తెలికే సంరక్షణా మీదే.

ప్రస్తుతం నాటిన ఏడాదికే కాపు మొదలై ఏడాది పొడవునా మామిడి ఫలాలను అందిస్తూ కాపుకాసే 'బారామాసి' మామిడి రకాలను పెంచేందుకు ఎంతో మంది మొగ్గు చూపుతున్నారు. బాల్కనీలు, డాబాలపై చిన్న కుండీల్లో సైతం ఇవి సులభంగా పెరుగుతూ, ఏడాది పొడవునా ఫలసాయాన్ని ఇస్తుండటంతో వీటికి ఆదరణ విశేషంగా పెరుగుతోంది. ఎక్కడో తోటల్లో పండే మధుర ఫలం ఇప్పుడు మన ఇంట్లో మన పెరట్లోనే పండుతుంది. సాధారణ బంగినపల్లి వంటి మామిడి ఫలాలకు తోటలే మంచి వాతావరణాన్నిస్తాయి. కానీ అతిఖరీదైన 'బారామాసి' అనే నిరం తరం కాపు కాసే మామిడి రకం మన ఇంట్లోనే పెంచుకునేందుకు వీలైనదిగా బాహ్య ప్రపంచానికి అందుబాటులోకి వచ్చింది. 'బారామాసి' అంటే హిందీలో పన్నెండు నెలలు అని అర్థం. ఏడాదిలో పలుమార్లు పూత పూసి కాయలు కాస్తాయి. ముఖ్యంగా అంటుకట్టిన హైబ్రిడ్ మొక్కలు పొట్టిగా ఉండి, కుండీల్లో పెంచడానికి అనువుగా ఉంటాయి. సాంప్రదాయ మామిడి రకాలు నాటిన తర్వాత ఫలసాయం ఇవ్వడానికి సుమారు 4 నుండి 5 ఏళ్ల సమయం పడితే, ఈ బారామాసి రకాలు కేవలం 9 నుండి 12 నెలల్లోనే పంటను చేతికి అందిస్తాయి. ప్రస్తుతం కాటిమెన్ (థాయ్‌లాండ్ రకం), ఎరుపు రంగుతో ఆకట్టుకునే హాంగ్ సియాంగ్ (రెడ్ డ్రాగన్), చీడపీడలను సమర్థవంతంగా తట్టుకునే దేశీయ రకమైన 'సదాబహార్' వంటివి విశేష ప్రాచుర్యం పొందాయి. ఈ మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి నీరు నిల్వ ఉండని సారవంతమైన మట్టి, ప్రతిరోజూ కనీసం 6 నుంచి 8 గంటల పాటు ప్రత్యేక్ష సూర్యరశ్మి, తీవ్రమైన చలి నుంచి రక్షణ అవసరం. 20 డిగ్రీల నుంచి 38 డిగ్రీల మధ్య ఉండే ఉష్ణోగ్రతలు వీటికి అత్యంత అనుకూలం. ఈ 'బారామాసి' పండ్లు కమ్మని తీపి, స్వల్పమైన పులుపు కలయికతో ఎంతో రుచికరంగా ఉంటాయి. పీచు లేకుండా, ఆకర్షణీయమైన బంగారు పసుపు రంగు గుజ్జుతో ఉండే ఈ పండ్లు వినియోగదారులు బాగా ఇష్టపడుతున్నారు. తమ బాల్కనీలు, మిద్దె తోటల్లోనే మధుర రసాలు పెంచుకోగలగడం మహత్తర అవకాశం!

ఆరోగ్య భాగ్యం

రుమాటిక్ ఫీవర్

ఇది దేహ రక్షణ వ్యవస్థకు సంక్రమించే అనారోగ్యాలలో అతి ముఖ్యమైనదీ. దీన్నే కీళ్లవాత జ్వరం, ఆటోఇమ్యూన్‌డిసీజ్ అని అంటారు. ఇది శరీరంలో కనెక్టివ్ కణజాలం వున్న కీళ్ళు, చర్మం, గుండె, రక్తనాళాలు, నర్వస్ సిస్టమ్, మెదడును ఎఫెక్ట్ చేసే కాంప్లెక్స్ డిసీజ్. దీన్ని 5వ శతాబ్దంలో హిపోక్రాటిస్ గుర్తించడమైనది. ఇది 5-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే కీళ్ళవాత జ్వరం. ప్రతి సంవత్సరం 325,000 మంది పిల్లల్లో సంభవిస్తుంది. ప్రస్తుతం 33.4 మిలియన్ మందికి రుమాటిక్ గుండె జబ్బులున్నాయి. స్ట్రెప్టోకాకస్ గ్రూప్‌కి చెందిన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ (జిఎఎస్) వల్ల పిల్లల్లో స్ట్రెప్ త్రోట్ (గొంతు నొప్పి), స్కార్లెట్ ఫీవర్, ఇంపెటైగో, సెల్యులైటిస్ వంటి చర్మవ్యాధులు వస్తాయి. దీన్నే స్ట్రెప్ బాక్టీరియా అంటారు. గొంతులో, చర్మంలో వచ్చే స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సరిగా చికిత్స చేయకపోవడం వల్ల, అసలు చికిత్స చేయించుకోక పోవడం వల్ల పిల్లలకి దాపురించే ఉపనరదవ వ్యాధే రుమాటిక్ ఫీవర్. ఇది 1% బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే కాంప్లికేషన్. ఇది స్ట్రెప్ బాక్టీరియా ఆటో ఇమ్యూన్ రియాక్షన్ ఇది ఒక వ్యక్తి యొక్క రోగ నిరోధక ప్రతిస్పందన కారణంగా ఉంటుంది. ఇది పెద్దవారిలోరాదు. ఇది అంటూ వ్యాధి కాదు.కాని స్కార్లెట్ ఫీవర్ గొంతునొప్పి అంటు వ్యాధులు ఇవి దగ్గడం, తుమ్మడం వల్ల, శ్వాస ద్వారా, రోగికి సన్నిహితంగా ఉన్నప్పుడు వస్తుంది.

వ్యాధి లక్షణాలు : ఇన్ఫెక్షన్ సోకిన 1-5 వారాల తర్వాత వ్యాది లక్షణాలు కన్పిస్తాయి. 100-163 ఎఫ్ వరకు ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. మోకాళ్ళు, మడమలు, మోచేయి, మణికట్టు వంటి పెద్ద కీళ్ళు ఎర్రగా వాచి, ముట్టుకున్న నొప్పిగా, వెచ్చగా ఉంటాయి. ఏ పాటి తాకిడి కూడా భరించలేరు. ఒక కీలు వాచి, దాని వాపు తగ్గిపోయి రెండవ కీలులో బాధ మొదలవుతుంది. దీన్నే ఫ్లిట్టింగ్ ఆర్థ్రయిటిస్ అంటారు. దద్దుర్లు, నిస్సత్తువ, అలసట, ముక్కు నుండి రక్తం కావడం, మోకాలు, మోచేతులు, వెన్నముక ప్రాంతంలోని చర్మం క్రింద చిన్న చిన్న నొప్పి లేనట్టి బుడిపెలుంటాయి.

తలనొప్పి, ఎర్రగా ఉబ్బి నట్లుండే టాన్సిల్స్ వాపు ఉంటుంది. అషిలిపై ఎర్రటి రాష్ ఉంటుంది. మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, వికారం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, కాళ్ళు, ముఖంలో అసంకల్పిత కదలికలు, జర్క్స్ ఉంటాయి. దీన్నే స్వీడన్‌హామ్ కొరియా అని అంటారు. కొంత మందిలో ఉన్నట్టుండి నవ్వడం, ఏడ్వడం వంటి బిహేవియర్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. ఈ లక్షణాలు ఎకునకవగా అక్యూట్ రూమాటిక్ ఫీవర్‌లో ఉంటాయి. ఛాతీలో నొప్పి, పడుకున్న శ్వాస తీసుకోలేకపోవడం, అబ్‌నార్మల్ హార్ట్ బీట్స్, అబ్‌నార్మల్ రిథమ్స్, గుండె దడ, మర్‌మర్స్, గుండె కవాటలోపాలుంటాయి. రుమాటిక్ గుండె జబ్బులు. రుమాటిక్ ఫీవర్ ఒకసారి కాని, కంటిన్యూగాక 5-10 సంవత్సరాలు వచ్చినపుడు గుండె, రక్తనాళాలు దెబ్బతినడం 25-40 సంవత్సరాలున్న పెద్ద వారిలో కన్పించడం వల్ల దీన్ని రూమాటిక్ హార్ట్ డిసీజ్ అని అంటారు.

డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

అసలైన భక్తి

ధర్మనిష్ఠ, దానధర్మాలు, అతిథి సత్కారాలకు పెట్టింది పేరుగా జీవించేవాడో భక్తుడు. ఓ రోజు రాత్రి కుటుంబసభ్యులు, పనివారు కూడా నిద్రపోయాక తలుపు చప్పుడైంది. అతడెళ్లి తలుపు తీస్తే ఓ వృద్ధుడు- అన్నం తిని వారమైంది అన్నాడు దీనంగా. హృదయం ద్రవించి, అయ్యా! భగవంతుడి తరఫున నా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించు అన్నాడు. వృద్ధుడు భిక్ష ఆరగించి 'అన్నం పెట్టిన మీకు కృతజ్ఞతలు. కానీ భగవంతుడి ప్రస్తావన ఎందుకు మధ్యలో? ఆయనపై నాకు నమ్మకం లేదు అన్నాడు. అది విని భక్తుడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాత్మ ఉనికిని ప్రశ్నిస్తాడేంటని బాధపడ్డాడు. వృద్ధుడు అంతటితో ఆగకుండా కనిపిం చని ఆ దేవుణ్ణి నమ్మడం వృథా! అంటూ ఎద్దేవా చేశాడు. దాంతో భక్తుడు ఆగ్రహించి..అతడి ముందున్న పళ్లెం లాక్కుని బయటకు గెంటేశాడు. ఆ రాత్రి కలలో దైవం కనిపించి ఆకలి తీరకుండానే ఆ వృద్ధుణ్ణి గెంటేశావేం నాయనా? అన్నాడు. అది విన్న పరమాత్మ 'నాయనా! ఏళ్ల తరబడి అతను నా ఉనికిని సందేహిస్తూ, నిందిస్తున్నా.. భరిస్తూనే ఉన్నాను. అతడి అవసరాలు తీరుస్తూనే ఉన్నాను. నాస్తికుల్నీ ఆదరించే స్వామి అవ్యాజ ప్రేమ ఆ భక్తుణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. ★

కూరగాయలు పాడవకుండా !

అప్పటికప్పుడు తాజాగా కూరగాయల్ని కోసుకొచ్చి వండే రోజులు కావివి. కనీసం మార్కెట్ నుంచి కూడా ఏ రోజుకారోజు తెచ్చుకోలేం. అందుకే, వారానికోసారి మార్కెట్ నుంచి కొనుక్కురావడం, ఒక రోజు ముందే కట్ చేసుకుని బాక్సుల్లో సర్దుకోవడం వంటి పనులు ఇప్పుడు అందరి జీవితాల్లోనూ ఓ భాగం అయిపోయాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భద్రపరచడమే ఓ పెద్ద సవాల్. వీటిని ముక్కల్లా కత్తిరించి స్టోర్ చేసినా, నేరుగా కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నా తేమ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వాటిల్లో నీరూరి పాడయిపోతుంటాయి. మీకూ ఇలాంటి అనుభవముందా అయితే ఈ సారి ఇందుకోసం డ్రెయిన్ స్టోరేజ్ బాక్సుల్ని ఎంచుకోండి. రకరకాల పరిమాణాల్లో తొరుకుతున్నాయి. ఈ బాక్సుల్లో ఉండే జాలీ నుంచి నీళ్ల అడుగుకి చేరడం వల్ల కూరగాయలూ, పండ్లూ ఏ మాత్రం పాడవ్వవు. ★

తెర

#NN5 హ్యూమరస్ క్రియేటివ్ పోస్టర్ ద్వారా అనౌన్స్‌మెంట్

రైజింగ్ యంగ్ స్టార్ నార్నే నితిన్ 'మ్యాడ్', 'ఆయ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. 'జూనియర్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రాధా కృష్ణతో సరికొత్త రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ కోసం జతకట్టారు. వివి5 చిత్రాన్ని ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. నార్నే నితిన్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ వినూత్నంగా ఆకట్టుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్ పోస్టు తరహాలో డిజైన్ చేసిన ఈ పోస్టర్ యూత్‌ఫుల్ రొమాంటిక్ వైబ్‌ను అందిస్తోంది. నీలాకాశం నేపథ్యంగా ఓ భవనం అంచున టీషర్ట్, జీన్స్, స్నీకర్స్‌లో కూల్‌గా కూర్చున్న నార్నే నితిన్ కనిపిస్తుండగా, ఎరుపు రంగు డ్రెస్‌లో ఉన్న ఓ యువతి పోస్టులోని హార్ట్ ఐకాన్‌ను ట్యాప్ చేయబోతున్నట్లు చూపించారు."ఆకాశంలో ఉంటుంది మూన్... నువ్వే నా లైఫ్‌కి క్వీన్..." అనే ఫన్నీ లైన్‌తో పాటు వేలాది లైక్స్, కామెంట్స్, ట్రెండీ హ్యాష్‌ట్యాగ్స్ పోస్టర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతేకాకుండా నార్నే నితిన్ బావ, యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఈ పోస్టును లైక్ చేసినట్లు చూపించడం అభిమానులను మరింత ఆకట్టుకుంటోంది. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందనున్న ఈ చిత్రం ప్రేక్షకులకు పూర్తి స్థాయి వినోదాన్ని అందించబోతోంది. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. శివ కామేశ్ డి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. శరణ్య పొట్ల, అజయ్ గద్దె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు.

400 కోట్ల క్లబ్‌లో చేరిన 'పెద్ది'

'పెద్ది'లో నేటి నుంచి 5 నిమిషాల 56 సెకన్ల కొత్త సన్నివేశాలు జోడింపు 400 కోట్ల క్లబ్ లో చేరిన పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ "పెద్ది ప్రపంచవ్యాప్తంగా 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి విజయవంతంగా రన్ అవుతోంది. రెండు వారాలుగా థియేటర్లలో ప్రభంజనం సృష్టిస్తూ పలు రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం, ఇప్పుడు మూడో వారంలోకి మరింత బలంగా అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సినిమాకు కొత్త సన్ని వేశాలను జోడిస్తున్నట్లు అధి. కారికంగా ప్రకటిం చింది. నేటి నుంచి ప్రేక్షకులు అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజ్‌ను థియేటర్లలో చూడబోతున్నారు. కొత్త సన్నివేశాలు రిపీట్ ఆడియన్స్ మరింత అలరించనున్నాయి. అంతేకాకుండా, ఈ చిత్రం గురువారం నుంచి రెగ్యులర్ టికెట్ ధరలతో అందుబాటులోకి రానుంది. టికెట్ ధరల తగ్గింపు ఫ్యామిలీ ఆడియన్స్‌ను మరింతగా ఆకర్షించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

300కె ప్రీ సేల్స్‌తో సమంత 'మా ఇంటి బంగారం'

ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మించిన సినిమా 'మా ఇంటి బంగారం' సమంత ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ మూవీ మన తెలుగు రాష్ట్రాలతో పాటు మా ఇంటి బంగారం మూవీ ఓవర్సీస్ మార్కెట్లలో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ఓవర్సీస్ ప్రీసేల్స్‌లో 300కే దాటేయటం విశేషం. టికెట్ బుకింగ్స్ కూడా వేగంగా కొనసాగుతున్నాయి. టికెట్ బుకింగ్స్ పరంగా మా ఇంటి బంగారం సినిమాకు వస్తోన్న రెస్పాన్స్, ట్రెండ్ చూస్తుంటే ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి ఓపెనింగ్ సాధించేలా కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న బజ్..అడ్వాన్స్ బుకింగ్స్‌ను దృష్టిలో పెట్టుకుని చూస్తే ఈ సినిమా ఓవర్సీస్‌లో ప్రతిష్టాత్మకమైన 1 మిలియన్ క్లబ్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. సరసమైన టికెట్ ధరలు కూడా డిమాండ్‌ను మరింత పెంచాయి. దీంతో ఓపెనింగ్ వీకెండ్‌లో సినిమా చూసే కుటుంబ ప్రేక్షకులకు ఇది బెస్ట్ ఆప్షన్‌గా మారింది. యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను కలగలిసిన సినిమా కావటమే అతి పెద్ద బలంగా మారింది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో సమంత పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.అడ్వాన్స్ బుకింగ్స్ అన్ని మార్కెట్లలో కూడా బలంగా కొనసాగు తున్నాయి. ఇది ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా చూపిస్తోంది. సమంత భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌తో పాటు, డైరెక్టర్ నందినీ రెడ్డితో ఆమెకున్న సక్సెస్‌ఫుల్ కాంబో క్రేజ్ కూడా ఈ సినిమాకు మరింత బలం చేకూరుస్తోంది. సమంత ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో ఇంకా శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష, దిగంత్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమి,ఆనంద్, లక్ష్మి ్మ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

'ది ఇండియా స్టోరీ' అఫీషియల్ పోస్టర్ రిలీజ్

జీ స్టూడియోస్ సమర్పణలో, ఎంఐజీ ప్రొడక్షన్ స్టూడియోస్ సహకారంతో తెరకెక్కుతున్న 'ది ఇండియా స్టోరీ' చిత్రానికి సంబంధించిన తొలి అధికారిక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కాజల్ అగర్వాల్ ఓ న్యాయ వాదిగా, శ్రేయస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రిగా కనిపిస్తున్నారు. అలాగే శ్రేయస్ కుమార్తె పాత్రలో కనిపిస్తున్న చిన్నారి ద్వారా, లక్షలాది కుటుంబాలను ప్రభావితం చేస్తున్న ఒక తీవ్రమైన సమస్య వెనుక ఉన్న మానవీయ కోణాన్ని పోస్టర్ బలంగా ఆవిష్కరించింది. ముంబై హైకోర్టు నేపథ్యంతో రూపొందించిన ఈ పోస్టర్‌లో, సాక్షుల బోనులో ఉంచిన పురుగుమందు సిలిండర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆహార కల్తీ అనే అత్యంత కీలకమైన సమస్యపై సాగే కోర్ట్‌రూమ్ డ్రామాకు ఇది సంకేతంగా కనిపిస్తోంది.ఈ చిత్రానికి చెట్టన్ డీకే దర్శకత్వం వహించగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించి నిర్మిస్తున్నారు. జూలై 24, 2026న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. భారతదేశంలో ప్రజారోగ్యా నికి సంబంధించిన అత్యంత కీలకమైన, తరచూ నిరక్ష్యానికి గురయ్యే ఆహార కల్తీ సమస్యను ఈ చిత్రం ప్రధానాం శం. సాధారణ ప్రజలు ప్రతిరోజూ వినియోగించే ఆహార పదార్థాల వెనుక దాగి ఉన్న ప్రమాదా లను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సమాజంలో అవగాహన పెంచే ప్రయత్నం చేయనుంది. దర్శకుడు చెట్టన్ డీకే మాట్లాడుతూ, ఆహార కల్తీ కారణంగా కుటుంబ సభ్యులు, కావాల్సిన వారిని కోల్పోయిన ప్రతి భారతీయుడి కథే 'ది ఇండియా స్టోరీ'. మన సమాజంలో అత్యంత నిరక్ష్యానికి గురవుతున్న ప్పటికీ అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఆహార కల్తీ ఒకటి. ఇది మనందరి రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే అంశం.

'బాలన్ ది బాయ్' మర్చిపోలేని ఫీల్: నాగచైతన్య



పాన్ ఇండియా స్థాయిలో "బాలన్ ది బాయ్" సినిమా పలువురు సెలబ్రిటీల ప్రశంసలు దక్కించుకుంటోంది. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ ఇలాంటి సినిమా గత రెండేళ్లలో రాలేదని అభినందిం చగా..ఇప్పుడు హీరో నాగ చైతన్య 'బాలన్ ది బాయ్' సినిమాను అప్రిషియేట్ చేశారు. ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆ మూవీ ఫీల్ లోనే ఉండపోయానని, 'బాలన్ ది బాయ్' సినిమా మర్చిపోలేని అనుభూతికి గురిచేసిందని అన్నారు. నాగచైతన్య ప్రశంసలతో మూవీ లవర్స్‌లో ఈ సినిమాపై మరింతగా అంచనాలు పెరుగు తున్నాయి. 'బాలన్ ది బాయ్' సినిమా చూసిన తర్వాత నాగచైతన్య స్పందిస్తూ ఈ సినిమా సరికొత్త కథ, ఆశ్చర్యపరిచే కథనం, చూపు తిప్పుకోలేని చిత్రీకరణతో ఆకట్టుకుంది. ప్రతి సీన్ ఊహకు అందకుండా సాగుతూ ఆశ్చర్య పరిచింది. ఎండ్ టైటిల్స్ తర్వాత కూడా నేను అదే ఫీల్‌లో ఉండిపోయాను. ఈ సినిమా ఇచ్చిన అనుభూతి నుంచి బయటకురాలేకపోయా. జితూ మాధవన్ స్క్రిప్ట్ ఇంప్రెస్ చేసింది. ఆయన 'మంజుమ్మెల్ బాయ్స్', 'ఆవేశం' సినిమాల్లాగే ఈ చిత్రాన్ని కూడా తెలుగు ఆడియన్స్ ఆదరిస్తారు. అన్నారు.గ్రాండియర్ ఫిలిం మేకింగ్‌కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా 'బాలన్ ది బాయ్' సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి 'ఆవేశం' ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో "మంజుమ్మెల్ బాయ్స్' చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహి స్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 19న హిందీతో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 'బాలన్ ది బాయ్' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది.

'మారెమ్మ' జూలైలో విడుదల

మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ' తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగు పెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.'మారెమ్మ' ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ 'బావ బావ' సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.తాజాగా రిలీజ్ టైం పై అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రం 2026 జూలై లో రిలీజ్ కానుంది.ఈసారి బోనాల జాతర థియేటర్లలో దుమ్ములేప బోతున్నాయ్ అంటూ మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ డివైన్ వైబ్ తో అందరినీ ఆకట్టుకుంది.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ప్రశాంత్ అంకిరెడ్డి అందించగా, సంగీతాన్ని ప్రశాంత్ ఆర్ విహారి సమకూర్చారు. ఎడిటర్‌గా దేవ్ రాథోడ్, ఆర్ట్ డైరెక్టర్‌గా రాజ్‌కుమార్ మురుగేసన్ పని చేస్తున్నారు.

20vzm15:20vzm15.qxd 19-06-2026 21:57 Page 1

అటకెక్కిన ఎమ్మెల్యే నాగ మాధవి హామీలు

- ఆవేదనలో నిరుద్యోగులు - బోర్లు తప్ప కానరాని పరిశ్రమలు

విజయనగరం, జూన్ 19, ప్రభాత వార్త

విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. తాను అధికారం చేపడితే 100 రోజుల్లో 100 కంపెనీలు తెస్తానని చేసిన ప్రకటనలు అటకెక్కిపోయాయి. ఎమ్మెల్యేగా ఆమె విజయం సాధించి రెండేళ్లు పూర్తయినా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే పరిస్థితులు కానరాకపోవడంతో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఆమె తీరుపై గుర్రు మంటున్నారు. ఇటీవల కాలంలో కొన్నిసార్లు నిర్వహించిన జాబ్ మేళాలు నిరుద్యోగులకు ఏ విధంగానూ ప్రయోజనం చేకూర్చకపోవడంతో వారంతా తీవ్ర అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను సాఫ్ట్వేర్ కంపెనీకి యజమానినని, తనకు దేశ విదేశాల్లో సాఫ్ట్వేర్ కంపెనీల యజమానులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి సహకారం ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పిస్తానని ఆమె ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. ఆమె ఇటీవల హోటళ్లుకు, కేవలం బోరింగులకు మాత్రమే ప్రారంభోత్సవాలు చేస్తుండడంతో యువత సెటైర్లు వేస్తున్నారు. నియోజకవర్గంలోని నెల్లిమర్ల డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో కేవలం మహిళలకు కొత్త శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పిస్తానని చేసిన హామీలు సైతం రూపు దాల్చలేదు. దీంతో మహిళలు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు, పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు చేస్తారని నియోజకవర్గ ప్రజలు గత రెండేళ్లగా ఎదురుచూస్తున్న తరుణంలో ఒక్క పరిశ్రమ కు సైతం ప్రారంభించిన దాఖలాలు కనబడకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు నానాటికి సన్నగిల్లుతున్నాయి. ఒకపక్క ఆమె ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, మరోపక్క అధికార భాగస్వామి పార్టీ తెలుగుదేశం నాయకులతో దూరంగా వ్యవహరించడం పై సర్వత్రా నియోజకవర్గంలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాజకీయ వ్యవస్థలో గతంలో ఎన్నడూ చూడని ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిదిని తాజాగా చూస్తున్నామని చర్చించుకుంటూ ముక్కుని వేలేస్తున్నారు. ఆమె ఇచ్చిన హామీలు మిగిలిన మూడు సంవత్సరాల పదవీకాలంలోనైనా అమలై కార్యరూపం దాలిస్తే తమ జీవితాలు మారుతాయని నిరుద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

ఎం.వీ.జీ.ఆర్ కళాశాల అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్కు అవార్డు

విజయనగరం, జూన్ 19, ప్రభాతవార్త :

విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన సి.ఏ.టీ.సి-5 (కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ -- 5)లో ఎం.వీ.జీ.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఏ.ఎన్.ఓ అవార్డు లభించింది. ఈ శిబిరాన్ని విశాఖపట్నంలోని 2(ఏ) సి.టీ.ఆర్ ఎన్.సి.సి యూనిట్ (ఆర్మీ వింగ్) కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవంలో యూనిట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జి. భద్రయ్యతో పాటు యూనిట్ పీ.ఐ సిబ్బంది, ఏ.ఎన్.ఓలు, క్యాడెట్లు వంటి సీనియర్ ఎన్.సి.సి అధికారులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసు తన ఆదర్శప్రాయమైన నాయకత్వం, ఎన్.సి.సి శిక్షణ పట్ల నిబద్ధత, సమర్థవంతమైన శిబిర నిర్వహణ, క్యాడెట్ల సర్వతోముఖాభివృద్ధి పట్ల అంకితభావానికి గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు. శిబిరంలో ఆయన కనబరిచిన అద్భుతమైన ప్రదర్శన, చేసిన కృషి, పాల్గొన్న ఎన్.సి.సి అధికారులు, శిక్షణా సిబ్బందిలో ఆయనకు ఈ విశిష్ట గౌరవాన్ని సంపాదించిపెట్టాయి. ఈ ఘనతకు గుర్తింపుగా ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసును సత్కరించింది. సంస్థకు కీర్తిని తెచ్చినందుకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ విలువలను నిలబెట్టినందుకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఎన్.సి.సి క్యాడెట్లు ఆయనను అభినందించారు. ఈ విజయం ఎం.వి.జి.ఆర్ ఎన్.సి.సి యూనిట్కు అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టిందని, నాయకత్వం, క్రమశిక్షణ, దేశ సేవలో శ్రేష్ఠత కోసం కృషి చేస్తున్న క్యాడెట్లందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొన్నది.

మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన

మెరకముడిదాం, జనవరి 19:(ప్రభాతవార్త):

మండలం బిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధరాయవలస ఎస్సై జె. లోకేష్ కుమార్ , సిబ్బంది సందర్శించి విద్యార్థులతో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది, ముఖ్యంగా మహిళా భద్రత,దాంతోపాటు చిన్న పిల్లలపై జరిగే నేరాలు పోక్సో గురించి అవగాహనపరిచి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ మొదలగు విషయాల గురించి అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పరచడమైనది. విద్యార్థులు అంతా కూడా క్రమశిక్షణతో మెలిగి మంచి లక్ష్యంతో చదువుకోవాలని తెలియజేయడమైనది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాస్ పరీక్షలు

మెరకముడిదాం, జూన్ 19:

మండలంలో గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరు ఏడు సంవత్సరాల బడి ఈడు పిల్లలకు ఫైలేరియాసిస్ వ్యాధి తీవ్రత తెలుసుకునేందుకు ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టాస్) నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం చినబంటుపల్లి,ఇప్పలవలస, కొర్లాం, కొండ లావేరు సచివాలయ పరిధి గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అజయ్, రెనీషా, ఈవో మురళి, హెచ్ ఏ రవి కుమార్, ఎల్ టి అరుణ, ఎం ఎల్ హెచ్ పి రమాదేవి, ఏఎన్ఎం లలిత ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉచిత రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

గరివిడి, జూన్ 19,ప్రభాత వార్త:

స్థానిక సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గరివిడి వంటకం ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఉచిత రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. రక్త దాతలు స్వచ్ఛందంగా శిబిరానికి విచ్చేసి రక్తాన్ని దానం చేసి తమ సేవాగుణాన్ని చాటుకున్నారు. శిబిరాన్ని ఎస్ ఎం ఎస్ అల్లాయిస్ పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాడ గోపి ప్రారంభించి రక్తాన్ని దానం చేశారు. 55 మంది దాతలు రక్త దానానికి ముందుకు రాగా 38 మంది దాతలు నుండి విశాఖపట్నం ఏ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది రక్తాన్ని దాతలు నుండి సేకరించారు.,కార్యక్రమంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, ఫేకర్ జి ఎం రామకృష్ణ, గరివిడి పశువైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్,మహాలక్ష్మి మినరల్స్ సంస్థ చైర్మన్ భరత్ రెడ్డి,బ్రహ్మ కుమారి లత, వైకాపా నేత పి.కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆలమూరు సత్య శ్రీనివాస్, ఫేకర్ రిటైర్డ్ ఉద్యోగి మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కొండ పాలెం మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ ప్రభృతులు పాల్గొన్నారు. ఎస్ ఎం ఎస్ ఉద్యోగులు, యువత ఉత్సాహంగా రక్త దానం చేసి తమ సేవాగుణాన్ని,సేవా భావాన్ని చాటుకున్నారు.

ఆటోడ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలి

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:

ఆటోడ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలని నెల్లిమర్ల ఎస్సై జి గోపాలరావు సూచించారు. మండలంలోని బొప్పడాశీ గ్రామం లో ఆటో డ్రైవర్లతో ఎస్సై గోపాలరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిమితికి లోబడి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, పరిమిత వేగంతోనే వాహనాలు నడపాలని ఆయన ఆదేశించారు. వాహనానికి సంబంధించిన అన్ని రికార్డు లను కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలు, మహిళల భద్రతకు సంబంధించిన విషయాలు, డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు అందరి సహకారం ఉండాలని తెలియచేశారు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విడుదల చేసిన పోస్టర్లను ఈ సందర్భంగా ఎస్ ఐ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన : టౌన్ సీఐ

సాలూరు, జూన్19, ప్రభాతవార్త :

సాలూరు పట్టణ లైన్స్ క్లబ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో టౌన్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో శక్తి టీమ్ ప్రోగ్రామ్ నిర్వహించి విద్యార్థినిలకు గుడ్ టచ్ బేడ్ టచ్ పై అవగాహన కల్పించారు ఆయన మాట్లాడుతు మహిళలు ఇంకా బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలు,అత్యవసర సహాయ నంబర్లు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై పోలీసుశాఖ చేపడుతున్న చర్యల గురించి క్షుణ్ణంగా వివరించారు.అలాగే విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనికోరారు. పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా సర్వ సభ్య సమావేశం

బలిజిపేట, జూన్ 19, ప్రభాతవార్త :

బలిజిపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుడివాడ నాగమణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సంబంధించిన టువంటి జడ్పిటిసి అధికారులను ప్రశ్నించారు. ప్రతి రైతుకు సరిపడిన విత్తనాలు, ఎరువులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు శివ గణేష్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడదు స్థానంలో నానో యూరియా వెయ్యడం వల్ల ఉపయోగం వలన చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు మండలంలో ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల ద్వారా మరియు ప్రతి ఎరువుల దుకాణాలకు సరిపడినంత దశలవారీగా విడుదల జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని గ్రహించి పంట పండించే రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు తదుపరి విద్య విధానములు ప్రభుత్వ బడుల్లో చాలా మెరుగుపడ్డాయని దానికి కారణం అందరి శ్రమ మరియు విద్యార్థుల కృషి ఉందని తెలిపారు మొట్టమొదటిసారిగా మన మండలానికి జిల్లాలో మూడో స్థానంగా నిలిచిందని తెలిపారు. తదుపరి మండలంలో వివిధ పాఠశాలల్లో 16 ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు మన మండలంలో మొత్తం 98 శాతం గుర్తిస్తున్నట్లు ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు ఇటీవల ఉత్తీర్ణత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ బడులకు ముగ్గు చూపుతున్నట్లు ఎంఈఓ సింహాచలం తెలిపారు .చివరగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతూ ఇటీవల నిర్వహిస్తున్న పెదపింకి గ్రామంలో అభివృద్ధి పనులు జడ్పిటిసి అలోచించి జాగారం అధికారులను నిలదీసి అడిగారు వాటిపై పంచాయతీరాజ్ అధికారి మాట్లాడుతూ గ్రామంలో 18 వరకు గాను 14 వర్కులు ఇటీవల పూర్తి చేయడం జరిగింది. మిగతా మరికొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి అలజింగ్ రవికుమార్ ఎంపీడీవో కృష్ణవేణ, తాసిల్దార్ బాలమురళీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

లక్కవరపుకోట, జూన్ 19, ప్రభాత వార్త:

ఎల్.కోట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రజాదర్బార్లో మొత్తం 20 వినతులు రాగా... అందులో ప్రధానంగా పెన్షన్ల మంజూరు కోసం అత్యధికంగా 17 వినతులు వచ్చాయి ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వాటిని నిశితంగా పరిశీలించారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి, ఆయా విభాగాల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, ప్రజాదర్బార్లో వచ్చిన వినతులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, మౌలిక సదుపాయాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

40 పశువులతో వాహనం సీజ్

దత్తిరాజేరు, జూన్ 19, ప్రభాతవార్త :

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా లారీలో తరలిస్తున్న 40 పశువులను పట్టుకొని, వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని పెదమానాపురం ఎస్సై జి కళాధర్ తెలిపారు పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారంసిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపడుతుండగా పార్వతీపురం సంత నుండి తుని సంతకు 40 పశువులు కంటైనర్లో వెళ్తుండగా తనిఖీల్లో భాగంగా 40 పశువులు ను పట్టుకోవడం జరిగిందన్నారు పశువుల తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

చదువుకొనే పిల్లలను పనిలో పెట్టుకుంటే నేరం : లేబర్ ఆఫీసర్

సాలూరు, జూన్19, ప్రభాతవార్త :

సాలూరు పట్టణంలో 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని లేబర్ ఆఫీసర్ జి.సంతోష్ కుమార్ అన్నారు.దీని గురించి శుక్రవారం టౌన్ లో ఉన్న పలు టీదుకాణాల్లో ఇంకా టిఫిన్ హోటల్లో అలాగే ఇతర వ్యాపార సంస్థలలో అవగాహన కల్పించారు. అనంతరం లేబర్ ఆఫీసర్ మాట్లాడుతు విద్య బాలల హక్కుఅని అలాగే బాలకార్మికుల చట్టాలను తప్పనిసరిగా షాపుల యజమానులు పాటించాలని సూచనలు చేశారు.అంతేకాకుండా బాల్యవివాహాలు కూడా చట్టపరంగా నేరమని ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే పోలీసువారికి గాని మాకు తెలియపరచాలని క్లారిటీ ఇచ్చారు.కార్మిక శాఖ సిబ్బంది,సోషల్ వెల్ఫేర్,ఎన్జీఓ ప్రతినిదులు తదితరులు పాల్గున్నారు.

14 మంది వాహనదారులకు అపరాధ రుసుము వసూలు

వేపాడ, జూన్ 19 ,ప్రభాతవార్త:

విశాఖ- అరకు జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాల యజమానులకు అపరాధ రుసుము విధించినట్టు ఏఎస్ఐ బొబ్బిలి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వేపాడ మండలంలోని బొద్దాం గ్రామానికి సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న 14 మంది నుండి 8500 రూపాయలు అపరాధ రుసుము వసూలు చేసినట్టు ఆయన తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా వాటి నివారణకు గాను ఈ తనిఖీలను చేపడుతున్నామని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవలసి వస్తుందని ,మైనర్లకు ఎవరూ వాహనాలు ఇవ్వద్దని ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులంతా సహకరించాలని కోరారు.

యోగా విద్యార్థుల జీవనంలో భాగం కావాలి

రామభద్రపురం, జూన్ 19, ప్రభాత వార్త:

విద్యార్థులు యోగాను తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని నాయుడువలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జెసి రాజు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన విద్యార్థులు ,ఉపాధ్యాయులతో యోగాంధ్రను విజయవంతం చేయాలని కోరుతూ అవగాహన, యోగాభ్యాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, ప్రశాంతత,ఏకాగ్రత, వత్తిడి నుండి ఉపశమనం కలిగేలా యోగాను ప్రతివారు అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవంలో భాగస్వామ్యం అయ్యేలా విద్యార్థులు ,ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ యోగాసనాలను అభ్యసింపచేశారు. ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి,కృష్ణం నాయుడు, ఎన్ వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

రీసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి : జె.సి

దత్తిరాజేరు, జూన్ 19, ప్రభాతవార్త :

రైతులు సహకారంతో భూ సర్వే వేగవంతంగా అధికారులు పూర్తి చేస్తారని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ తెలిపారు పెదమా నాపురం రెవిన్యూ పరిధిలో గల భూములను రెవెన్యూ అధికారులు శుక్రవారం రీసర్వే చేస్తుండగాఅకస్మాత్తుగా జె.సి రీసర్వేను పరిశీలించారు, రైతుల భూ సర్వే భూ హద్దులను అధికారులు ఏవిధంగా గుర్తిస్తున్నారని చెప్పాలని సర్వేర్లు అడిగారు. రికార్డ్ స్కెచ్ మ్యాప్ ద్వారా జెసికి వివరించారు. సర్వే పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు సర్వే చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సర్వేలో తప్పొప్పులు లేకుండా చేయాలన్నారు. గ్రామాల్లో దండోరా, రైతులకు తెలియపరచిన తర్వాత సర్వే చేయాలన్నారు. రైతులు కొన్ని సమస్యలను జెసి దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు మీ సమస్యకు పరిష్కారం మండలాధికారులు చేస్తారని రైతులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిరణ్ రీ సర్వే డిటిరత్నకుమారి మండల ఇన్చార్జి సర్వేయర్ శివకుమార్ వీఆర్వో కార్తికే గ్రామ పెద్దలు కోపరేటివ్ డైరెక్టర్ గంట వెంకట్ లక్ష్మి గంట తులసి నాయుడు గేదెల రామసత్యం గొర్లి వెంకటరమణ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, దుస్తుల పంపిణీ

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:

నెల్లిమర్ల పట్టణంలో పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, కార్మికులకు అవసరమైన పనిముట్లు, దుస్తులను నగర పంచాయతీ కమిషనర్ కిల్లాన అప్పలరాజు శుక్రవారం పంపిణీ చేశారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ సామగ్రిని వారికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

ఓటు తారుమారు కాకుండా చూసుకోవాలి : వలిరెడ్డి

చీపురుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త :

రాజ్యాంగం లో ఓటు విలువ చాలా గొప్పది కాబట్టి సర్ కార్యక్రమంలో ఓట్లు తారుమారు కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వరి రెడ్డి శ్రీనివాస నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతి వైస్సార్ పార్టీ బి ఎల్ ఏ లు చాలా అప్రమత్తంగా ఉండాలి అని కోరారు.చీపురుపల్లి పట్టణం 138 పోలింగ్ బూత్ పరిధిలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ వెరిఫికేషన్ ప్రక్రియలో బి ఎల్ వో లు తో బి ఎల్ ఏ లు కోర్డినేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి ఓటు విలువైనది అని అర్హత వున్న ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా చూడాలి అని అన్నారు, ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిభందనలు ప్రకారం ఫాలో అవ్వాలి అని అన్నారు,ఓటర్లు కూడా ప్రతి బూత్ లో మీ ఇంటికి వచ్చిన బి ఎల్ ఓలకు బిఎల్ఏలు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఓట్లు ఉన్నాయో లేదో తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బి ఎల్ ఓ భవాని, బి ఎల్ ఏ చంద్రశేఖర్ గుప్తా, అబ్బాస్, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు తాకరాదు

పాచిపెంట, జూన్ 19, ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా వరుసగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో మండల వాసులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాచిపెంట ఎస్సై ఎల్ అర్జున్ హెచ్చరించారు. వర్షాకాలంలో విద్యుత్తు తరచూ సాంకేతిక కారణాల వలన విద్యుత్తుసరఫరాకు అంతరాయం కలుగుతుందని అలాంట పరిస్థితుల్లో విద్యుత్తు స్తంభాలు వద్ద సర్వీస్ వైర్లు ను చేతులతో ఊపటం సొంత నిర్ణయాలు తీసుకోవటం చేయరాదని. ఎవరు విద్యుత్ స్తంభాలను , మన ఇండ్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్ తో మాత్రమే విద్యుత్ పనులను చేయించుకోవాలనీ కోరారు.గ్రామాల్లో పని చేసే ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ లు ఎటువంటి విద్యుత్ ప్రమాదాల గురికాకుండా తగు జాగ్రత్తలతో చేయించుకోవాలని, హై టెన్షన్ వైర్లుకు తగులుతున్న చెట్ల కొమ్మలను, తీగలను గ్రామస్తులు తొలగించకుండా విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించి వారిద్వారా హై టెన్షన్ వైర్లుకు తగులుతున్న చెట్ల కొమ్మలను, తీగలను తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇంట్లో వాడే గీజర్లు విద్యుత్ కుక్కర్లో చిన్నపిల్లలు దూరంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కోరారు.

సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలి

పాచిపెంట, జూన్ 19, ప్రభాతవార్త:

మండల సర్వసభ్య సమావేశానికి హాజరైనప్పుడు అధికారులు గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు సమావేశానికి వచ్చినప్పుడు వాటి పరిష్కార దిశలో అధికారులు పనిచేయాలని ఎంపీపీ. బి. ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల సర్వసభ్య సమావేశము మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తొలత పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి మాట్లాడుతూ, ప్రాజెక్ట్ పరిధిలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ వైస్ ఎంపీపీ నారాయణ,తహసిల్దార్ రవి ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

జరజాపుపేట యుపిహెచ్సి వైద్యురాలిగా మోనిక

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా డాక్టర్ బడబల్ల మోనిక నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆమె ప్రభుత్వ వైద్యురాలుగా చేరడం ఇదే తొలిసారి.

బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా గౌరీ

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నెల్లిమర్ల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మండలంలోని కొండ గుంపాం గ్రామానికి చెందిన బెల్లాన గౌరీ నియమితులైనట్లుపార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో తన ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇందువ స్మిత,"మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి భూపతిరాజు హర్షవర్ధని ల సమక్షంలో బెల్లాన గౌరీ కి నియామక పత్రం అందజేసినట్లు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు బూర్లె శ్రీధర్, పార్టీ నాయకులు చందక గోవిందరావు, ఆల్తి నల్లి బాబు, నడిపేన నారాయణమూర్తి, మహిళా మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో వాగ్దేవి ప్రభంజనం

కొత్తవలస జూన్ 19 (ప్రభాతవార్త) :

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ, బెటర్మెంట్ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల మరోసారి ప్రభంజనం సృష్టించింది అని కరస్పాండెంట్ కోటిన మహేశ్వరావు తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ఫలితాలను, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, విద్యా ప్రమాణాలలో తన ప్రత్యేకతను చాటుకుంది అని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎం. పవన్,జి.లోకేష్ భవ్య శ్రీ యోగిత, విజయ్ కుమార్ ,ప్రథమ సంవత్సర 900 పైగా మార్కులు వచ్చాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ, ఈ అద్భుత విజయాల వెనుక ఉన్న ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ప్రిన్సిపాల్స్ సతీష్ , రాజ్ కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి : కళా

గరివిడి ,జూన్ 19, ప్రభాత వార్త

కూటమి రెండేళ్ల పాలనలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరిగాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. కూటమి ప్రభుత్వం చీపురుపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కూటమి చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు. దేశం గర్వించదగ్గ అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి తెచ్చిన ఘనత కూటమిదేన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమం, కూటమి ప్రభుత్వంఈ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిపై గరివిడి లో నిర్వహించిన విజయోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీపురుపల్లి అభివృద్ధి, జిల్లా సమగ్ర అభివృద్ధి దిశగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు,చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు,పైల బలరాం, రౌతు కామునాయుడు, ఎస్.సురేష్, బలగం వెంకట రావు, తిరుమలరాజు కిరణ్ , వెంపడాపు రమణ మూర్తి, తూట శ్రీను, జనసేన నేత విసినిగిరి శ్రీను,కోట్ల కృష్ణ, బిజెపి నేత ఎస్ వి ఎల్ ఎన్ రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హత్యా నేరస్తుడి అరెస్ట్

మక్కువ, జూన్ 19, ప్రభాతవార్త:

మండలంలో కొండ బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన మరడ శ్రీనివాసరావు (27) అన్న మరడ వెంకటేష్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 13 తేదీన మేడ పైన అనుమానాస్పదంగా మృతి చెందడంతో మృతిని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేశామన్నారు. ఆటో ఆదాయ భాగస్వామ్యం ఆదాయంలో వచ్చిన తగాదాలు కారణంగా అచ్యుతరావు (33) మృతుని గోడకు గుద్దించి గొంతు చేత్తో నులిమి చంపినట్లు అచ్యుతరావు ఒప్పుకున్నట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది అన్నారు. నిందితుని వాంగ్మూలం ఆధారంగా డిప్యూటీ తహసిల్దార్ సమక్షంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటరమణ తెలిపారు.

20-06pg10exHMNWJQEK.qxd/p:20-06pg10exHMNWJQEK.qxd 1/1/02 6:16 AM Page 1

దమ్ముంటే రా.. బాక్సింగ్ రింగ్‌లో తేల్చుకుందాం

ముంబై, జూన్ 19: ఐపీఎల్‌లో స్లాప్ గేమ్ ఉదంతం జరిగే 18 యేళ్లవుతున్నా చల్లారడం లేదు. దమ్ముంటే బాక్సింగ్ రింగ్‌లో తేల్చుకుందామంటూ హార్భజన్‌కు శ్రీశాంత్ సవాల్ విసరడం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. 2008 ఐపీఎల్‌లో శ్రీశాంత్‌ను హార్భజన్ చెంపదెబ్బ కొట్టడం, గ్రౌండ్‌లోనే శ్రీశాంత్ బొటాబోటా కళ్ల నుండి నీరు కార్చడం అప్పట్లో సంచలనంగా మారింది. ఒక్క చెంపదెబ్బకు అప్పట్లో హార్భజన్ కోట్లలోనే మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. 18 ఏళ్ల తర్వాత ఈ వివాదం మరో సారి తీవ్ర రూపం దాల్చింది.

2008 ఐపీఎల్ సీజన్ సందర్భంగా జరిగిన ఈ ఘర్షణను గుర్తుచేసేలా హార్భజన్ సింగ్ ఇటీవల ఒక వాణిజ్య ప్రకటన షూట్ చేయడమే వివాదానికి కారణమైంది. పాత గాయాలు మర్చిపోయారని భావిస్తున్న తరుణంలో భజ్జీ చేసిన ఈ యాడ్ శ్రీశాంత్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఓ ఇంటర్వ్యూలో గతంలో వారిద్దరూ బాక్సింగ్ గ్లోవ్స్ ధరించి దిగిన ఒక పాత ఫోటోను చూపిస్తూ శ్రీశాంత్ తీవ్రంగా స్పందించాడు. యాక్టింగ్‌లు, కమర్షియల్ యాడ్స్ ఆపి, ధైర్యముంటే తనతో బాక్సింగ్ రింగ్‌లో పోటీ పడాలని భజ్జీకి సవాల్ చేశాడు .తాను రింగ్‌లో నీ కోసం వేచి చూస్తుంటానని శ్రీశాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆటగాళ్ల ముష్టిఘాతాలు

వాంకోవర్, జూన్ 18: ఫుట్‌బాల్ గ్రౌండ్ బాక్సింగ్ రింగ్‌గా మారింది. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలకు దిగారు. ఇది సాకర్ వరల్డ్ కప్‌లో చేటుచేసుకుంది. వాంకోవర్‌లో జరిగిన కెనడా, ఖతార్ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు తన్నుకోవడం హాట్ టాఫిక్‌గా మారింది.మ్యాచ్ ముగియగానే కెనడా ఆటగాళ్లు ఖతార్ జట్టువైపు దూసుకొచ్చారు. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో మైదానంలోకి వచ్చిన భద్రతా సిబ్బంది... ఇరుజట్లను వేరు చేసి అక్కడినుంచి పంపించేశారు. ఈ సమయంలో మైదానంలో గందరగోళం నెలకొంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

మ్యాచ్ అనంతరం కెనడా హెడ్ కోచ్ జెస్సీ మార్ష్, ఖతార్ మేనేజర్ జూలెన్ లోపెటెగీతో కరచాలనం చేస్తుండగా వాళ్లిద్దరి మధ్య గొడవ మొదలైంది. జూలెన్‌తో కెనడా కోచ్ దురుసుగా ప్రవర్తించడం ఖతార్ ఆటగాళ్లకు ఆగ్రహం తెప్పించింది. అంతకుముందు మ్యాచ్‌లో బంతిని పాస్ అందించడానికి ఇస్మాయిల్ కోనె ప్రయత్నిస్తున్న సమయంలో ఖతార్ డిఫెండర్ అస్సిమ్ మదిబో కావాలనే ప్రమాదకరంగా అడ్డుకున్నాడు. దీంతో ఇస్మాయిల్‌ కాలు ఫ్రాక్చర్ కావడంతో స్ట్రెచర్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇది కెనడా ఆటగాళ్ల కోపానికి కారణమైంది.

విజయంతో నాకౌట్‌కు మెక్సికో

గ్వాడలజారా, జూన్ 19: ఫిఫా ప్రపంచకప్‌లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్-ఏ లో దక్షి ణ కొరియాపై ఏకైక గోల్‌తో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికోకు గెలుపందించాడు. ఈ విజయంతో నాకౌట్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని ఎక్కువగా మెక్సికో నియంత్రణలో కొనసాగింది. మరోవైపు దక్షి ణ కొరియా వ్యూహాత్మకంగా ఆడింది. దీంతో తొలి భాగంలో ఏ జట్టు కూడా గోల్ సాధించలేకపోయాయి.ఇక రెండో అర్ధభాగం ప్రారంభమైన ఐదు నిమిషాలకే తొలి గోల్ నమో దైంది. మెక్సికో ప్లేయర్ రోమో అదిరే షాట్‌తో బంతిని నెట్స్‌లోకి పంపిం చాడు. మెక్సికో తొలి గోల్ సాధించడంతో స్టేడియం ఒక్కసారిగా హోరెత్తింది. ఆ తర్వాతా మ్యాచ్ రసవత్తరంగానే సాగింది. గోల్స్ సమం చేయడానికి కొరియా చేసిన ప్రయత్నాలను మెక్సికో డిఫెండర్లు వమ్ముచేశారు. 75వ నిమిషంలో మెక్సికో ప్లేయర్ రౌల్ జిమెనెజ్ దాదాపు గోల్ చేసినంత పని చేశాడు. దీన్ని కిమ్ అద్భుతంగా అడ్డుకున్నాడు. మ్యాచ్ మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా... చో గుసుంగ్ యాంగ్, హ్యున్‌జున్‌లు బంతి ని రెండుసార్లు గోల్ వైపునకు పంపించారు. దీనిని సమర్థంగా అడ్డుకున్న మెక్సికో విజయం ఖరారు చేసుకుంది.దక్షిణ కొరియా ఎంత బలమైందో తమకు ముందే తెలుసని, ఆ జట్టు మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టడంతో పాటు అస్సలు ఛాన్స్‌లు ఇవ్వలేదని మెక్సికో కోచ్ జేవియర్ అగ్యురే అన్నారు. చివరికి, ఏదో ఒక చిన్న పొరపాటే ఫలి తాన్ని నిర్ణయిస్తుందని అనిపించింది. అది గొప్ప మ్యాచ్ ఏమీ కాదు, పైగా ప్రత్యర్థి జట్టు మాకు పెద్దగా ఏమీ చేయనివ్వలేదన్నారు.

బ్రెజిల్ స్టెప్స్‌కు హైతీ సవాల్

ఫిలడెల్ఫియా, జూన్ 19: ఫిఫా ప్రపంచకప్ గ్రూప్-సిలో ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ బ్రెజిల్ మరోపోరుకు సిద్ధమైంది. తొలి పోరులో మొరాకోతో 1-1తో డ్రాగా ముగించి నిరాశపరిచిన సాంబా జట్టు... ఈ సారి అండర్ డాగ్ హైతీ కీలక మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో బ్రెజిల్‌కు గెలుపు తప్పనిసరి. లేదంటే నాకౌట్ అవకాశాలు క్లిష్టంగా మారతాయి. మరోవైపు స్కాట్లాండ్ చేతిలో ఓడిన హైతీ... సంచలనం సృష్టిం చాలని ఆశిస్తోంది.

ఒత్తిడంతా సాంబాపైనే

ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ స్పష్టమైన ఫేవరెట్ అయినా ఒత్తిడి కూడా అదే స్థాయిలో ఉంటుంది. కార్లో అన్సెలోట్టి ట్రెయిన్డ్ టీమ్ తొలి మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. మొరాకోపై డ్రాతో విమర్శలు ఎదుర్కొంటున్న బ్రెజిల్ ఈ మ్యాచ్‌లో దూకుడైన ఆటతీరుతో పూర్తి మూడు పాయింట్లు సాధించాలని లక్ష ్యంగా పెట్టుకుంది. జట్టులో వినీషియస్, రఫీన్హా వంటి స్టార్ ఆటగాళ్లు కీలకంగా మారనున్నారు. అన్సెలోట్టి కొన్ని వ్యూహాత్మక మార్పులు చేసే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు.

హైతీ లక్ష ్యం సంచలనం

1974 తర్వాత ప్రపంచకప్‌కు అర్హత సాధించిన హైతీ...తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఓడినా పోరాట పటిమతో భేష్ అనిపించుకుంది. తొలి మ్యాచ్‌లో బ్రెజిల్ ఆటలో కనిపించిన లోపాలను హైతీ సద్వినియోగం చేసుకుంటే మ్యాచ్ ఆసక్తికరంగా మారే అవ కాశం ఉంది. బ్రెజిల్ వంటి దిగ్గజ జట్టుతో ఆడటం తమకు గొప్ప అవ కాశమని హైతీ కోచ్ సెబాస్టియన్ మిగ్నే పేర్కొన్నారు. ఒత్తిడి అంతా బ్రెజిల్ పైనే ఉంటుందని, తాము స్వేచ్ఛగా ఆడతామని చెప్పారు.

హెడ్ టు హెడ్ : ఇప్పటివరకు బ్రెజిల్, హైతీ రెండుసార్లు తలపడగా, రెండింటిలోనూ సాంబా టీమ్ ఘన విజయం సాధించింది. 2004లో 6-0తో, 2016లో 7-1 తేడాతో హైతీని ఓడించింది. మొత్తం 13 గోల్స్ చేసిన బ్రెజిల్, కేవలం ఒక గోల్ మాత్రమే ఇచ్చుకుంది.

మకావ్ ఓపెన్ సెమీస్‌లో అష్మిత

మకావ్(చైనా), జూన్ 19: భారత షట్లర్ అష్మిత చాలిహా మకావ్ ఓపెన్ బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్ సూపర్300 టోర్నీలో జోరు కొనసాగుతోంది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో అష్మిత 21-16, 21-18తో కేవలం 37 నిమిషాల్లోనే కిమ్ మిన్ సున్(కొరియా)పై గెలుపొందింది. సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి గేమ్ ఆరంభంలో అష్మిత, కిమ్ పోటాపోటీగా తలపడి పాయింట్లు రాబట్టారు. దీంతో14-14వరకు సమవుజ్జీగా నిలిచారు. ఈదశలో జోరు చూపిన అష్మిత వరుసగా 4 పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తూ అష్మిత తొలి గేమ్‌ను 21-16తో నెగ్గి శుభారంభం చేసింది. రెండో సెట్ లో కిమ్ ఆరంభంలో ఆధిక్యం చాటింది. మిడ్ గేమ్‌లో పుంజుకుని అష్మిత 11-5తో ఆధిక్యం చాటినా.. కిమ్ వరుస పాయింట్లతో 18-16 లీడ్ సాధించింది. ఈ దశలో ఎడమచేతి భారత షట్లర్... ప్రత్యర్థిని ఒత్తిడికి గురిచేస్తూ వరుసగా అయిదు పాయింట్లు సాధించి గేమ్‌ను, మ్యాచ్‌ను ముగించింది. కాగా ఎనిమిదో సీడ్ అనమోల్ ఖర్బ్ సవాల్ క్వార్టర్ ఫైనల్లో ముగిసింది.14-21, 21-15, 21-13తో నాలుగో సీడ్ హాన్ క్విన్ గ్జి(చైనా) చేతిలో ఓడింది.

టిజి20 లీగ్ ఆపాలంటూ హైకోర్టుకెక్కిన క్రికెటర్లు

హైదరాబాద్, జూన్ 19(వార్త క్రీడా ప్రతినిధి): తెలంగాణ టీ20 లీగ్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండగా, మరోవైపు ఈ లీగ్‌ను వెంటనే ఆపాలని తెలంగాణ క్రికెటర్లు హైకోర్టును ఆశ్రయించారు. హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ 20 లీగ్‌కు చట్టబద్ధత లేదని పిటిషన్ దాఖలు చేశారు. టీజీ 20 లీగ్ వెంటనే ఆపాలని కోర్టును అభ్యర్థించారు. క్రికెటర్ అంబటి రాయుడు, టీజీ 20లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ తమను మోసం చేసిందని క్రీడాకారులు పిటిషన్‌లో పేర్కొన్నారు.మరోవైపు హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ20 లీగ్‌కు బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేవని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్న టోర్నీఅని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి లేఖ విడుదల చేశారు. టోర్నీ యాజమాన్య హక్కుల వెనక పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు. కాగా టీజీ 20 లీగ్ తొలి సీజన్ మ్యాచ్‌లు జూన్21 నుంచి ఉప్పల్ స్టేడియంలో జరగనున్నాయి. 8జట్లు తలపడనున్నాయి. ప్రతి జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది.

జాతీయ ఐస్ హాకీకి ఎంపికైన ఆర్యన్ కర్రా

హైదరాబాద్, జూన్ 19(వార్త క్రీడా ప్రతినిధి): ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ వేదికగా జరిగే 15వ జాతీయ ఐస్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ఆర్యన్ కర్రా ప్రాతినిధ్యం వహిస్తాడు. ఈమేకు తెలంగాణ ఐస్ హాకీ అసోయేషన్ తెలిపింది. ఈ పోటీలు జూలై 1 నుంచి ఎనిమిది రోజుల పాటు జరుగుతాయి.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆర్యన్ రాకతో తెలంగాణ జట్టు మరింత బలోపేతం కానుంది. గతంలో ఇటలీలోని రోకారాసోలో జరిగిన వరల్డ్ ఇన్‌లైన్ హాకీ చాంపియన్‌షిప్‌లో భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2018 ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్ అందించాడు. 61వ నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ లో తెలంగాణ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించాడు.

వారాంతంలో మార్కెట్ల భారీ పతనం

ముంబయి,జూన్ 19:భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా నష్టపోయాయి. వరుసగా ఐదు సెషన్లలో లాభాలు పొందిన స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల బాటలో నడిచింది. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్607.08 నష్టపోయి 76,802.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 155 పాయింట్లు నష్టపోయి 24,013 పాయింట్ల వద్ద ముగిసింది. ఒక దశలో బీఎస్ఈ సెన్సెక్స్ 940.26 పాయింట్లు నష్టపోయి 76,469.72 కనిష్టానికి చేరింది. గ్లోబల్ ఐటీ దిగ్గజ కంపెనీ యాక్సెంచర్ ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు నిరాశాజనకంగా ఉండటం, గతంలో ప్రకటించిన 5 శాతం రెవెన్యూ వృద్ధి అంచనాలను 4 శాతం తగ్గించడం మార్కెట్‌లో ఐటీ షేర్ల పతనానికి దారితీసింది. యాక్సెంచర్ ప్రకటనతో దేశీయ ఐటీ షేర్లు భారీగా నష్టపోయాయి.నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.65 శాతం పతనమైంది. అమెరికా మార్కెట్లో యాక్సెంచర్ షేర్లు18శాతం పతనమయ్యాయి.భారతీయ ఐటీ కంపెనీలకు సంబంధించి ఇన్ఫోసిస్ 6.5 శాతం, టీసీఎస్ 3.06శాతం, టెక్ మహీంద్రా 2.3 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీ 2.23 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 1.81 శాతం, విప్రో 1.28 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో ఎటర్నల్, పవర్ గ్రిడ్, భారతి ఎయిర్‌టెల్, టైటాన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, ఐటీసీ, ట్రెంట్, ఎల్ అండ్ టీ షేర్లు లాభాలు పొందాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్తాన్ యునీలీవర్ సంస్థలు నష్టపోయాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి, 94.33వద్ద కొనసాగింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం కుదరడం, హోర్ముజ్ జలసంధి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో చమురు ధరలు ఒకటిశాతం పైగా పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.33 డాలర్లుగా, డబ్ల్యూటీఐ (వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్) క్రూడాయిల్ ధర కూడా ఒకటి శాతం పైగా తగ్గి 75.88 డాలర్ల వద్ద కొనసాగింది.

10 బిలియన్ డాలర్లు తగ్గిన ఫారెక్స్ ఖజానా

ముంబయి,జూన్19:భారత ఫారెక్స్ నిల్వలు 9.985 బిలియన్ డాలర్లు తగ్గి 671.625 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఈనెల 12తో ముగిసిన వారంలో ఫారెక్స్ వివరాలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) శుక్రవారం వెల్లడించింది. బంగారం నిల్వల విలువలో భారీ తగ్గుదల ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది.అంతకుము ందు వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.610 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూన్ 12తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 846 మిలియన్ డాలర్లు పెరిగి 544.290 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ మారక నిల్వల్లో ఇది ప్రధాన భాగం.డాలర్ విలువలో లెక్కించే విదేశీ కరెన్సీ ఆస్తుల్లో యూరో, పౌండ్, యెన్ వంటి అమెరికాతర కరెన్సీల విలువ పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. బంగారం నిల్వల విలువ 10.754 బిలియన్ డాలర్లు తగ్గి 103.821 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ తగ్గుదల మొత్తం విదేశీ మారక నిల్వలపై గణనీయమైన ప్రభావం చూపింది. అదేవిధంగా, ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 66 మిలియన్ డాలర్లు తగ్గి 18.699 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ స్థాయి కూడా 11 మిలియన్ డాలర్లు తగ్గి 4.815 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. దేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం విలువ తగ్గుదల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, విదేశీ కరెన్సీ ఆస్తుల పెరుగుదల కొంతమేర ఉపశమనం కలిగించిందని ఆర్బీఐ అంచనావేసింది.

హార్ముజ్ రాకపోకలతో దిగివచ్చిన బ్రెంట్‌క్రూడ్

టెహ్రాన్,వాషింగ్టన్,జూన్ 19: అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఈరోజు భారీగా తగ్గుముఖం పట్టాయి.హార్ముజ్ జలసంధి గుండా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు తిరిగి ప్రారంభం కావడంతో మార్కెట్‌లోకి సరఫరా పెరగనుందన్న అంచనాలతో ధరలు దిగివచ్చాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 54 సెంట్లు తగ్గి 78.31డాలర్లవద్ద ట్రేడ్ అవ్వగా,యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ ఆయిల్ ధర 46 సెంట్లు తగ్గి 76.14 డాలర్లకు చేరింది. ముందురోజు ఈ రెండు సూచీలు మార్చి ప్రారంభం తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయిని తాకాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకం చేసిన కొన్ని గంటల్లోనే, సౌదీ అరేబియాకు చెందిన మూడు ట్యాంకర్లు సహా పలు నౌకలు హార్ముజ్ జలసంధిని దాటాయి.ఈ మూడు ట్యాంకర్లలోనే దాదాపు 6 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు ఉంది. మధ్యప్రాచ్య గల్ఫ్‌లో నిలిచిపోయిన 85 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురు రాబోయే రోజుల్లో ప్రపంచ మార్కెట్లలోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను ఎత్తివేయనుండటంతో సరఫరా మరింత పెరగనుంది. పశ్చిమాసియాలోని ఇతర దేశాలు కూడా ఎగుమతులను పునఃప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. యుద్ధ సమయంలో విధించిన అన్ని ఫోర్స్ మేజర్ నోటీసులను తక్షణమే ఎత్తివేసినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ నిన్న ప్రకటించింది. తమ ఆయిల్‌ఫీల్డ్‌లు ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని, సాధారణ ఉత్పత్తి స్థాయికి క్రమంగా చేరుకుంటామని ఇరాక్ చమురు శాఖ మంత్రి బాసిమ్ మహమ్మద్ తెలిపారు. హార్ముజ్ జలసంధి గుండా ట్యాంకర్ల రద్దీ పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుందని నిర్ధారించుకునే వరకు ట్రేడర్లు వేచి చూసే ధోరణిలో ఉన్నారని మార్కెట్ నిపుణులు అంటున్నారు. నౌకల రాకపోకలు నిలకడగా కొనసాగితేనే ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని కేసీఎం చీఫ్‌మార్కెట్ అనలిస్ట్ టిమ్ వాటరర్ అభిప్రాయపడ్డారు. యుద్ధానికి ముందు ప్రపంచంలోని చమురు, ఎల్ఎన్‌జీ ఐదోవంతు ఈజలసంధి గుండానే రవాణా అయ్యేది.



బ్యారెల్ ధరలు 78.31 డాలర్లే



జియో ఐపిఒకోసం సెబీకి ముసాయిదా దాఖలు

చరిత్రలోనే రెండో అతిపెద్ద ఐపిఒకు బాటలు

ముంబయి,జూన్ 19: భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓ రాబోతోంది. డిజిటల్, టెలికాం దిగ్గజం జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు వెళ్లేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని, దీనికి సంబంధించిన ముసాయిదా పత్రాలను ఈ రోజే సెబీకి సమర్పించబోతున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రకటించారు.రిలయన్స్ 49వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయనే స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. దివంగత ధీరూభాయ్ అంబానీ ఆశయాలను తాను ముందుకు తీసుకెళ్లినట్లే ఇప్పుడు తన వారసులు ఆకాశ్, ఈశా,అనంత్ అంబానీలు ఈ జియో ఐపీఓ ప్రక్రియను ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో సరికొత్త వృద్ధి అవకాశాలకు వారు నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో సాంకేతిక కంపెనీలను భారత్ నిర్మించగలదని ఈ జియో లిస్టింగ్ ప్రపంచానికి నిరూపిస్తుందన్నారు. పదేళ్ల క్రితం భారత్‌లో వాయిస్ కాల్స్, డేటా ధరలు అధికంగా, స్పీడ్ చాలా తక్కువగా ఉండేవని ముకేశ్ గుర్తుచేశారు. దేశంలో డిజిటల్ అసమా నతలను తొలగించాలనే లక్ష్యంతోనే జియో ప్రయాణం మొదలైందని తెలి పారు. వాయిస్ కాల్స్‌ను పూర్తిగా ఉచితం చేసి హైస్పీడ్ డేటాను సామా న్యుడికి అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతి భారతీయుడికి డిజిటల్ లైఫ్‌ను సాధ్యం చేసిన జియో ఇప్పుడు తన తదుపరి పెద్ద మిషన్‌కు సిద్ధ మవుతోందని స్పష్టం చేశారు. ఈ జియో ఐపీఓ భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా నిలవబోతోంది. నివేదికల ప్రకారం ఈ ఐపీఓ విలువ సుమారు రూ.33,600 కోట్లుగా ఉండే అవకాశం ఉంది ప్రముఖ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ జెఫ్రీస్ అంచనా ప్రకారం రిలయన్స్ జియో మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.15,12,000 కోట్లుగా ఉంది. భారత్‌లో ఇప్పటివరకు జరిగిన ఐపీఓల్లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ అతిపెద్దది. దీని విలువ రూ. 27,870 కోట్లు. ఇప్పుడు రాబోతున్న జియో ఐపీఓ ఆ రికార్డును అధిగమించనుంది.ప్రస్తుతం జియో ప్లాట్‌ఫామ్స్ 52.40 కోట్ల మంది ఖాతాదారులతో దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా రికార్డు సృష్టించింది. ఇందులో కేవలం జియో 5జీ నెట్‌వర్క్‌ను వాడుతున్న వారి సంఖ్యే 26.80 కోట్లుగా ఉంది. అలాగే వీరి సరికొత్త హోమ్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ అయిన జియో ఎయిర్ ఫైబర్ ఇప్పటికే 1.30 కోట్ల ఇళ్లకు కనెక్ట్ అయి ఉంది.

1650 ఉపగ్రహాలతో జియో శాటిలైట్ ఇంటర్నెట్

న్యూఢిల్లీ, జూన్ 18: దేశ టెలికం రంగంలో సంచనాలతో దాదాపు గుత్తాధిపత్యం సాధించిన రిలయన్స్ జియో ఇప్పుడు శాటిలైట్ ఇంటర్నెట్‌పైనా కన్నేసింది. సుమారు 1,650 ఉపగ్రహాలతో నేరుగా నింగి నుంచే ఇంటర్నెట్, ఇతర టెలికం సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందు కోసం సుమారు రూ. లక్షన్నర కోట్లు వ్యయం చేయనుంది. అనుమతులపై కేంద్రప్రభుత్వం ఇప్పటికే సానుకూలత వ్యక్తం చేసింది. జియో శాటిలైట్ ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తే భారత డిజిటల్ సార్వభౌమత్వం పెరుగుతుందని, విదేశీ వ్యవస్థలపై ఆధారపడటం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా శాటిలైట్ ఇంటర్నెట్ రంగంలో ఉన్న పెద్ద సంస్థలకు జియో గట్టిపోటీ ఇచ్చే అవకాశం ఉంది.

లియో కక్ష్యలో ఉపగ్రహాలతో భూమి ఉపరితలం నుంచి సుమారు 400 కిలోమీటర్ల నుంచి 650 కిలోమీటర్ల ఎత్తు (లోఎర్త్ ఆర్బిట్ లియో)లోకి ఉపగ్రహాలను పంపి వాటి సాయంతో నేరుగా ఇంటర్నెట్‌ను అందిస్తారు. ఇందుకోసం ప్రత్యేకమైన పరికరాలనుగానీ, ఫోన్లను గానీ వినియోగించాల్సి ఉంటుంది. శాటిలైట్ ఇంటర్నెట్‌తో నగరాలు, గ్రామీణ ప్రాంతాలనే కాదు కొండలు,గుట్టలు, పర్వతాలు, అడవులు, మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్, టెలికం సర్వీసులు అందుతాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ ఈ రంగంలో అగ్రగామిగా ఉంది. స్టార్‌లింక్ సుమారు 10వేల ఉపగ్రహాలతో ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తోంది. తర్వాతి స్థానంలో ఉన్న అమెజాన్ లియో ఇప్పటికే వెయ్యికిపైగా ఉపగ్రహాలతో సేవలందిస్తోంది. ఇక మనదేశానికి చెందిన భారతీ గ్రూప్(ఎయిర్‌టెల్ మాతృసంస్థ) వాటాలున్న యూరోప్ సంస్థ యూటెల్‌సాట్ వన్‌వెబ్ జాయింట్ వెంచర్ కూడా ఇప్పటికే సుమారు 600 ఉపగ్రహాలను ప్రయోగించి రేసులో ఉంది. అయితే జియో వీటన్నింటికీ భిన్నంగా శాటిలైట్ ఇంటర్నెట్‌నూ అనుసంధానించి.. సమగ్ర టెలికం ఇంటర్నెట్ వ్యవస్థగా నిలవనుంది.

ఎన్ఎస్ఈ కోలోకేషన్ కేసు సెటిల్‌మెంట్‌కు సత్వర పరిష్కారం

ముంబయి,జూన్ 19: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కోలోకేషన్ కేసు సెటిల్‌మెంట్‌కు సెబీ అంతర్గతంగా ఆమోదం తెలిపిందని,ఈ వ్యవహారం త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశం ఉందని సెబీ ఛైర్‌పర్సన్ తుహిన్‌కాంతపాండే శుక్రవారం వెల్లడించారు.ఎన్ఎస్ఈ సెటిల్‌మెంట్‌కు అంతర్గతంగా ఆమోదం లభించింది. ఈ అంశం త్వరలోనే పరిష్కారమవుతుందని పాండే తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఐపిఒ కోసం ఎన్ఎస్ఈ ఇటీవల డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజ్ లిస్టింగ్ ప్రక్రియ మరో కీలక దశకు చేరుకుంది. డీఆర్‌హెచ్‌పీలో ఎన్ఎస్ఈ, కోలోకేషన్ కేసుకు సంబంధించి సెబీతో ప్రతిపాదిత సెటిల్‌మెంట్ కోసం రూ.1,391 కోట్ల ప్రొవిజన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది. సవరించిన సెటిల్‌మెంట్ మొత్తంగా రూ.1,491 కోట్ల ప్రతిపాదనను సమర్పించామని, దీనికి తుది నియంత్రణ అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. ఈ తాజా పరిణామం వల్ల ఎన్ఎస్ఈ పబ్లిక్ లిస్టింగ్‌కు చాలా కాలంగా అడ్డంకిగా ఉన్న ప్రధాన సమస్యల్లో ఒకటి త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్ఎస్ఈ లిస్టింగ్ దాదాపు పదేళ్లుగా కొనసాగుతోంది. సంస్థ తొలిసారిగా 2016లో ఐపీఓ ముసాయిదా పత్రాలను దాఖలు చేసినప్పటికీ, కోలోకేషన్ వివాదం వెలుగులోకి రావడంతో నియంత్రణ సంస్థల పరిశీలన ప్రారంభమై నిలిచిపోయింది.ఆ తర్వాత కోలోకేషన్ కేసుకు సంబంధించిన సెటిల్‌మెంట్ దరఖాస్తులు సహా పలుపెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు ఎన్ఎస్ఈ చర్యలు చేపట్టింది.2024లో షేర్‌హోల్డర్లు 4:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలపడంతో ఐపీఓ ప్రక్రియ మళ్లీ వేగం పుంజుకుంది. అనంతరం 2026 జనవరిలో సెబీ లిస్టింగ్‌కు సుముఖత తెలపగా, ఫిబ్రవరిలో ఐపీఓకు అధికారిక అనుమతి మంజూరు చేసింది.నియంత్రణ సంస్థల సమీక్ష అనంతరం సంస్థ ధరల శ్రేణి, సబ్‌స్క్రిప్షన్ తేదీలు ప్రకటించి, స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.